ఆదివారం
గత వారం సంచిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

7-8-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 187 పేజీలు: 10+4 వెల: 6.50

పిల్లల్ని కనండి.. 44వేలు పట్టుకోండి

5లో

పరువు నష్టం కేసులో రాహుల్‌కు బెయిలు

## భారత్‌పై అమెరికా సుంకం ఇక 50 శాతం



### 25% పెంచిన ట్రంప్ ప్రభుత్వం

### రష్యా చమురు కొనుగోళ్లపై ప్రతీకారం

**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుకున్నంతపనీ చేసారు. రష్యా కొనుగోళ్లు నిలిపి వేయకపోతే 25 శాతం అదనపు సుంకాలు వేస్తామని హెచ్చరించిన ట్రంప్ 24 గంటల్లోనే తన నిర్ణయాన్ని అమలుచేసారు. ఇప్పటికే భారత్‌పై 25శాతం ప్రతీకార సుంకం విధించిన అమెరికా అధ్యక్షుడు ఇకపై భారత్‌నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికాలో అదనంగా 25శాతం సుంకాలు వసూలు చేస్తారు. అంటే మొత్తం భారత్‌నుంచి వచ్చే ఉత్పత్తులపై 50శాతం సుంకం పడుతుంది. బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకంచేసారు. రష్యానుంచి ప్రత్యక్షంగా పరోక్షంగా చమురు కొనుగోళ్లు జరుపుతున్నందువల్లనే ఈసుంకాలువేసామని ట్రంప్ తనకార్యనిర్వాహక ఉత్తర్వుల్లో స్పష్టంగా వెల్లడించారు. ప్రతీకార సుంకాల్లోభాగంగా ఇప్పటికేవిధించిన 25శాతం సుంకాలు గురువారం నుంచి అమలులోకి వస్తుండగా కొత్తగా విధించిన 25 శాతం అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి వర్తింపచేస్తున్నట్లు ట్రంప్ తన ఉత్తర్వుల్లో వివరించారు. ఒకవేళ ఈసుంకాలకు ప్రతీకారంగా భారత్ ఏదేని సుంకాలు వేయాలని ప్రయత్నిస్తే ఈ ట్యారిఫ్‌లను అధ్యక్షుడు సవరించవచ్చని శ్వేతసౌధం ఒకప్రకటన విడుదలచేసింది. దీనిపై కేంద్రం స్పందనకోసం వాణిజ్యవేత్తలు ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే తాజా పరిణామాలపై కాంగ్రెస్ స్పందించింది. ట్రంప్ నిరంతరం మనదేశంపైచర్యలు తీసుకుంటున్నా ప్రధానిమోడీ మాత్రం కనీసం ఆయన పేరును కూడా ప్రస్తావించడంలేదని విమర్శలు ఎక్కుపెట్టింది. ఇప్పటికైనా ప్రధానిమోడీ ధైర్యంచూపించి ట్రంప్ చర్యలక తగిన సమాధానం ఇవ్వాలని కాంగ్రెస్ తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుచేసింది.

# 15 నుంచి మహిళలకు 'ఉచిత బస్సు'

### ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన భేటీలో కేబినెట్ గ్రీన్ సిగ్నల్

### పల్లెవెలుగు, అల్ట్రా ఎక్స్‌ప్రెస్‌లలో కూడా పథకం అమలు

### చేనేత రంగ బలోపేతానికి పలు కీలక నిర్ణయాలు

### సెప్టెంబరు 1 నుంచి కొత్త బార్ పాలసీ: సిఎం చంద్రబాబు



బుధవారం సచివాలయంలో జరిగిన కేబినెట్ భేటీలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, మంత్రి అచ్చెన్నాయుడు తదితరులు

**విజయవాడ,ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్రంలో స్త్రీశక్తి పేరిట ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మార్గదర్శకాలు ఖరారయ్యాయినట్లు వివరించారు. రాష్ట్ర పరిధిలో ఎపి మహిళలకు ఈ పథకం అమలులోకి వస్తుందని తెలిపారు. ఎపి మంత్రి మండలి సమావేశంలో బుధవారం ఎపి సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగింది.ఈ బేటీలో దగ్గరదగ్గర 12 అజెండా అంశాలపై చర్చ జరిగింది. అంశాలన్నింటిపైన దాదాపుగా మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని వస్తున్న మహిళ ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమానికి ఆమోదం తెలిపారు.రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికి అయినా ఆర్టీసీ బస్సుల్లో ఈ పథకం అమలుకు నిర్ణయించారు. విద్యార్థినులు ప్రత్యేకంగా పాస్ తీసుకోవాల్సిన అవసరం లేదు. అదే విధంగా ఎపి పరిధిలో ఉంటున్నట్లుగా ఏదైనా గుర్తింపు పొందిన కార్డు ద్వారా ప్రయాణం చేసే అవకాశం కల్పించారు. జీరో టికెటింగ్ విధానం ద్వారా ఈ పథకం వినియోగించుకునేలా నిర్ణయం తీసుకున్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, అల్ట్రా ఎక్స్ ప్రెస్‌లలో కూడా ఈ పథకం అమలులో ఉండనుంది.

ఈ నెల 9న రాఖీ పూర్ణిమ నాడు పథకం అమలు పైన ప్రభుత్వం ప్రకటన చేయనుంది.. 15వ తేదీ నుంచి అమల్లోకి రానుంది ఇక పలు అంశాలకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది రాష్ట్రంలో 5.25కోట్ల జనాభా ఉండగా అందులో 2.62 కోట్ల మంది మహిళలు ఉన్నారు.ఈ పథకం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు, బాలికలు ట్రాన్స్ జెండర్లు ఎక్కడినుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రోఎక్స్‌ప్రెస్ ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగింది. ఈ సౌకర్యం వినియోగించకునేందుకు వీరు >>2



## రైళ్లలో భద్రతకు సిసి కెమెరాలు

### 74 వేల కోచ్‌లలో ఏర్పాటుకు చర్యలు: రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** భారతీయ రైల్వేలో ప్రయాణికుల భద్రతను మరింత పటిష్టం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం భారీ ప్రణాళికను అమలు చేస్తోంది. దేశవ్యాప్తంగా సుమారు 74,000 రైల్వే కోచ్‌లతో పాటు 15,000 లోకోమోటివ్‌లలో (ఇంజిన్లు) సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ నేడు పార్లమెంటుకు తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ ఆయన ఈ వివరాలను వెల్లడించారు. ఇప్పటికే వివిధ రైల్వే జోన్ల పరిధిలో 11,535 కోచ్‌లలో సిసి టివి కెమెరాల ఏర్పాటు పూర్తయిందని మంత్రి వివరించారు. భవిష్య >>2

# 20 లక్షల ఉద్యోగాల కల్పన

### ● గ్రీన్ ఎనర్జీ ద్వారా గ్రామీణ యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు

### ● సెప్టెంబర్ 1న నైపుణ్యం పోర్టల్ ఆరంభం ● గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్‌లో మంత్రి లోకేష్



బుధవారం విజయవాడలో జరిగిన గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్‌లో ప్రసంగిస్తు మంత్రి నారా లోకేష్..

**విజయవాడ.ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా భవిష్యత్‌లో అద్భుతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విజయవాడ నోవాటెల్ హోటల్‌లో 'సోలార్, విండ్ ఎనర్జీ టాలెంట్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై ఎపి స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, స్వనీతి ఇనీషియేటివ్ సంయుక్తంగా నిర్వహించిన గ్రీన్ ఎనర్జీ కాన్ఫరెన్స్‌కు మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఈ కాన్ఫరెన్స్ కేవలం దేశ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్‌ను శక్తివంతం చేయడం, సౌర, పవన శక్తికి నైపుణ్య హబ్‌గా ఎపిని తీర్చిదిద్దడమే కాదు.. ప్రపంచ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్‌ను శక్తివంతం చేసే దిశగా ఈ కాన్ఫరెన్స్‌ను నిర్వహించడం జరుగుతోంది.తద్వారా మనయువతకు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. దేశంలో ఏపార్టీ సాధించనివిధంగా కూటమి ప్రభుత్వం 94శాతం స్ట్రైక్ రేట్‌తో 164 సీట్లను కైవసం చేసుకోవడంజరిగింది. కూటమి ప్రభుత్వంలో ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. ఇందుకోసం అందరం కష్టపడి పనిచేస్తున్నాం.

ఒకే రాష్ట్రం ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. క్లస్టర్ విధానంలో పెట్టుబడులను ఆకర్షిస్తాం. ఇందుకు కావాల్సిన ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తాం. అనంతలో ఆటోమొబైల్, కర్నూలు రెన్యువబుల్ ఎనర్జీ, కడప, చిత్తూరును ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్‌హబ్‌గా, నెల్లూరులో ఎయిర్ కండిషనర్స్ వంటి స్పెషలైజ్డ్ మ్యానుఫ్యాక్చరింగ్,ప్రకాశంజిల్లాను సిబిజిహబ్‌గా, గుంటూరు, కృష్ణాను క్యాంటమ్ వ్యాలీ హబ్‌గా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను ఆక్వా హబ్‌గా, ఉత్తరాంధ్రను ఫార్మా, డేటా సెంటర్, ఐటీ హబ్‌గా, మెడికల్ డివైస్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారు చేస్తాం. ప్రతి వంద కి.మీలకు ఓ క్లస్టర్ ఏర్పాటుచేసి ఆయా రంగాల్లో టాప్ 20 కంపెనీలను తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నాం. దీంతో పాటు నైపుణ్యం పెంపు, నవీన ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ప్రైవేటు సెక్టార్‌తో నైపుణ్యం గల యువతను అనుసంధానించాల్సిన అవసరం ఉంది. సెప్టెంబర్ 1న నైపుణ్యం పోర్టల్‌ను ప్రారంభించడం జరుగుతోంది. స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్, సీడాప్ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తాం. ప్రపంచ అవసరాలకు అనుగుణంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రపంచవ్యాప్తంగా అనేక అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రం చొరవ తీసుకుని యువతకు అవసరమైన >>2

## 'పి-4' ద్వారా 5 లక్షల కుటుంబాలకు ఉపాధి

### - మంత్రి వాసంశెట్టి సుభాష్

**సచివాలయం,ఆగస్టు 6,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు వైసిపికి కునుకు లేకుండా చేస్తుందని కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవ చేశారు.బుధవారం సచివాలయంలో తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లోనైనా ప్రతిపక్ష హోదాను దక్కించుకునే విషయంపై వైసిపి దృష్టిపెడితే మంచిదన్నారు.కూటమి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలతో కారుకూతలు కూస్తుంటే రెండు స్థానాలు దక్కవని మంత్రి సుభాష్ విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలను అపహాస్యం చేసిన వైసిపి నాయకులకు పథకాల అమలు తీరును చూసి దిమ్మతిరిగి పోయిందన్నారు.

ఆగస్టు 15నుంచి స్త్రీశక్తి పేరుతో మహిళలకు ఉచితబస్ అందు బాటులో ఉంటుందని సుభాష్ తెలిపారు.అన్నదాత సుఖీభవకూడా అమలు అవుతోందని రైతులందరూ చాలా ఆనందంగా ఉనా న్నరన్నారు.తల్లికి వందనం పై వైసిపి అపహాస్యం చేసి నేడు ప్రజల్లో తలెత్తుకోలేక పోతుందని మంత్రి చురకలంటించారు. సుపరిపాలనలో తొలిఅడుగులో తలెత్తుకుని మా ఎమ్మెల్యేలు మంత్రులు వెళ్లినచోట ప్రజలు >>2

## సిట్ విచారణకు చంద్రశేఖర్ రెడ్డి, శివారెడ్డి

### లిక్కర్ కుంభకోణం కేసు

**విజయవాడ,ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ స్కాం కేసులో సిట్ ఎదుట విచారణకు పిఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ఎండి చెవిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శివారెడ్డి హాజరయ్యారు. లిక్కర్ స్కాం కేసులో మిథున్ రెడ్డి అరెస్టు తరువాత పిఎల్ఆర్ సంస్థ ప్రతినిధులను విచారణకు హాజరు కావాలని సిట్ నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు వారు బుధవారం విచారణకు హాజరయ్యారు. లిక్కర్ స్కాం కేసులో పిఎల్ఆర్ సంస్థ ఖాతాల్లోకి డబ్బు బదిలి అయినట్లు వైఎస్సార్సీ ఎంపి మిథున్ రెడ్డి రిమాండ్ >>2

## రాజధాని గ్రామాల్లో రూ. 900 కోట్లతో మౌలిక వసతులు



### ఈ నెలాఖరులోగా డిపిఆర్ సిద్ధం: మంత్రి నారాయణ

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని గ్రామాల్లో రూ.900 కోట్లతో మౌలిక వసతులు కల్పిస్తామని, ఆగస్టు ఆఖరుకు డిపిఆర్ సిద్ధం అవుతుందని,పురపాలక శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. త్వరలో టెండర్లు పిలిచి రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, తదితర పనులు ప్రారంభిస్తామని విజయవాడలోని సిఆర్‌డిఎ కార్యాలయంలో రాజధాని రైతు ఐకాస ప్రతినిధులతో మంత్రి, కమిషనర్ కన్నబాబు భేటీ అయ్యారు. ఆ క్రమంలో రైతులు పలు సమస్యలను మంత్రికి వివరించారు.అమరావతికి చట్టబద్ధత తెచ్చేలా పార్లమెంటులో చట్టం చేసేలా చొరవ చూపాలని రైతులు మంత్రిని కోరారు. దీనికి ఆయన స్పందిస్తూ, వీలైతే ఈ సమావేశాల్లో జరిగేలా చూస్తామనీ, లేదంటే తర్వాత సమావేశాల్లోనైనా అయ్యేలా బాధ్యత తీసుకుంటామన్నారు. అవినీతి అధికారులపై ఫిర్యాదు చర్యలకు మంత్రి సిఫార్సు చేసారు. రైతులు గ్రామకంఠం, పూలింగ్‌కు ఇవ్వని భూముల్లో వచ్చిన ప్లాట్ల సమస్యలు పరిష్కరించాలని కోరగా వాటిని వెంటనే చక్కదిద్దుతామని మంత్రి చెప్పారు.

సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న మూడు రాజధానుల పిటిషన్‌ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని రైతులు సూచించారు. ఆ విషయంలో న్యాయ సలహా మేరకు సాగుతామని మంత్రి బదులిచ్చారు. అర్హులకు ఇంకా కౌలు సరిగా జమ కావడం లేదని రైతులు తెలపగా, నెలలోగా ఆ సమస్యను పరిష్కరిస్తామని మంత్రి వారికి చెప్పారు. ఆర్5 జోన్ సమస్యనూ త్వరగా కొలిక్కి తెస్తామన్నారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వ నిర్వాకంతో టిడ్కో ఇళ్లు పూర్తి కాకుండా ఈఎంఐలు కట్టాల్సి వస్తోందని రైతులు వాపోయారు. జరీబు, మెట్ట భూముల ప్లాట్ల కేటాయింపులో తేడాలు సవరిస్తామనీ, హెచ్‌టీ లైన్లను భూగర్భంలోకి మార్చేందుకు రూ.1,200 కోట్లతో పనులు జరుగుతున్నాయని మంత్రి వివరించారు.

## నేతన్నల బతుకుల్లో కొత్త వెలుగులు

### నేడు చేనేత దినోత్సవం సందర్భంగా 3 పథకాలకు శ్రీకారం

### రూ.189.62 కోట్లతో ఉచిత విద్యుత్ పథకం అమలు

### చేనేతలకిచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చిన సిఎం చంద్రబాబు

### మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచితం



చేనేత మగ్గంపై సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకతో చేనేతల బతుకుల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయి. ఏడాది కాలం నుంచి నేతన్నలు తమ కాళ్ల మీద తామే నిలబడి, గౌరవప్రదమైన జీవనం సాగించేలా బృహత్తర కార్యక్రమాలకు నాంది పలికింది. ఒకవైపు నేతన్నలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే, చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించి వారి ఆర్థిక ఉన్నతికి వెన్నుదన్నుగా నిలుస్తోంది. రాష్ట్రంలో వ్యవసాయం తరవాత అత్యధిక మంది చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. 2.50 లక్షల మంది చేనేత వస్త్రాల తయారీనే జీవనాధారంగా చేసుకున్నారు. ఎపిలో 986 చేనేత సహకార సంఘాలు నేతన్నలకు ఉపాధి కల్పిస్తున్నాయి. రాష్ట్రంలో చేనేత రంగం రూ.1,374 కోట్ల టర్నోవర్ కలిగి ఉంది. గత ప్రభుత్వ హయాంలో చేనేతలకు ప్రోత్సాహం కరువవ్వడంతో పాటు ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కూడా లభించలేదు. దీంతో 2019-24 కాలంలో రాష్ట్ర చేనేత రంగంలో చీకటి కాలంగా మిగిలిపోయింది. సిఎం చంద్రబాబునాయుడు, యువగళం పాదయాత్ర ద్వారా మంత్రి నారా లోకేశ్ చేనేత కష్టాలను చూసి చలించిపోయారు. అధికారంలోకి రాగానే నేతన్నలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఇచ్చిన హామీలనను నిలబెట్టుకుంటూ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి చేనేతలకు మేలు కలిగేలా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఎంఎస్ఎంఇ పార్కుల్లో నేతన్నలకు ప్రత్యేక యూనిట్లు కేటాయిస్తున్నారు. సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి రూ.10 వేల కోట్ల పెట్టుబడితో నూతన టెక్స్ టైల్స్ పాలసీని తీసుకొచ్చింది. ఈ పాలసీ ద్వారా 1.51 >>2

## లిక్కర్ స్కాం ప్రధాన నిందితుడు కసిరెడ్డి ఆస్పత్రికి తరలింపు

**విజయవాడ,ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కరు స్కాం కేసులో ప్రధాన నిందితుడైన రాజ్ కసిరెడ్డి (ఏ1) విజయవాడ జైల్లో ఉన్నారు. ఆయన ఈరోజు అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను చికిత్స నిమిత్తం జైలు నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆయన కిడ్నీలో స్టోన్స్ సమస్యతో బాధపడుతున్నట్టు వైద్యులు తెలిపారు.రాజ్ కసిరెడ్డికి చికిత్స అందిస్తున్నారు.ఆయనను చికిత్స అనంతరం తిరిగి కస్టడీకి పంపించే అవకాశం ఉంది.ఈ కేసులో ఆయన విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.ఆయన పలు మార్లు బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసాయి.ఇటీవల హైదారాబ్‌లో సిట్ సోదాల్లో పట్టుబడిన రూ.11కోట్లు రాజ్ కసిరెడ్డికి చెందినట్లుగా కథనాలు వచ్చాయి. ఈ డబ్బుతో తనకు సంబంధం లేదని రాజ్ కసిరెడ్డి హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసారు.

# పులివెందులలో హోరాహోరీ

### పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారిన జడ్పిటిసి ఎన్నికలు

### పులివెందుల, ఒంటిమిట్ట కైవసానికి టిడిపి, వైఎస్సార్సీ తీవ్ర యత్నాలు

**కడప, ఆగస్టు 6, ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి కడప జిల్లాలో జరగనున్న జడ్పిటిసి ఎన్నికలు తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. గత శాసనసభ ఎన్నికల తరువాత మొదటిసారి జరిగే ఈ ఉప ఎన్నికలను అధికార, ప్రతిపక్ష పార్టీలు సీరియస్‌గా తీసుకున్నాయి. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఒంటిమిట్ట జడ్పిటిసిగా ఉన్న ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందడంతో తన జడ్పిటిసి స్థానానాకి రాజీమానా చేయగా, పులివెందుల జడ్‌పిటిసిగా ఉన్న తుమ్మల మహేశ్వర్‌రెడ్డి ఒక ఉత్సవంలో జరిగిన ప్రమాదంలో మరనించడంతో ఈ ఉపఎన్నికలు జరుగుతున్నాయి. ఎలాగైనా ఈ రెండింటిని దక్కించుకోవాలని రెండు పార్టీలు తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తున్నాయి. నామినేషన్ల పర్వం ముగియడంతో పార్టీలు ప్రచారంపై దృష్టి సారించాయి. పులివెందుల మాజీ ముఖ్యమంత్రి జగన్ సొంత మండలం కావడంతో ఎలాగైనా తమ అభ్యర్థిని గెలుపించుకోవాలని వైకాపా నేతలు పావులు కదుపుతున్నారు. పులివెందుల రూరల్ పరిధిలో ఆర్ తుమ్మలపల్లి, రాయలాపురం,రచ్చుమర్రి పల్లి,అచ్చవెల్లి ,ఎర్రిపల్లి, కృనపల్లి, యర్రబల్లి, నల్లపురెడ్డిపల్లి, ఈ.కొత్తపల్లి తదితర 9 గ్రామపంచాయ తీలకు సంబంధించి 10601 ఓట్లు కలిగి ఉన్నాయి. గత ఎన్నికల్లో ఈ జెడ్పిటిసి స్థానం వైకాపా ఏకగ్రీవంగా తుమ్మల మహేశ్వర్ రెడ్డి నియామకం అయ్యారు. 2022 మార్చి 19వ తేదీన ఆరు తుమ్మలపల్లి గ్రామ సమీపంలోని గంగమ్మ జాతర నందు సిరిబండి నడుపుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కిందపడి జడ్పిటిసి మహేశ్వర్‌రెడ్డిమృతి చెందాడు. దీనితో జడ్పిటిస్థానం ఖాళీ అయింది. ఇక ఒక ఏడాది మాత్రమే సమయం ముగుస్తుంది అనగా అనూహ్యంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ జెడ్పిటిసి స్థానానికి ఉప ఎన్నిక నోటిఫికేషన్ జారీ చేసింది. దీనితో వైఎస్సార్సీ తరపున తుమ్మల మహేశ్వర్ రెడ్డి కుమారుడు తుమ్మల హేమంత్ రెడ్డిని బరిలో దింపింది. కూటమి తరఫున నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి సతీమణి లతారెడ్డిని బరిలో >>2

## మరో 4 రోజులు వర్ష సూచన

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో ఉత్తర తమిళనాడు తీరంతో పాటుగా రాయలసీమ పరిసర ప్రాంతాల్లో వేర్వేరు ఉపరితల ఆవర్తనాలు కొనసాగుతున్నాయి. వీటి ప్రభావం కారణంగా రాబోయే నాలుగు రోజుల్లో ఎపిలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విజయవాడ(అమరావతి) వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. బుధవారం పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి >>2



బుధవారం అమరావతిలో సిఎం చంద్రబాబుతో భేటీ అయిన రాయల్ థాయ్ కాన్సుల్ జనరల్ రాచా అరిబార్గ్

# సిఎంను కలిసిన థాయ్ ప్రతినిధి బృందం

## రాష్ట్రంలో పెట్టుబడులపై ఉన్న అవకాశాలపై చర్చ

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** చెన్నైలోని రాయల్ థాయ్ కాన్సుల్ జనరల్ రాచా అరిబార్గ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సిఎం చంద్రబాబుతో అమరావతిలో సమావేశమైంది. వీరితో పాటు సిసిఎఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ ప్రతినిధులూ ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు,పలు అంశాల్లో సహకారంపై సమావేశంలో చర్చించామని సిఎం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. రాష్ట్రంలో హైడ్రోజన్,గ్రీన్, డిఎపి ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు ఆస్ట్రేలియాకు చెందిన హెచ్2ఏ ప్రైవేటు లిమిటెడ్,హెల్క్ సంస్థల ప్రతినిధులు ఆసక్తి వ్యక్తం చేశారు. మంత్రి బిసి జనార్థన్‌రెడ్డిని సచివాలయంలో కలిసి తమ ప్రతిపాదనలను వివరించారు.

# చదవలేక పోతున్నా.. అమ్మ దగ్గరికి వెళ్లిపోతున్నా

## ఉరి వేసుకుని బిటెక్ విద్యార్థిని ఆత్మహత్య



రెడ్డి శ్రావణి (ఫైల్)

**మదనపల్లె క్రైమ్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** నాన్నా, అక్క క్షమించండి.. మీరనుకున్నంత స్థాయిలో చదవలేక పోతున్నా, అమ్మ దగ్గరికి వెళ్లిపోతున్నా అంటూ బిటెక్ విద్యార్థిని సూసైడ్ నోటు రాసి ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడింది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని రామారావు కాలనీకి చెందిన సుధాకర్ రెడ్డి, లేట్ సుగుణ దంపతులకు కుమార్తెలు అశ్విని, ప్రసన్న, రెడ్డి శ్రావణిలు ఉన్నారు. తల్లి సుగుణ 5 సంవత్సరాల క్రితం ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా, తండ్రి సుధాకర్ రెడ్డి అన్నీ తానై చేనేత మగ్గాల పని చేసుకుంటూ ముగ్గురు ఆడపిల్లల్ని పోషించుకుంటున్నాడు. పెద్ద కుమార్తె అశ్వినికి వివాహం చేశాడు. రెండవ కుమార్తె ప్రసన్న డిగ్రీ వరకు చదివి ఇంటిపట్టునే ఉంటోంది. మూడో కుమార్తె రెడ్డి శ్రావణి(19) పులివెందుల జెఎన్టీయూ కళాశాలలో బిటెక్ రెండో సంవత్సరం చదువుతోంది. శ్రావణిని, సుధాకర్ రెడ్డి మూడు రోజుల క్రితం కళాశాల వెళ్లి ఇంటికి తీసుకొచ్చాడు. చదువు ఒత్తిడిని భరించలేని రెడ్డి శ్రావణి తనపై నాన్న, అక్క పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టలేక పోతున్నానట్లు తనలో తానే కుంగిపోయి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. 5వ తేదీ మంగళవారం అర్ధరాత్రి నాన్న, అక్క గాఢనిద్రలో ఉన్న సమయంలో తన గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఉదయాన్నే నిద్ర లేచిన తండ్రి సుధాకర్ రెడ్డి కుమార్తె ఉరికి వేలాడుతుండటాన్ని చూసి మరో కుమార్తె ప్రసన్నతో కలిసి ఆర్తనాదాలు చేశారు.సమాచారం అందుకున్న రెండో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి మృతురాలురాసిన సూసైడ్ నోట్‌ను స్వాధీనంచేసుకున్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బీహార్‌లోని ఓటరు జాబితాల సమీక్షలో అక్రమాలకు నిరసనగా ఆందోళనలో పాల్గొన్న ప్రియాంక, ఇతర ఎంపీలు

# 20 లక్షల ఉద్యోగాల కల్పన

>> నైపుణ్య శిక్షణ అందిస్తాం. అవకాశాలను అందిపుచ్చుకునేలా యువతను సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. నా ఛాలెంజ్‌ను స్వీకరించి సుజ్లాన్ సంస్థ ఇప్పటికే 2 నైపుణ్య శిక్షణా కేంద్రాలను నిర్మించింది. అవి ఇప్పటికే పనిచేస్తున్నాయి. గ్రీన్ ఎనర్జీ రంగం ద్వారా మహిళలకు వారి గ్రామాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువగళం పాదయాత్ర సమయంలో అనంత జిల్లాలోని కియా యాన్సిలరీ యూనిట్స్‌లో మహిళలు పనిచేయడం చూశాను. ఓ మహిళ నావద్దకు వచ్చి నాతో పాటు నడిచారు. ఏం చేస్తున్నారని ఆ మహిళను ప్రశ్నించగా.. తాను కియా యాన్సిలరీ యూనిట్స్‌లో పనిచేస్తున్నానని, గతంలో సాధారణ గృహిణిగా ఉన్న తాను ఇప్పుడు నెలకు రూ.40వేలు సంపాదిస్తూ కుటుంబానికి అండగా నిలిచానని గర్వంగా చెప్పారు. ఇప్పుడు కుటుంబంలో తనకు ఎంతో గౌరవం దక్కుతోందని చెప్పారు. ఒక్క కియా పరిశ్రమ వల్ల అనంతపురం జిల్లాలో వచ్చిన మార్పు ఇది. గ్రీన్ ఎనర్జీ రంగంలోకూడా విస్తృత అవకాశాలు ఉన్నాయి. అందుకే విండ్, సోలార్, రెన్యువబుల్, పంప్డ్ స్టోరేజీ, సిబిజి ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టిసారించాం. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై గౌరవ సిఎం చంద్రబాబు గారు చాలా పట్టుదలతో ఉన్నారు. దీనిని చాలా ప్రాముఖ్యతగా తీసుకున్నాం. ఇందుకోసం ప్రైవేటు సెక్టార్‌తో కలిసి పనిచేస్తాం. ఓంక్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.

# సిట్ విచారణకు చంద్రశేఖర్ రెడ్డి, శివారెడ్డి

>> రిపోర్ట్‌లో సిట్ పేర్కొంది. ఈ విషయంపై పిఎల్ఆర్ ప్రాజెక్ట్స్ బ్యాంక్ లావాదేవీలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు సిట్ అధికారులు. లిక్కర్ స్కామ్ కేసులో మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై నిన్న వాదనలు ముగిశాయి. ఇరువైపు వాదనలు విన్న ఎసిబి కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఈ మేరకు ఈ నెల 12వ తేదీ బెయిల్ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేయనుంది. అయితే లిక్కర్ స్కామ్ కేసులో ఏ4గా మిథున్ రెడ్డి ఉన్నారు. ఇదే కేసులో అరెస్టయిన ఆయనప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

# త్వరలో పలు జిల్లాల పేర్లు మార్పు

### కొన్ని నియోజకవర్గాల విలీన ప్రక్రియ

### పాలనా సౌలభ్యం కోసం కొన్ని మండలాలు పక్క జిల్లాల్లో విలీనం

### మళ్లీ సాయం చేయనున్న సింగపూర్

### కేబినెట్ భేటీ అనంతరం సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంపై సింగపూర్ ప్రభుత్వానికి సడలిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చిందని సిఎం చంద్రబాబు అన్నారు.విశాఖలో నిర్వహించే సమ్మిట్‌కు వారిని ఆహ్వానించి, ఒప్పిం చడానికి ఎంతో శ్రమపడ్డామన్నారు. అమరావతి లోని సచివాలయంలో మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం సిఎం చంద్రబాబు తాజా రాజకీయ అంశాలపై మంత్రులతో చర్చించారు. జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్ల సింగపూర్ ప్రభుత్వం భయపడిన తీరు సిఎం వివరించారు. నవంబర్‌లో జరిగే పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సింగపూర్ ప్రభుత్వం అంత తేలిగ్గా ఒప్పుకోలేదని తెలిపారు. గత ప్రభుత్వంలో అక్కడకు వెళ్లి సింగపూర్ మంత్రులను సైతం వైఎస్సార్సీ బెదిరిం చిందని మండిపడ్డారు. కేసులు పెడతామని బెదిరించి వాళ్లను భయపెట్టే పరిస్థితి అప్పుడు తెచ్చారని సిఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఉచిత బస్‌ను ప్రారంభించే కార్యక్రమంలో మంత్రులు అందరు పాల్గొనాలని సిఎం స్పష్టం చేశారు. నూతన బార్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాప్‌లలో బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు. మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించక ముందే ఆటో డ్రైవర్లను పిలిపించి మాట్లాడాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. మంచిసూచన అని కితా బిచ్చిన సిఎం వెంటనే ఆటో డ్రైవర్లను పిలిపించి సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలానే రాష్ట్రంలో కొన్ని జిల్లాల పేర్లు మార్పు, పలు నియోజకవర్గాలు పక్కజిల్లాల్లో విలీన ప్రక్రియ ప్రతిపాదనలు నెల రోజుల్లో పూర్తి చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. గత ప్రభుత్వం సృష్టించిన గందరగోళ పరిస్థితికి త్వరితగతిన తెరదించాలని స్పష్టం చేశారు. దీనిపై ఇటీవలే మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటైనందున పని వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నా వైఎస్సార్సీ నేతలు మన మీద పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని వీటిపై మంత్రులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అందరు తమ సబ్జెక్ట్‌ల మీద బాగా స్టడీ చేస్తూ వెంటనే తిప్పికొట్టాలని సిఎం చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు. నేతన్న కుటుంబాలకు మరింత లబ్ధి చేకూర్చాల్సిన అవసరంఉందని సిఎం అభిప్రాయపడ్డారు. జాతీయ చేనేత దినోత్సవమైన రేపు వారికి అద నపు లబ్ది చేకూరేలా ఓ ప్రకటన ఉంటుందని అన్నారు.

# సిసి కెమెరాలు

>> త్తులో ప్రతి కోచ్‌లోని రెండు ప్రవేశ మార్గాలవద్ద రెండేసి చొప్పున మొత్తం నాలుగు కెమెరాలను బిగించనున్నట్లు తెలిపారు. అదే విధంగా, ప్రతి రైలు ఇంజిన్‌లో ఆరు కెమెరాలను అమర్చనున్నారు. ఇంజిన్‌కు ముందు, వెనుక, ఇరువైపులా ఒక్కో కెమెరాతో పాటు రెండు క్యాబిన్‌లలో ఒక్కో కెమెరా ఉంటుందని పేర్కొన్నారు. వీటితో పాటు రెండు డెస్క్ మౌంటెడ్ మైక్రోఫోన్‌లు కూడా ఉంటాయని ఆయన స్పష్టంచేశారు. ఈ కెమెరాలన్నీ ఉన్నతమైన నాణ్యతా ప్రమాణాలతో ఉంటా యని మంత్రి హామీ ఇచ్చారు. ఎస్‌టీక్యూసీ సర్టిఫికేషన్‌తో పాటు ఆర్‌డీఎస్ఓ నిర్దేశాలకు అనుగుణంగా వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్న రైళ్లలో కూడా ఈ కెమెరాలు స్పష్టమైన ఫుటేజ్‌ను అందిస్తాయని ఆయన చెప్పారు. కోచ్‌లలోని డోర్ల వద్ద ఉండే ఉమ్మడి ప్రదేశాల్లో మాత్రమే కెమెరాలను అమర్చడం వల్ల ప్రయాణికుల వ్యక్తిగత గోప్యతకు ఎలాంటి భంగం వాటిల్లదని మంత్రి భరోసా ఇచ్చారు.

# కుటుంబాలకు ఉపాధి

>> బ్రహ్మరథం పట్టారన్నారు.పి-4 పథకం కింద 5లక్షల మందికి జీవనోపాధి కలిగించబోతున్నారని మంత్రి సుభాష్ తెలియజేశారు.రెడ్ బుక్ పేరు చెప్పితే వైసీపీ నాయకులకు ఎక్కడ లేని రోగాలు వచ్చేస్తున్నాయని మంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వైసిపి ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలకు చట్టరీత్యా చర్యలు ఉంటాయేగాని కక్షపూరిత చర్యలనేవి ఉండవని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వంపై అపోహాలు వద్దు

## ఉప్పరపాలెం ఎస్సీ కాలనీ వాసులతో కలెక్టర్ ఆనంద్

**ఉలవపాడు (నెల్లూరు), ఆగస్టు 6, ప్రభాతవార్త :** కరేడు ప్రాంతంలో నెలకొల్పనున్న ఇండోసోల్ సోలార్ పరిశ్రమకు కావాల్సిన భూ సేకరణ విషయంలోను, రెండు మూడు గ్రామాల తరలింపు విషయంలోను ప్రభుత్వంపై ప్రజలలో నెలకొన్న అపోహాలను నివృత్తి చేయడానికి ప్రభుత్వం వారికి అందించే నష్టపరిహారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద లభించే వెసులుబాటులు వసతులు గురించి తెలియజేయడానికి మీ గ్రామ వచ్చానని జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. కరేడు శివారు గ్రామం ఉప్పరపాలెం ఎస్సీలో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామంలో తిరిగి ఇళ్ల నిర్మాణం, వాతావరణ పరిస్థితులను గమనించారు. అనంతరం ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ వారికున్న అనుమానాలను ఒక్కొక్కటిగా సమాధాన పరుస్తూ సుమారు గంటపైనే వారితో గడిపారు.

పరిశ్రమ ఏర్పాటులో భాగంగా ఉప్పరపాలెం ఎస్సీ కాలనీ తరలించే పరిస్థితి ఏర్పడిందని అందుకుగాను మీరు కోరిన చోట గ్రామ నిర్మాణం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గ్రామస్తులకు తెలిపారు. ఒక కార్డులో 18 సంవత్స రాలు దాటిన వారు ఎంత మంది ఉన్నా వారిని ఒక్కొక్క కుటుంబంగా పరిగనించి ఒక్కొక్కరికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చట్టం ప్రకారం లభించాల్సిన వసతులన్నీ కల్పించబడతాయని కాలనీ వాసులకు వెల్లడించారు. ఒక కుటుంబానికి 5 సెంట్లు ఇళ్ల స్థలం, నూతన గృహ నిర్మాణం, అందులో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలు పూర్తిగా కల్పించబడతాయని వాటి బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం ఉంటున్న గ్రామంలోని ఇళ్ల భవనాలు, స్థలాలకు ప్రభుత్వం నిర్ధేశించిన చదరపు అడుగు లెక్క ప్రకారం నిర్ణయించిన ఖరీదుకు రెండు రెట్లు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ తెలిపారు.

# మహిళలకు 'ఉచిత బస్సు'

>> ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను ఐ.డి. ప్రూఫులుగా చూపించాల్సి ఉంటుంది. ఈ పథకం నాన్ స్టాప్ అంతర్ రాష్ట్రీయ బస్ సర్వీసులు లేదా ఎ ఇతర కేటగిరీలకు వర్తించదు. అలాగే కాంట్రాక్టు క్యారేజ్ సర్వీస్లు, చార్టెడ్ సర్వీస్లకు మరియు ప్యాకేజ్ టూర్లకు వర్తించదు.

ఈ పథకం అమలు ద్వారా ఇప్పటికే రవాణా సర్వీసులను వినియోగించుకుంటున్న 16.11లక్షలకు అదనంగా 10.84 లక్షల మంది వినియోగించుకునే అవకాశం ఉన్నట్లు అంచనా. తద్వారా సంవత్సరానికి 142 లక్షల మంది మహిళలు ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోనున్నారు. కొత్త రేషన్ కార్డుల జారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అమరావతి రెండో విడత భూ సమీకరణ పైన నిర్ణయం తీసుకున్నారు. అదే విధంగా సంస్థలకు భూముల కేటాయింపు నిర్ణయాలకు ఆమోద ముద్రతో పాటుగా మంత్రులతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు.వీటితో పాటుగా హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్‌ను 150 యూనిట్ల నుంచి 200 యూనిట్లకు పెంచే అంశంపై మంత్రిమండలిలో ఓ నిర్ణయం తీసుకున్నారు. ఏపీఎస్సీ డీసీఎల్, ఏపీసీపీ డీసీఎల్‌లకు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ వరసగా రూ.3,545 కోట్లు, రూ.1029 కోట్లు మంజూరు చేసిన రుణానికి గానూ ప్రభుత్వ గ్యారెంటీపై కేబినెట్ చర్చించింది.

పాఠశాల విద్యలో పలు జీవోలకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. కాంప్రీహెన్సివ్ ఎపి మీడియా అక్రిడిటేషన్ రూల్స్ 2025కు కేబినెట్ చర్చ జరిగింది. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా(మావోయిస్టు) దాని అనుబంధ సంస్థలు, రివల్యూషనరీ డెమోక్రటిక్ ఫ్రంట్‌లపై మరో ఏడాదిపాటు నిషేధం పొడిగిస్తూ మంత్రిమండలి ఓ నిర్ణయం తీసుకుంది. 22 ఎపి టూరిజం డెవలప్‌మెంట్ హోటళ్లు, ఆరు క్లస్టర్ల పరిధిలోని రిసార్టుల ఆపరేషన్లకు సంబంధించి ఏజెన్సీల ఎంపికకు వీసీ అండ్ ఎండీకి అనుమతులు మంజూరు చేస్తూ మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. తిరుపతి రూరల్ మండలం పేరూరులో 25 ఎకరాల భూమికి బదులుగా గతంలో ఓబెరాయ్ హోటళ్ల గ్రూపు నిర్మాణానికి ఇచ్చిన టిటిడి ల్యాండ్ బదిలీని రద్దు చేస్తూ కేబినెట్ చర్చించింది. ఎస్‌బిఐ, యూబీఐ బ్యాంకులకు రూ.900 కోట్లు గ్యారెంటీని పవర్ సెక్టార్‌కు ఇస్తూ తీసుకున్న నిర్ణయానికి మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేత కార్మికులకు ప్రభుత్వం పలు రాయితీలను ప్రకటించడం జరిగింది. చేనేత మరియు జౌళి రంగాన్ని పటిష్ట పర్చి తద్వారా చేతి మగ్గాలకు నెలకు రెండు వందలు మరియు పవర్ లూంకు ఐదు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు,జిఎస్టీపై ఐదు శాతం రాయితీ మరియు చేనేత సహకార పరపతి సంఘాలకు త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటుకై చేనేత మరియు జౌళి శాఖ చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

తదుపరి, నేతన్నలందరిలో పొదుపు అలవాటు పెంచేందుకు "త్రిఫ్ట్ ఫండ్" పథకం ద్వారా వారి వేతనాలలో 8, మరో 8 ప్రభుత్వంకలిపి మొత్తం 16 ఫండ్ వేయబడుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా బడ్జెట్ లో వెసులుబాటు లేక తగిన నిధులు విడుదల కాలేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం 202526 సంవత్సరం బడ్జెట్‌లో రూ.5కోట్లు కేటాయించింది. ఇంకా 2017 నుండి 2025 వరకు పెండింగ్‌లో ఉన్న రూ.17.17కోట్ల బకాయిలను విడుదల చేస్తే, నేతన్నల ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. ఈ మొత్తం పథకాల అమలుకు ప్రభుత్వం రూ.648.59 కోట్లు కేటాయించింది. ఇందులో విద్యుత్తు మాఫీ, జీఎస్టీ రీయింబర్స్‌మెంట్, త్రిఫ్ట్ ఫండ్, నేటన్న నేస్తం, వంటి పథకాలు ఉన్నాయి.

గత విధానం ప్రకారం 3 సంవత్సరాల లైసెన్స్ వ్యవధి (2022- 25) ఉన్న ప్రస్తుత బార్ విధానం వేలం పద్ధతిపై ఆధారపడి ఉంది మరియు 840 బార్‌లు వేలం వేయబడ్డాయి. ఆ పాలసీ గడువు ఈ నెలాఖరకు ముగుస్తుంది. ఈ పాలసీ ప్రకారం బార్లు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడిన పరిస్థితుల్లో నూతన బార్ పాలసీని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రక్కరాష్ట్రాల్లోని బార్ పాలసీని పరిశీలించి ఈ నూతన పాలసీని రూపొందించడం జరిగింది. లాటరీ ద్వారా బార్‌లను కేటాయించడం, కనీసం నాలుగు ధరఖాస్తులు వస్తేనే ఈ విదానాన్ని అనుసరించడం జరుగుంది. బిజినెస్ అవర్స్ ను కూడా ఉదయం 10.00 గంటల నుండి రాత్రి 11.00 గంటల వరకు అనుమతించడం జరిగింది. మొత్తం 840 బార్లలో 10 శాతం బార్ లను కల్లుగీత కార్మికుల సంక్షేమార్థం 50 శాతం ఫీజుతో రిజర్వు చేయడం జరిగింది. ఈ లైసెన్సు 1సెప్టెంబరు.2025 నుండి ఆగస్టు 2028 వరకు అమల్లో ఉంటుంది. బార్ల బిజినెస్ అవర్సు ఉదయం 10.00 నుండి రాత్రి 11.00 వరకూ అనుమతించింది.

# నేతన్నల బతుకుల్లో కొత్త వెలుగులు

>> లక్షల మందికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంగా పెట్టుకుంది. 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం, చేనేత వస్త్రాలపై అయిదు శాతం మేర జీఎస్టీ మినహాయింపు, త్రిఫ్ట్ నిధులు మంజూరు పథకాలకు సిఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుడుతున్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలన్న లక్ష్యంలో భాగంగా నేతన్నలను వ్యాపారులుగా తీర్చిదిద్దే కార్యక్రమానికి సిఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారు.

**నేతన్నకు 50 యేళ్లకే రూ.4 వేల పెన్షన్**

2024లో సిఎం చంద్రబాబు నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం కూడా చేనేతలకు మరోసారి అండగా నిలిచింది. 50 యేళ్లు నిండిన నేతన్నలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తున్నారు. 92,724 మంది నేతన్నలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్ మొత్తం పెంచారు. ఈ ఏడాది జూన్ వరకూ రూ.545.50 కోట్లు నేతన్నల పెన్షన్ల కోసం చంద్రబాబు ప్రభుత్వం వెచ్చించింది.

**ముద్ర రుణాలు, నూలు సబ్సిడీ అందజేత**

క్యాష్ క్రెడిట్ కార్డులతో సహకార సంఘాల బలోపేతానికి బ్యాంకు రుణాలు అందజేస్తోంది. గతేడాది 116 చేనేత సహకార సంఘాలకు రూ.40.87 కోట్లను జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల ద్వారా అందజేసింది. ఈ ఏడాది 110 సంఘాలకు రూ.37.75 కోట్లు రుణమివ్వడానికి నిర్ణయించింది. ప్రధాన మంత్రి చేనేత ముద్ర యోజన పథకం(ముద్ర) కింద నేతన్నలకు గతేడాది వర్కింగ్ కాపిటల్ నిమిత్తం రూ.33.25 కోట్లు అందించింది. 3,367 నేతన్నలకు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల రుణ సదుపాయం కల్పించింది. ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో జూన్ వరకు 294 మందికి రూ.2.57 కోట్లు మంజూరు చేసింది. ముడి పదార్థాల సరఫరా పథకం నూలు కొనుగోలుపై కూటమి ప్రభుత్వం 15 శాతం సబ్సిడీ అందజేస్తోంది. సహకార సంఘాలకు, వ్యక్తిగతంగా పలువురు నేతన్నలకు రూ.164.24 కోట్ల విలువైన నూలును 15 శాతం సబ్సిడీపై ఇవ్వగా, దీనివల్ల లబ్ధిదారులకు రూ.24.63 కోట్ల మేర లబ్ధి కలిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 135 మంది స్వయం సహాయక సంఘాల్లో ఉన్న చేనేత మహిళలకు రూ.13.50 లక్షల విలువైన నూలును ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున కూటమి ప్రభుత్వం అందజేసింది.

**నేడు 3 పథకాలకు సిఎం చంద్రబాబు శ్రీకారం..**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, సిఎం చంద్రబాబునాయుడు చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇచ్చే పథకానికి గురువారం శ్రీకారం చుడుతున్నారు. చేనేత దుస్తులపైనా 5 శాతం జిఎస్టీ మినహాయింపు పథకాన్ని కూడా ప్రారంభిస్తున్నారు. చేనేతలకు రూ.5 మేర త్రిఫ్ట్ నిధులు మంజూరు చేస్తున్నారు. ఉచిత విద్యుత్ కోసం ఏడాదికి రూ.190 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తోంది. జీఎస్టీ మినహాయింపునకు ఏడాదికి రూ.15 కోట్లను నేతన్నలకు చెల్లించాలని నిర్ణయించింది. ఉచిత విద్యుత్ పథకంతో మగ్గాలపై నేసే నేతన్నలకు నెలకు1,233ల చొప్పున్న ఏడాదికి రూ.14,956లు, మర మగ్గాలపై ఆధారపడిన వారికి నెలకు రూ. 2,717ల చొప్పున్న 32,604ల మేర లబ్ధి కలగనుంది. చేనేత కుటుంబాలకు త్వరలో ఆరోగ్య బీమా పథకం వర్తింప జేయడానికి ప్రణాళికలు రూపొందించింది. త్వరలో చేనేత సహకార సంఘాల ఎన్నికలు కూడా నిర్వహించడానికి ఏర్పాట్లు చేపట్టింది.

## వారం - వర్జ్యం

07-08-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి మ.2.24
పూర్వాషాఢ మ.1.57
వర్జ్యం : రా.10.06-11.44
దు.ఉ.10.06-10.57, 2) మ.3.13-4.04
శుభసమయం:ఉ.6.30-7.15
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

మేషం:సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. కుటుంబ సభ్యులతో కలిసి విహారయాత్రలు చేస్తారు.

వృషభం:పేరు ప్రఖ్యాతులకోసం విశేషంగా శ్రమిస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

మిథునం: కొత్త వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. భూవివాదాలు పరిష్కారమవుతాయి.

కర్కాటకం :మానసిక వత్తిడులనుండి బయటపడతారు. గృహనిర్మాణాలకు శ్రీకారంచుడతారు.

సింహం: నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. నూతన కార్యక్రమాలకు ప్రారంభిస్తారు.

కన్య : పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి.

తుల : షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

వృశ్చికం: నూతన ప్రయత్నాలలో పురోగతి సాధిస్తారు. కష్టానికి ఫలితం దక్కుతుంది.

ధనుస్సు: పట్టుదలతో ఎంతటి కార్యాన్నైనా సాధిస్తారు. అప్రయత్నంగా అవకాశాలు పొందుతారు.

మకరం: ఉద్యోగ, విద్యావకాశాలు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి కొద్దిపాటి ఒడిదుడుకులుగా ఉంటుంది.

కుంభం:కుటుంబసభ్యుల సహాయం అందుకుంటారు. నూతన పెట్టుబడులకు అనుకూల కాలం.

మీనం : వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పులివెందులలో హోరాహోరీ

>> దించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున అనిల్ కుమార్ రెడ్డిని బరిలో దించగా ఇండిపెండెంట్ లో కలిసి మొత్తం 11 మంది ఎన్నికల బరిలో నిలిచారు. ఈ చిన్న ఎన్నికైన పులివెందుల జడ్పీటీసీ స్థానం వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత ఇలాఖకావడంతో మళ్లీ తిరిగి వైఎస్సార్సీ దక్కించుకోవాలని వారు ప్రయత్నిస్తుండగా ఎలాగైనా ఈ సారి టిడిపి పాగా వేసి సత్తా చాటాలని ప్రయత్నిస్తోంది. ఇరు పార్టీలు పోటాపోటీగా ప్రచార కార్యక్రమాలను ఎత్తుకు పైఎత్తులను ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఇప్పటికే వైఎస్సార్సీ నుంచి ప్రతి గ్రామంలో కూడా టిడిపి వైపు చేర్చుకోవడంలో తెదేపా నాయకులు ప్రయత్నిస్తుంటే పట్టు విడవకుండా తమ సత్తాను నిలుపుకోవాలని వైకాపా ప్రయత్నిస్తోంది.

ఒంటిమిట్ట మండలంలో జడ్పీటీసీ స్థానంలో గత 30 ఏళ్లుగా కాంగ్రెస్, వైఎస్సార్సీ అభ్యర్థుల గెలుపుతున్నారు. 1995లో చివరగా జెడ్పిటిసిగా నరసింహులు గెలుపొందారు. ఆ తర్వాత ఇప్పటివరకు టిడిపి అభ్యర్థులు గెలవలేదు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓట్ బ్యాంకు బలంగా ఉండడంతో పాటు ఎస్సీ సామాజిక వర్గం కూడా ఆ పార్టీకి వెన్ను దన్నుగా ఉంటూ వచ్చింది. అయితే ఓట్ బ్యాంక్ పరంగా గెలుపొందినా భారీ ఆధిక్యతలు పెద్దగా నమోదు కాలేదు. మొదటిసారిగా రెడ్డి సామాజిక వర్గ అభ్యర్థులే అటు వైసిపి టిడిపి తరఫున పోటీ చేస్తున్నడంతో రసవత్తరంగా మారింది. మరోవైపు టిడిపికి బలిజ, చేనేత కార్మికులు, బీసీలు అండగానిలుస్తున్నారు. 13 గ్రామ పంచాయతీలు,24,606 ఓట్లు ఉన్న ఈ మండలంలో ఈ దఫా వైఎస్సార్సీ అభ్యర్థిగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఇరగం రెడ్డి వెంకటసుబ్బారెడ్డి, మంటపంపల్లె గ్రామపంచాయతీ నుండి పోటీలో నిలిచిన టిడిపి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి ఒకే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు కావడం ఈ దఫా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సామాజికములు చీలికను బట్టి అభ్యర్థుల విజయవకాశాలు ఆధారపడి ఉన్నాయి. వైసీపీ పార్టీ అభ్యర్థి మొదట ఖరారు కావడంతో ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ రెడ్డి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆయనతోపాటు రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి, రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ,మాజీ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్ కుమార్ రెడ్డిలు ముమ్మరంగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు రాష్ట్రమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం రెండు పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు.మంత్రి రాకతో పార్టీలో జోష్ పెరిగింది. ఈయనతోపాటు ఆ ప్రాంతానికి చెందిన టిటిపి నాయకులు గెలుపు కోసం శ్రమిస్తున్నారు. నేటి నుంచి రాష్ట్ర మంత్రులు జనార్దన్ రెడ్డి, సవిత కూడా ప్రచారంలోకి దిగనున్నారు. ప్రస్తుతం జగన్మోహన్ రాజు,డీసీఎంఎస్ చైర్మన్ జయ ప్రకాష్, పార్టీ పరిశీలకుడు చిట్టిబాబు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు ప్రచారం నిర్వహిస్తున్నారు. కూటమి అభ్యర్థి తరఫున బిజెపి జనసేన, టిడిపి ,నేతలకు పంచాయతీల వారీగా బాధ్యతలు అప్పగించి మండలంలో మోహరించనున్నారు. అధికారంలో ఉన్న నేపథ్యంలో ఆ పార్టీకి ఒంటిమిట్టలో గెలుపు ప్రతిష్టగా మారింది. మరోవైపు పట్టు కోసం వైసిపి సర్వసక్తులు ఒడ్డి పనిచేస్తోంది. ఈ నేపథ్యంలో జడ్పిటిసి ఎన్నికలు హోరాహోరీగా మారాయి.

# మరో 4 రోజులు వర్ష సూచన

>> భారీ వర్షాలు కురిసాయి.మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశం ఉందని వివరిచారు. వైఎస్సార్ కడప, చిత్తూరు, ఎన్టీఆర్, పల్నాడు, అనకాపల్లి, తిరుపతి, ప్రకాశం, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, కృష్ణా తదితర జిల్లాల్లో వర్షాలు కురిశాయి. అందుబాటులోకి వచ్చి సమాచారాన్ని అనుసరించి నేటి ఉదయం వర్షపాతాల రికార్డును అనుసరించి గోరంట్లలో అత్యధికంగా 51.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. చిలమత్తూరులో 38, అనంతపురం అర్బన్‌లో 37, బుక్కరాయ సముద్రంలో 36, పరిగిలో 35, కంబదూరులో 32, తలుపులలో 31, నంబులపూలకుంటలో 30, వజ్రకరూరులో 24, ఆత్మకూరులో 21, విడపనకల్లు 18, నల్లచెరువు 18 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. తనకల్లు, విడపనకల్లులో 18 మిల్లీమీటర్ల చొప్పున, బ్రహ్మసముద్రం 16, పెనుకొండ 14, కళ్యాణదుర్గం 13, మడకశిర 12, ముదిగుబ్బ 25, అనంతపురం గ్రామీణం 13, యల్లనూరు 12, సోమందేపల్లి 10, ఉరవకొండ 9 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం వాతావరణ శాఖ ప్రధాన డాక్టర్ నారాయణస్వామి తెలిపారు. ఆగస్టు 11 తర్వాత నైరుతి రుతుపవనాలు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ సహా కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రపంచ వాతావరణ కేంద్రం అంచనా వేస్తోంది.ఉత్తర తమిళనాడుకు నైరుతి దిశగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావం కారణంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత రెండు రోజులుగా వానలు దంచికొడుతున్నాయి.



## దెబ్బకొట్టినోడికి నొప్పి తెలిసేలా చేసేందుకే 'యాప్' : మాజీ సిఎం వైఎస్ జగన్

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఒక మనిషిని జైల్లో పెట్టడమంటే ఆ వ్యక్తి పరువు,ప్రతిష్టలతో ఆడుకోవడమేనని వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం తీవ్ర అరాచకాలను చేస్తోందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక స్వరం వినిపించే వారిపైనా దొంగ సాక్ష్యాలు సృష్టించి కేసులు పెడుతున్నారు. జైలుకు పంపి వారి పరువు తీస్తున్నార. ఒక కేసులో బెయిలు వచ్చి బయటకొచ్చేలోపే మరో కేసు పెట్టి,వారిని జైల్లోనే ఉంచేస్తున్నారు 14 నెలల చంద్రబాబు పాలన చూస్తే కలియుగమంటే ఇదే కదా అనిపిస్తోంది. ఎక్కడా న్యాయం,ధర్మం లేదు'అని విమర్శించారు..'పార్టీ కోసం ఎవరెవరు పనిచేస్తున్నారో పక్కాగా డేటాబేస్ తయారు చేస్తున్నాం. అధికారంలోకి రాగానే దాని ఆధారంగానే వారికి గుర్తింపునిస్తాం. యూనిఫాం, అధికారం ఉందని అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న వారి డేటాబేస్‌నూ సిద్ధం చేస్తున్నాం. ఇందు కోసం లాయర్ల పర్యవేక్షణలో సిద్ధం చేసిన 'యాప్'ను త్వరలో ఆవిష్కరించ బోతున్నాం. ఏ కార్యకర్తయినా వారిని ఇబ్బంది పెట్టిన అధికారి పేరు, హోదాలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే అది మా దగ్గర డిజిటల్ లైబ్రరీకి చేరుతుంది. దెబ్బతగిలనోడి భాధ,ఆ దెబ్బ కొట్టినోడికి తెలిసేలా చేసేందుకే ఈ యాప్. అధికారంలోకొచ్చాక ఈ డిజిటల్ లైబ్రరీని తెరిచి, అందులో ఉన్న డేటా ప్రకారం కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన ప్రతి ఒక్కరినీ జైలుకు పంపిస్తాం'అని అన్నారు. అమరావతి నిర్మాణం పేరుతో దోచేస్తున్నారని ఆరోపించారు.

## రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకున్న సిక్కిం సిఎం

### ఏర్పాట్లు పర్యవేక్షించిన ఇఒ



సిక్కిం ముఖ్యమంత్రికి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందిస్తున్న ఇఒ బాపిరెడ్డి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమంగ్ కుటుంబ సభ్యులతో జరిపించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఇఓ డి.బాపిరెడ్డి స్వాగతం చెప్పారు. ఏర్పాట్లును ఎఇఓ మోహన్,టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామిలు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహి మాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకు దేశ,విదేశాల నుంచి భక్తులు వస్తున్నారు. ఈ నేపధ్యంలో బుధవారం సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమంగ్ కుటుంబసభ్యులతో రాగా వారికి దక్షిణ గోపురం వద్ద ఇఓ టి.బాపిరెడ్డి వేదపండితుల వేదమంత్రాలతో మేళ తాళాలతో స్వాగతం పలికారు. సిఎం ఆలయానికి రాగా ఇక్కడ నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. ఇఓ బాపిరెడ్డి వెంటనే ఆలయంలోని సహస్రలింగేశ్వ రాలయం వద్ద ప్రత్యేక పూజా టిక్కెట్లు కొనుగోలు చేసి ఏర్పాటు చేసారు. వేద పండితులు వేద మంత్రాలతో పూజలు జరిపించారు. తరువాత స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వారికి గురుదక్షిణా మూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

## శ్రీవేంకటేశ్వర స్వామి మూలవిరాట్టుకు పవిత్ర మాలలు

**తిరుమల,ఆగస్ట్ 6ప్రభాత వార్తప్రతినిధి:** అఖిలాం డకోటి బ్రహ్మాండ నాయకుడు ఏడు కొండల శ్రీవేంకటేశ్వర స్వామి మూలవిరాట్టుకు పవిత్రో త్స వాల్లో రెండోరోజు బుధవారం ఉదయం పవిత్ర మాలలు సమర్పిం చారు. ఆలయంలోపల ఆనంద నిలయం విమాన వేంకటేశ్వరునికి. ధ్వజస్తంభానికి, ఉపఆలయాల్లో స్వామివార్లకు, ఉత్స వమూర్తులకు, బేడి ఆంజనేయస్వామికి పవిత్రమాలలు సమర్పించారు. ప్రతి ఏడాది మూడురోజులుపాటు జరిగే పవిత్రోత్స వాల్లో రెండవరోజు బుధవారం ఉదయం ఆలయంలోపల సంపంగిప్రాకారంలోని కల్యాణోత్స వమండప ం యాగశాలలో వేడుకగా శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్స వమూర్తులకు హోమాలు వైదిక కార్యక్రమాలను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాలు,పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరిజలంతదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా ఉత్స వమూర్తులకు అభిషేకం చేశారు. అనంతరం వేదఘోష,మంగళవాం ద్యాల నడుమ వెంకన్న మూలవిరాట్టుకు, ఉత్స వమూర్తులకు, జయవిజయులకు, గరుడాళ్వారుకు, వరదరాజస్వామికి, విశ్వక్సే నులకు, యోగనరసింహస్వామికి, వకుళమాత అమ్మవారికి, భాష్యకార్లకు ,పోటుతాయారుకు ,ధ్వజస్తంభం, బలిపీఠంకు పవిత్రమాలలు సమర్పించారు. సాయంత్రం ఉభయదేవేరులతో మలయప్పస్వామి పవిత్రమాలలతోనే ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయ్యంగారు, చిన ్నజీయ్యంగారు, టిటిడి ఇఓ జె.శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం , ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి, విజిలెన్స్ వింగ్ విఎస్ఓ నెట్టం తులసీ వెంకటరామ్‌కుమార్, విఎస్ఓ అల్లం సురేంద్ర,ఆలయ ఏవిఎస్ఓ రాజశేఖర్, ఆలయఅర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## సిపిఐ, అనుబంధ విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలపై నిషేధం మరో ఏడాది పొడిగింపు : మంత్రి కొలుసు పార్థసారధి

### - జర్నలిస్టుల అక్రెడిటేషన్ మంజూరుకు కొత్త నిబంధనలు



**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:**కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) ఫ్రంట్ సంస్థలు, రాడికల్ యూత్ లీగ్ .రైతు కూలీ సంఘం గ్రామీణ పేదల సంఘం రాడికల్ స్టూడెంట్స్ యూనియన్. సింగరేణి కార్మిక సమాఖ్య.విప్లవ కార్మిక సమాఖ్య ,ఆల్ ఇండియా రివల్యూషనరీ స్టూడెంట్స్ ఫెడరేషన్, రివల్యూషనరీ డెమొక్రటిక్ ఫ్రంట్ నిషేదాన్ని పొడిగించినట్లు ఏపీ సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. సచివాలయంలోని సమాచార కేంద్రంలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్, 1992, (చట్టం నం. 21 ఆఫ్ 1992) సెక్షన్ 3 మరియు దాని ఉపక్లాజుల ప్రకారం చట్టవిరుద్ధ సంఘాలుగా ప్రకటించడంపై నిషేధాన్ని మరో సంవత్సరం పాటు పొడిగించేందుకు సాధారణ పరిపాలన శాఖ చేసిన ప్రతిపాదనకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నిషేధం అమలులో ఉన్నప్పటికీ, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) ఆంధ్రప్రదేశ్‌లో తమకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) పోలీస్ ఇన్ఫార్మర్లు అని పేరుతో పౌరులను లక్ష్యంగా చేసుకోవడం, ముఖ్యంగా అల్లూరి సీతారా మరాజు జిల్లా లలో ప్రభుత్వ ఆస్తు లను దెబ్బతీయ డంతో పాటు తెలంగాణ, ఒడిశా మరియు ఛత్తీస్‌గఢ్ పొరుగు రాష్ట్రాల నుండి వచ్చిన వారి కేడర్‌లతో కలిసి వినాశకార కార్యకలాపాలను కొనసాగి స్తోంది. 2024 ఆగస్టు నుండి ఇప్పటి వరకు నిషేధ కాలంలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) 9 నేరాలు చేసిందని తెలిపారు. పుట్టపర్తి, మొవ్వ, గన్నవరం, గాజువాక మరియు తిరుపతి తదితర ఐదు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన మంజూరు చేయడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.ప్రస్తుత ఏపీ మీడియా అక్రిడిటేషన్ నిబంధనలు, 2023లో జారీ చేసిన జీవోను రద్దు పరిచి రద్దుపరచి, దాని స్థానంలో కొత్తగా రూపొందించిన "కాంప్రహెన్సివ్ ఏపీ మీడియా అక్రిడిటేషన్ రూల్స్, 2025" ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కొత్త సమగ్ర,సమీకృత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ రూల్స్, 2025కు కేబినెట్ ఆమోదం కోరుతూ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. తద్వారా, రాష్ట్ర హెడ్ క్వార్టర్స్, పబ్లిషింగ్ సెంటర్లు, ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో మీడియా ప్రతినిధులకు అక్రిడిటేషన్ మంజూరు చేయడం కోసం ఉన్న ఆంధ్రప్రదేశ్ మీడియా అక్రిడిటేషన్ రూల్స్, 2023, జీవో 38ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల స్థానంలో క్రొత్తగా రూపొందించిన ఆంధ్రప్రదేశ్ మీడియా అక్రిడిటేషన్ రూల్స్, 2025 అమలులోకి రానుంది.

## ప్రతి ఎకరాకు సాగు నీరందేలా రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలి :మంత్రి నిమ్మల

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా ఈస్టర్న్ డెల్టా చివరన ఉన్న ప్రతి ఏకరాకు సాగు నీరందేలా రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ను జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు ప్రకాశం బ్యారేజ్ నుండి 10,400 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నా దిగువన ఉన్న రైతులకు సాగు నీరు అందడం లేదని, దీనిపై గత 20 రోజులుగా అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కృష్ణాజిల్లాలోని పెడన, గుడివాడ నియోజక వర్గాల్లో పర్యటించిన మంత్రి వడ్లమన్నాడు డ్రైన్, గుడ్లవల్లేరు లాకులను స్వయంగా పరిశీలించి రైతుల సాగునీటి కష్టాలు అడిగి తెలుసు కున్నారు. ఇరిగేషన్ శాఖలోని సిఈ స్థాయి నుండి కింది స్థాయి ఉద్యోగులు అందరరూ కెనాల్స్ పై తిరుగుతూ రైతులకు సాగు నీరు అందేలా పర్యవేక్షించాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. ఒక ఏడాది వరదలు వస్తే, రెండు మూడు సంవత్సరాలకు సరిపడేలా వాటర్ మేనేజ్ మెంట్ ద్వారా నీటి నిల్వలు చేయాలని చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. నాడు రూ.1350 కోట్లతో చంద్రబాబు పట్టిసీమ నిర్మిస్తే, పట్టిసీమ కాదు అది ఒట్టిసీమ అని జగన్ అసెంబ్లీలో ఎద్దేవా చేశాడని, అదే పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాకు గోదావరి జలాలు తీసుకొచ్చి 50వేల కోట్ల ఆదాయం సృష్టించామని స్పష్టం చేశారు. గత 5ఏళ్ళ వైసిపి పాలనలో నిర్వీర్యమైన సాగు నీటి సంఘాలకు చంద్రబాబు పునరుజ్జీవం పోయడంతో ఇరిగేషన్ వ్యవస్థ బాగుపడింది అని తెలిపారు. వైసిపి పాలనలో కాలువల్లో పూడిక తీత, డీసిల్టింగ్ పనులు చేయలేదని, ఈపనులకు 5ఏళ్ళలో 100 కోట్లు కూడా కేటాయించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అత్యవసర పనుల కింద రూ.700 కోట్లు కేటాయించి కాలువల్లో పూడిక తీత వంటి పనులను సాగు నీటి సంఘాల సహాకారంతో పూర్తి చేయగలిగామని అన్నారు.గత ప్రభుత్వం శ్రీశైలం ప్లంజ్ పూల్ ప్రమాదం లో ఉంటే గత 5ఏళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, శ్రీశైలం ప్లంజ్ పూల్, ధవళేశ్వరం గేట్ల మారమ్మతులకు రూ.350 కోట్లు కేటాయించామని తెలిపారు మంత్రి నిమ్మల.జగన్ వ్యవహార శైలి చూస్తుంటే రానున్న రోజుల్లో ఇప్పుడొచ్చిన సీట్లు కూడా రావని, అందుకే విద్రోహ చర్యలకు పాల్పడుతూ తన కార్యకర్తలను రెచ్చగొడుతున్నాడని పేర్కొన్నారు.

## కేంద్రం నుంచి వచ్చిన ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు విడుదల చేయండి

### డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు సిపిఐ(ఎం) కార్యదర్శి శ్రీనివాసరావు బహిరంగ లేఖ



**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:**కేంద్రం నుంచి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,121 కోట్లు వెంటనే పంచాయతీలకు విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచుల వేతనాలు పెంచాలని, గ్రామ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి బుధవారం ఏపీ సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు లేఖ రాశారు. రాజ్యాంగం ప్రసాదించిన మూడు దొంతరల అధికార వ్యవస్థలో దిగువనున్న స్థానిక సంస్థలకు నిధులు, విధులు బదలాయించడంలో ఇప్పటికీ లోపాలు కొనసాగుతున్నాయి. రోజురోజుకి కేంద్రీకరణ బలపడుతోంది. అభివృద్ధిలో స్థానిక సంస్థలైన పంచాయితీలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. కాని కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వ కేంద్రీకృత విధానాల వలన పంచాయతీల్లో అభివృద్ధి పడకేసింది. రాష్ట్రంలో సర్పంచులు పార్టీయేతర ప్రాతిపదికపై ఎన్నికై 4సంవత్సరాలు దాటుతోంది. ఎన్నో ఆశలతో గ్రామాల్లో అభివృద్ధి చేద్దామనే ఉత్సాహంతో ఎన్నికైన సర్పంచులు నిధుల్లేక, ప్రభుత్వ ప్రోత్సాహం లేక అభివృద్ధి కార్యక్రమాలు నత్తనడకన నడుస్తున్నాయి. రాష్ట్రంలో ఎస్.సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన సర్పంచులు 50 శాతం పైగా ఉన్నారు. వారందరూ అప్పులు తెచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయిస్తే, వాటికి చెందిన బిల్లులు కూడా గత ప్రభుత్వం విడుదల చేయలేదు. పంచాయితీలకు ఇవ్వవలసిన ఆర్థిక సంఘం నిధులు ఇవ్వలేదు. అలాగే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను విద్యుత్ బకాయిల పేరుతో దారిమళ్ళించారు అని వి.శ్రీనివాసరావు లేఖలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మొదట విడత నిధులు విడుదల చేసినా, గత 6 నెలలుగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15 ఆర్థిక సంఘం రెండవ విడత నిధులు రూ.1121 కోట్లు విడుదల చేయకపోవడంతో వారు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వాటి కోసం చాలా కాలంగా ఆందోళన చేస్తున్నారు. అయినా ఇప్పటికీ పరిష్కారం కాలేదు. ఈ సమస్యల పరిష్కారానికి పంచాయతీ శాఖ బాధ్యతలు చూస్తున్న పవన్ కళ్యాణ్ శ్రద్ధ చూపాలని వి. శ్రీనివాసరావు లేఖలో కోరారు. ఈ క్రింది చర్యలు తీసుకొని స్థానిక సంస్థలను, గ్రామ స్వపరిపాలనను ప్రోత్సాహించాలని వి. శ్రీనివాసరావు పవన్ కళ్యాణ్ ని కోరారు. కేంద్ర ప్రభుత్వం నుండి 6 నెలల క్రితం విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామ పంచాయితీల ఖాతాలకు వెంటనే విడుదల చేయాలన్నారు.

## ట్రాలీ ఆటో బోల్తా - 22 మందికి గాయాలు

### మాజీ మంత్రి బుగ్గన కుమారుని పెళ్లి వేడుకలకు వెళ్లి వస్తుండగా దుర్ఘటన

### వెల్దుర్తి వద్ద ఆటో టైరు పేలడంతో ప్రమాదం



క్షతగాత్రుల్ని వైద్యశాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**వెల్దుర్తి,ఆగస్టు6,ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కుమారుని వివాహ వేడుకలకై నంద్యాల జిల్లా బెతేంచర్ల మండలం యంబాయి రుద్రవరం గ్రామానికి చెందిన ప్రజలు డోన్ పట్టణ శివారులో జాతీయరహాదారి ప్రక్కన దత్తాత్రేయ ఆలయ సమీపంలో బుధవారం జరిగిన వివాహ వేడుకలకు హాజరయ్యారు. వివాహ వేడుకల అనంతరం వారు ట్రాలీ ఆటోలో వెల్దుర్తి, రామళ్లకోట మీదుగా వారి స్వగ్రామమైన రుద్రవరానికి వెళ్లేందుకు బయలుదేరారు. అయితే వారు ప్రయాణిస్తున్న ఆటో కర్నూలు జిల్లా వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో వెల్దుర్తి పట్టణ సమీపంలోని రైల్వే గేట్ వద్దకు రాగానే జాతీయరహాదారిపై ఆ ఆటో టైరు పేలి పోవడంతో అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో ఆ ఆటోలో ప్రయాణిస్తున్న వారు ఒకరిపై ఒకరు ఆటో కింద కొందరు రోడ్డుపై కొందరు కిందపడ్డారు. దాదాపు 26 మందికి గాయాలు అయినట్లు తెలిసింది. ఇదే దారిలో వెళ్తున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తమ వాహనాన్ని ఆపి క్షతగాత్రుల వద్దకు చేరుకొని పరిస్థితిని తెలుసుకున్నారు. ఆమె 108 అంబు లెన్స్‌కు ఫోన్ ద్వార రోడ్డు ప్రమాద సమాచారం ఇచ్చి తీవ్రగాయాలపాలైన వారిని వెల్దుర్తి వైద్యశాలకు తరలించేలా చర్యలు తీసుకున్నారు. మిగతా వారందరు వెల్దుర్తి సిహెచ్‌సి వైద్యశాలకు చేరుకున్నారు. వీరికి వైద్యుల పర్యవేక్షణలో వైద్యసిబ్బంది చికిత్స చేశారు. అనంతరం వీరిలో తీవ్రగాయాపాలైన బాలరాజు (నడుమునొప్పి), చంద్రశేఖర్(తలకు) గాయం కాగా వీరితో పాటు మరో నలుగురు నాగేశ్వరరావు, గోవిందు, పుల్లయ్య, దిలీప్‌లను చికిత్సకై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## జిఎస్టీ వసూళ్లపై టిడిపి తప్పుడు ప్రచారాలు

### - మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



**విజయవాద.,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** వైయస్సార్ సీపీ పాలనలో జీఎస్టీ ఆదాయం పై టీడీపీ కుట్రపూరితంగా లేనిపోని అనుమానాలు, అపోహలు సృష్టిస్తోందని వైయస్సార్ సీపీ సీనియర్ నేత, మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆరోపించారు. 2025 జూలై జీఎస్టీ ఆదాయం వృద్ధిపై టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. వైయస్సార్ సీపీ కార్యాలయం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు. తమ ప్రభుత్వ పాలనలో ఆర్థిక రంగంలో అద్భుత విజయాలు సాధించాం. కూటమి ప్రభుత్వం నాటి గణాంకాలను తప్పుగా అన్వయిస్తూ..విధ్వంసం జరిగిందంటూ దుష్ప్రచారాలు చేస్తోంది. కూటమి సర్కారు అసమర్థత, లోపభూయిష్ట విధానాల వల్లే 2024 జూలైలోను, ఆ తర్వాత మాసాల్లో సైతం జీఎస్టీ ఆదాయం వృద్ధి పడిపోతూ వచ్చింది. 2025 జూలైలో జీఎస్టీ ఆదాయంలో 14 శాతం వృద్ధి అన్నది కూటమి సర్కారు పాలనలో ఆర్థిక ప్రగతి మెరుగుపడటం వల్లనో.. వారు ఉత్తమ, మెరుగైన విధానాలు అమలు చేయడం వల్లనో వచ్చింది కాదు. జూలై 2024లో జీఎస్టీ వసూళ్లు దారుణంగా పడిపోయాయి..ఆ నెలతో పోల్చడం వల్ల 2025 జీఎస్టీ ఆదాయం వృద్ధి చెందినట్లు కనిపిస్తోంది. కూటమి సర్కారు సరైన దిశ లేకుండా..లోపభూయిష్టమైన ఆర్థిక విధానాలు అవలంభించడం వల్ల గత ఏడాది జీఎస్టీ వసూళ్లు దారుణంగా పడిపోయాయి. 2023 జూలై నికర జీఎస్టీ ఆదాయంతో జూలై 2025 జీఎస్టీ ఆదాయాన్ని పోల్చి చూస్తే.. (రెండేళ్ల కాలంలో) కేవలం 6.3 శాతమే వృద్ధి మాత్రమే న మో దైంది. 2023 జూలై నికర జీఎస్టీ వసూళ్లు రూ. 2,755 కోట్లు కాగా, జూలై 2025 జీఎస్టీ వసూళ్లు రూ.2,930 కోట్లు. అంటే ఏడాదికి సగటున 3.13 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. అదేవిధంగా, స్థూల జీఎస్టీ ఆదాయం వృద్ధి కేవలం 2.88 శాతం మాత్రమే. చాలా తక్కువ వృద్ధి నమోదైంది.

## రాష్ట్రవ్యాప్తంగా పలువురు మున్సిపల్ కమిషనర్ల బదిలీలు, నియామకాలు

**విజయవాడ,ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పలువురు మున్సిపల్ కమిషనర్లను బదిలీలు, నియామకాలు చేపట్టింది. మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ గా ఎస్.రవీంద్ర బాబును నియమించింది.వెయిటింగ్‌లో ఉన్న పలువురు అధికారులను కమిషనర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాయచోటి మున్సిపల్ కమిషనర్ ఎన్. వాసు బాబును నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్ టీపీఆర్వోగా నియమించింది. రాయచోటి మున్సిపల్ కమిషనర్ గా జి. రవి, శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ గా పి. భవానీ ప్రసాద్, శ్రీకాకుళం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ సెక్రటరీ గా ఎల్ . సురేష్ లను నియమించింది.

## ఎంబీబీఎస్ మొదటి విడత కౌన్సిలింగ్ రిజిస్ట్రేషన్ గడువు పొడిగింపు

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంబీబీఎస్ ఆల్‌ఇండియా కోటా మొదటి విడత కౌన్సిలింగ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ గడువును మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ (ఎంసీసీ) పొడిగించింది. మొదటి రౌండ్‌కు సంబంధించి ఆగస్టు 6వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు రిజిష్టరు చేసుకోవచ్చు. రుసుం లేకుండా 6 గంటల్లోగా చెల్లించాలి. ఐచ్ఛికాలు 7వ తేదీ ఉదయం 8 గంటల్లోగా పెట్టుకోవాలి. సీట్ల కేటాయింపు వివరాలు 9న విడుదల చేస్తారు. సీట్లు వచ్చిన విద్యార్థులు ఆయా కళాశాలల్లో 9 నుంచి 18వ తేదీ లోగా చేరవచ్చు. విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఎంబీబీఎస్/బీడీఎస్ కన్వీనర్ కోటా ప్రవేశాలకు వచ్చిన దరఖాస్తులను మొదటి విడత పరిశీలన పూర్తయ్యింది.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత'ల చిరునామా: మెస్సర్స్ శ్రీ బాలాజీ ఆక్వా ఫార్మ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ వర్దనపు రాజశేఖర, డి. నెం.8-76/1, రుద్ర కాలనీ, శంషాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 501218. శ్రీ వర్దనపు రాజశేఖర, తండ్రి : జోసెఫ్, డోర్ నెం.29-1-1, సుబ్బారాయుడి గుడి వీధి, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా - 534260. శ్రీ అడపా వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : సత్యనారాయణ, డోర్ నెం.29-1-1, సుబ్బారాయుడి గుడి వీధి, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా - 534260.
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.09-11-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.09-11-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.1,45,10,949/- (అక్షరాల ఒక కోటి నలభై ఐదు లక్షల పది వేల తొమ్మిది వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది.10.11.2022 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.23.02.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.26-02-2023న (ఈనాడు : పశ్చిమ గోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ది హిందూ : విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తేది.09-11-2022 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.
స్థిరాస్తి వివరములు
పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు, సుబ్బారాయుడు గుడి దగ్గర, డి.నెం.29-1-1, 2,4 వద్ద ఆర్.ఎస్. నెం.43/13లోని 252.07 చ॥గ॥ల స్థలం అందుగల క్రింది, మొదటి మరియు రెండవ అంతస్తులతో కూడిన ఆర్‌సిసి రూఫ్ భవనం యావత్తు ఆస్తి శ్రీ అడపా వీర వెంకట సత్యనారాయణ, తండ్రి: సత్యనారాయణ గారికి చెందినది. (రిజిస్టర్డ్ సేల్ డాక్యుమెంట్ నెం.170/1983, తేది:19-01-1983 ప్రకారం) హద్దులు: తూర్పు: అన్నంనీడి వెంకన్న నాయుడు గారి స్థలం, పడమర : మున్సిపల్ రోడ్డు, దక్షిణం : మున్సిపల్ మెయిన్ రోడ్డు, ఉత్తరం: మున్సిపల్ సిమెంట్ వీధి రోడ్డు.
తేది: 05-08-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీతలు : 1) M/s శ్రీ పద్మజ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ ఇంటి వీర వెంకట నాగ రాజు, తండ్రి : వీర వెంకట సత్యనారాయణ, డోర్ నెం. 1-24, రిలయన్స్ పెట్రోల్ బంక్ ప్రక్కన, మెయిన్ రోడ్, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా-534235. 2) శ్రీ ఇంటి వీర వెంకట నాగరాజు, తండ్రి : వీర వెంకట సత్యనారాయణ, M/s శ్రీ పద్మజ ట్రేడర్స్ యొక్క ప్రొప్రయిటర్, డోర్ నెం.18-13/4, శేషయ్య వీధి, వెస్ట్ రైల్వే గేట్, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా-534235. 3) శ్రీ ఇంటి వీర వెంకట నాగరాజు, తండ్రి : వీర వెంకట సత్యనారాయణ, డోర్ నెం.18-13/4, శేషయ్య వీధి, వెస్ట్ రైల్వే గేట్, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా-534235. 4) శ్రీ ఇంటి వీర వెంకట సత్యనారాయణ, తండ్రి: వెంకట స్వామి, డోర్ నెం.18-13/4, శేషయ్య వీధి, వెస్ట్ రైల్వే గేట్, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా-534235.
సార్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.31.01.2024 న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.30.01.2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.42,94,787/- (అక్షరాల నలభై రెండు లక్షల తొంభై నాలుగు వేల ఏడు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.31.01.2024 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.10.04.2024 న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.15.04.2024 న సాక్షి : పశ్చిమ గోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ది హాన్స్ ఇండియా : విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్) స్థానిక దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తేది. 31.01.2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.
స్థిరాస్తుల వివరములు:
ఆస్తి నెం.1 : పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు ఎస్ఆర్ఓ, ఆకివీడు మండలం, దుంపగడప గ్రామం & పంచాయితీ వద్ద సమీప డోర్ నెం.1-9, ఆర్.ఎస్ నెం.84/16, ప్లాట్ నెం.బి-5 నందు 225.6 చ॥గ॥లు (లేదా) 188.73 చ॥మీ॥లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలం రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.390/2016, తేది.16.02.2016 & రిజిస్టర్డ్ రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.2087/2017, తేది.26.07.2017 ప్రకారం శ్రీ ఇంటి వీర వెంకట నాగరాజు, తండ్రి : వీర వెంకట సత్యనారాయణ గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : రుద్రరాజు రవి వర్మ గారికి చెందిన ప్లాట్ నెం.బి4, దక్షిణం : ప్లాట్ నెం.బి6, తూర్పు : 18 అ॥ల వెడల్పు ఉమ్మడి దారి, పడమర : ప్లాట్ నెం.సి5.
ఆస్తి నెం.2 : పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు ఎస్ఆర్ఓ, ఆకివీడు మండలం, ఆకివీడు గ్రామం & పంచాయితీ ఏరియా వద్ద సమీప డోర్ నెం.18-45, ఆర్.ఎస్ నెం.299/1 నందు మొత్తం విస్తీర్ణం 254 చ॥గ॥లలోని ఉత్తరం వైపున విస్తీర్ణం 158 చ॥గ॥లులోని (రోడ్డు విస్తరణ తరువాత నికర స్థలం విస్తీర్ణం 130 చ॥గ॥లు) ఖాళీ స్థలం రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 437/2012, తేది.14.02.2012 ప్రకారం శ్రీ ఇంటి వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : వెంకట స్వామి గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : పంట బోధి, దక్షిణం : కొలిశెట్టి పేరయ్య గారికి చెందిన స్థలం, తూర్పు : 5 లింకుల వెడల్పు ఉమ్మడి దారి, పడమర : వాడపల్లి సుబ్బారావు & ఇతరులకు చెందిన స్థలం.
ఆస్తి నెం.3 : పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు సబ్ రిజిస్ట్రార్, ఆకివీడు మండలం, ఎస్ఆర్ఓ, ఆకివీడు గ్రామం & మేజర్ పంచాయితీ వద్ద గల సమీప డోర్ నెం.18-38, ఆర్.ఎస్ నెం.291/2 నందు 230 చ॥గ॥లు విస్తీర్ణం లోని ఖాళీ స్థలం రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1079/2013, తేది.04.04.2013 ప్రకారం శ్రీ ఇంటి వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : వెంకట స్వామి గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : గండికోట వెంకన్న, ఇ. వెంకటేశ్వర్లు, ఇ.పెద్దులు & ఇతరులకు చెందిన స్థలం, దక్షిణం : కట్టా సత్యనారాయణ గారి స్థలం, తూర్పు : 5 లింకుల వెడల్పు ఉమ్మడి దారి, పడమర : వాడపల్లి బాబూరావు & ఇతరులకు చెందిన స్థలం.
తేది : 29.07.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత చిరునామా: మెస్సర్స్ ఎస్.ఆర్. ఫిష్ అక్వా ఫీడ్స్ & సీడ్స్, ప్రొప్రయిటర్: శ్రీ సైదు రంగబాబు, తండ్రి : జగదీశ్వరరావు, డి.నెం.7ఎ-8-33, కొత్త రోడ్డు, తూర్పు వీధి, ఏలూరు - 534001. వేరొక చిరునామా : శ్రీ సైదు రంగబాబు, తండ్రి : జగదీశ్వరరావు, డి.నెం.7బి-4-6, సనాతన గోపాల రైస్ మిల్ ఎదురుగా, తూర్పు వీధి, ఏలూరు - 534001. 2వ చిరునామా: శ్రీ సైదు రంగబాబు, తండ్రి : జగదీశ్వరరావు, ఫ్లాట్ నెం.507, శ్రీ సాయి విజయకృష్ణ ఎన్‌క్లేవ్, న్యూ బాలాజీ నగర్, తంగెళ్ళమూడి, ఏలూరు. హామీదారు : శ్రీమతి ముంగర సుశీల, భర్త : సన్యాసిరావు, డోర్ నెం.3-119, సత్రగుల్లపాడు, భుజబలపట్నం, కృష్ణాజిల్లా.,
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 03-07-2021న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 19-06-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.42,57,335/- (అక్షరాల నలభై రెండు లక్షల యాభై ఏడు వేల మూడు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.20.06.2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.18.09.2021న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.24-09-2021న (సాక్షి : పశ్చిమ గోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు హన్స్ ఇండియా : విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తేది.03-07-2021 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.
స్థిరాస్తి వివరములు
ఆస్తి నెం.1: ఏలూరు జిల్లా, ఏలూరు, వెంకటాపురం గ్రామం & పంచాయితీ, పంచాయితీ ఆఫీస్ దగ్గర, కనకదుర్గ గుడి ఎదురుగా, ఆర్.ఎస్.నెం.873/1 & 873/2, ప్లాట్ నెం.9 లోని 704.6 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 46 చ॥గ॥ల అవిభక్త్యాపు వాటాలోని "లక్ష్మీ శ్రీనివాస టవర్స్" లోని 4వ అంతస్తు నందు 1070 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాతో సహా)తో, డోర్ నెం.8-126తో గల నివాస ఫ్లాట్ నెం.403 యావత్తు ఆస్తి శ్రీమతి ముంగర సుశీల, భర్త: సన్యాసిరావు గారికి చెందినది. (రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.635/2014, తేది.27.01.2014 ప్రకారం) స్థలమునకు హద్దులు: తూర్పు : షేక్ ముజుబూర్ రెహ్మాన్ గారి స్థలం ఆస్తి, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం.10 లోని స్థలం ఆస్తి. ఉత్తరం : ఉమ్మడి స్థలం. ఫ్లాట్ హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి వరండా, మెట్లు మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.
ఆస్తి నెం.2: ఏలూరు జిల్లా, ఏలూరు, తంగెళ్ళమూడి గ్రామం & పంచాయితీ వద్ద ఆర్.ఎస్.నెం.65/3ఎ, ప్లాట్ నెం.24,25,26,27 లోని 1244.44 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 28.28 చ॥గ॥ల అవిభాజ్యపు వాటాతో ఉన్న 1120 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాతో సహా) స్టిల్ట్ + గ్రౌండ్ + 4 అప్పర్ ఫ్లోర్స్‌తో గల "పావని హోమ్ ఇన్ డీలక్స్" 4వ అంతస్తు నందు గల నివాస ఫ్లాట్ నెం.ఫోర్త్-7 యావత్తు ఆస్తి శ్రీ సైదు రంగబాబు, తండ్రి : జగదీశ్వరరావు గారికి చెందినది. (రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.7500/2013, తేది.31.10.2013 ప్రకారం) స్థలమునకు హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం.31,32,33 & 34లోని స్థలం, పడమర : 33 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం.23 లోని స్థలం ఆస్తి, ఉత్తరం: ఫ్లాట్ నెం.28 లోని స్థలం మరియు 29 భాగం. ఫ్లాట్ హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర : వరండా, దక్షిణం : డక్ట్ & లిఫ్ట్, ఉత్తరం : డక్ట్.
తేది: 30-05-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వార్త

కొట్టినప్పుడు వినిపించే ధ్వనిని బట్టి ఆ పాత్ర గట్టిదా, ఒట్టిదా అనే సంగతి తెలిసిపోయినట్లే మనుషులు బుద్ధిమంతులా, మూర్ఖులా అనే విషయం వారి ఉపన్యాసం ద్వారా తెలిసిపోతుంది.

-డెమోస్త నీస్

# ప్రకృతితో చెలగాటమా?

భరత భూమికైనా, విశ్వక్షేత్రానికైనా ప్రకృతి బీభత్సాలు ఉత్పాతాలు కొత్తేమీకాదు. కానీ శరపరంపరగా ఒకదాని వెంట ఒకటి తరుముకొస్తున్నట్లు ఉరుములు మెరుపులతో ఉత్పాతాలు మీదకొచ్చి పడ్తుంటే బాధపడని వారుండరు. యేటా ప్రకృతి బీభత్సాలు జన సందోహాన్ని అతలాకుతలం చేయడం, ప్రభుత్వాలు ఆదుకోవడం సర్వసాధారణంగా జరిగేదే. చడీ చప్పుడు లేకుండా, ఎలాంటి సంకేతాలు అందకుండా అమాంతం ముందుకొచ్చే ఆకస్మిక వరదలు మరీ ప్రమాదం. కార్చిచ్చులూ అంతే ప్రమాదం. ఉత్తరాఖండ్‌పై మంగళవారం విరుచుకుపడిన భారీ వరదలతో ఉత్తరకాశీ అల్లకల్లోలమైంది. గంగోత్రికి వెళ్లే మార్గంలో ఉన్న 'ధరాలీ' గ్రామం తుడిచిపెట్టుకుపోయింది. కుంభవృష్టికి తోడు మంచు పర్వతాల గ్రేషియర్లు వేడెక్కి కరిగిపోగా పెద్దఎత్తున బయటపడే నీటి ప్రతాపంతో దాదాపు పరిసర ప్రాంతాలన్నీ జలదిగ్బంధంలో చిక్కుకుంటాయి. అక్కడి నైసర్గిక స్వరూపం, వాతావరణ పరిస్థితులు ఇందుకు కారణం. మృతుల సంఖ్య ఐదుగురే అయినా వందలాది మంది వరదల్లో చిక్కుకున్నారు. ఉత్తరాఖండ్ అనగానే వరదలకు ప్రసిద్ధి. వర్షాకాలం, గ్రేషియర్‌ల కరుగుదల, పర్వత ప్రాంతాల్లో అనియంత్రిత అభివృద్ధే భారీ వరదలకు కారణం. ప్రస్తుతం ఎదుర్కొంటున్న భారీ వరదల విషయంలో ముందస్తు హెచ్చరికలు లేవు. పర్యావరణ పరిరక్షణకు తీసుకునే చర్యలేమీ కనపడవు. ఎగువ ప్రాంతాల నుంచి ఒక్కసారిగా ముంచెత్తిన కారణంగా అధికార్లు చేతులెత్తేసారు. ఉత్తరాఖండ్ యేటా ఇలాంటి ప్రకృతి విలయాలను ఎన్నో చూసినా ఈసారి అతిపెద్ద ఉత్పాతాన్నే ఎదుర్కొంది. దేశవ్యాప్తంగా ఇటీవల వచ్చిన సునామీ సంకేతాలు భూకంపాలు, తాజాగా భారీ వర్షాలు, వరదలతో ఆయా ప్రాంతాలు ఇప్పట్లో తేరుకునే పరిస్థితి లేదు. ఉత్తరాఖండ్ విలయంతో 'ధరాలీ' నగరం దాదాపు కనుమరుగైనట్లుగానే ఉంది. శిధిలాల కింద మరికొన్ని ప్రాణాలు కొట్టుమిట్టాడుతున్నాయి. ఖీర్ గంగానది పరివాహక ప్రాంతంలో మంగళవారం ఉదయం మేఘ విస్ఫోటంతో అమాంతం వరదొచ్చి పడింది. బోలెడంత బురదనూ మోసుకొచ్చింది. వరద ఉధృతికి 3,4 అంతస్థుల భవనాలు కుప్పకూలాయి. దాదాపు పాతిక హోటళ్లు కుప్పకూలి, వాటి సామాగ్రి వరదల్లో కొట్టుకుపోయింది. వరదల్లో గల్లంతైన వారి సమాచారం తెలియడం లేదు. వారి ఆవేదన తెలుసుకుని సహకరించే పరిస్థితులు కరువయ్యాయి. హెలికాప్టర్‌ల మీద వెళ్లి ఆహార పదార్థాలు, ప్యాకెట్లు అందించే ఏర్పాటు చేసేందుకు వాతావరణం సహకరించలేనందున సహాయ కార్యక్రమాలు ముందుకు సాగలేదు. కుండపోత వర్షాలతో కొండచరియలు విరిగి పడడంతో 163 రోడ్లు దారులు మూసుకుపోయాయి. దాంతో ఇరుగుపొరుగు రాష్ట్రాలకు వెళ్లే వాహనాలు ఇబ్బందికి గురయ్యాయి. విపత్తులు సంభవించినప్పుడు ఆందోళన పడేవారిని రక్షించడానికి విపత్తుల సంస్థలున్నా, నష్టపరిహారమో, ఆర్థిక సహాయమో అందించగానే ప్రభుత్వ బాధ్యత తీరిపోదు. ప్రకృతి బీభత్సాలను తట్టుకునే స్థాయిలో ఆలోచించాలి. అలాంటి నిర్మాణాలను చేపట్టాలి. అంత తప్ప ఉపద్రవాల నేపథ్యంలో ఊరించే మాటలు చెప్పి ఆనక ఆర్థికభారం సాకుతో మడమ తిప్పటం ఏ మాత్రం మంచిది కాదు. గత యేడాది జూలై 2024లో కేరళ రాష్ట్రం వయనాడ్‌లోనూ ఇలాంటి విలయమే సంభవించింది. కొండచరియలు విరిగిపడ్డాయి. ఎన్నో ప్రాణాలను కబళించింది. 600మందికిపైగా ప్రాణాలు హరించుకుపోయాయి. 2013లో ఉత్తరాఖండ్ వరదలకు భయంకర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వచ్చింది. కేదారనాథ్‌ఆలయ సమీపంలోని గ్లేషియర్ సరస్సు ఒక్కసారిగా కూలిపోవడం వల్ల పెద్ద ఎత్తున వరద తాకిడి ఆ ప్రాంతాన్ని ముంచేసింది. 5,700 మందిని పొట్టన పెట్టుకుంది. ఇంకా ఎంతో మంది ఆచూకీ తెలియలేదు. ప్రకృతి బీభత్సాలను ఆపలేం. ప్రాంతమేదైనా భూమ్యాకాశాల మధ్య ఏర్పడే వాతావరణ అలజడులను పరిగణనలోకి తీసుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోగలిగితేనే అధిక ప్రాణనష్టాన్ని నివారించవచ్చు. సరిగ్గా 20రోజుల నాడు రష్యా కకుమ్ చాట్కాలో పెద్దఎత్తున రెక్టర్ స్కేలుపై 8.8 శక్తివంతమైన భూకంపం జరిగింది. జపాన్, హవాయి, రష్యా దేశాలకు సునామీ హెచ్చరికలు వచ్చాయి. వీటి అలలకు ఆయా ప్రాంతాల ఇల్లు నేలమట్టమయ్యాయి. వీటి పునర్నిర్మాణం విషయంలో ప్రభుత్వాలు వంతులుపోతున్నాయని ఆ ప్రాంత సామాజిక వాతావరణ పర్యావరణ విశ్లేషకులు చెప్తున్నారు. ముందు జాగ్రత్త చర్యగా కొన్ని విషయాల్లో జాగ్రత్తలు పడితేనే రాబోయే రోజుల్లో ధన, ప్రాణ నష్టం జరుగకుండా కాపాడుకోవచ్చును. వయానాడ్ ప్రళయం నేర్పిన అనుభవాలు కానీ ఉత్తరాఖండ్ విలయాల నుండి విపత్తు దళాలు, అధికార్లు నేర్చుకున్న అనుభవాలు కానీ ముమ్మందు ప్రమాదాలు తప్పించుకోవడానికి ఉపకరిస్తా యి. వాటిని ఆసరాగా ఆధునిక రక్షణ వ్యవస్థను ఏర్పా టు చేసుకోవాలి. వచ్చినప్పుడు చూద్దాంలే అన్న ధోరణి ఎవరికీ మంచిది కాదు. కాలయాపన జరిగిన ప్రతిచోట మానవ తప్పిదాన్నే తప్పుపట్టాల్సి ఉంటుంది. అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ముందుగానే ఆధునిక భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరముంది. అంతే కాదు 2075నాటికి దక్షిణాది రాష్ట్రాలు, మరికొన్ని ఉత్పా తాలను విలయాలను చూస్తాయని వాటిని తట్టుకోలేకపో వచ్చునని కొందరు శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఏమైనా కానీ ప్రత్యేక విపత్తు దళాలను ఏర్పాటు చేసుకోవడం మంచిది. ఆధునిక విధానాల్లో 'రిస్క్యూ' ఆపరేషన్లు నిర్వహించి ప్రజల్ని కాపాడే బాధ్యత తీసుకోవాలి.

ఒక పని అంటే గానీ, లేదా దాని వల్ల కలిగే ఫలితాలంటే గానీ భయపడి, ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం.



మహాత్మా గాంధీ

భగవద్భక్తి పుస్తకాలు చదవడం వల్ల రాదు. అందులో చెప్పబడినట్టి ధర్మాలు ఆచరిస్తేనే సార్థకత.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



## కార్టూన్‌లతోనే సినిమాలు బావున్నాయి

ఆస్తులు అమ్మి, వస్తువులు తాకట్టు పెట్టి ఒక భక్తికి సంకేతంగా నిష్ఠతో, మన ధర్మం గొప్పతనాన్ని అద్భుతంగా మలచిన ఇతివృత్త సంచలనమే ఈ మహావతార్ నరసింహ చిత్రం. ఆమధ్య ఇలాంటి చిత్రమే హనుమాన్. నిజంగా పెద్ద పెద్ద డైరెక్టర్లు తియ్యలేని విధంగా ఈ యువ డైరెక్టర్ అశ్విని కుమార్ అద్వితీయంగా మలిచాడు. కొన్ని కొన్ని చిత్రీకరణలు చాలా బావున్నాయి. భూదేవి ఆవిర్భావం, నృసింహ స్వామి యుద్ధం, ముద్దులొలుకు ప్రహల్లాదుని భక్తి, పాటలు, ఒక విభాగం ఏమిటి అన్ని విభాగాలలో ఫస్టు ప్రైజ్ కొట్టేసింది. ఇది సకుటుంబంగా మన వళ్లతో కూడా చూసే చిత్రం అనడంలో సందేహం లేదు. హీరోలతో కాకుండా ఈలా కార్టూన్‌లతోనే బావున్నాయి అనిపించిందనుటలో సందేహము లేదు.

- గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## దొంగకంపెనీల పేరుతో మోసం

దొంగ కంపెనీ పేర్లతో హెచ్‌వన్‌బి వీసాలు, అనేక లక్షలు తీసుకుని అక్కడ ఎమ్ఎస్‌లు చేయించి చివరికి జాబ్ దగ్గర వచ్చేసరికి చేతులుఎత్తి జారిపోయే జనాలు. మొన్న టార్గెట్ అనే అమెరికన్ మాల్‌లో పద్నానాలుగు వందల సరుకు దొంగిలించి పట్టుబడి బేడీలు రుచి చూసిన మహాతల్లులూ, డాక్టర్ అయినా డ్రగ్ మాదిరి మందులిస్తూ దొరికి కటకటాలు లెక్కపెట్ట పోయే మహానుభావుల్లు అమెరికాలో తయారౌతుంటే "మీరు మాకొద్దు.. మీ దేశానికి పోండి" అని పంపించారు. ఇవే ఇలాగే కొనసాగితే అందర్నీ షిప్పుల్లో పంపడం తథ్యం.

- ఎం.రంగరాజు, నల్గొండ

## ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో 2021లో అప్పటి ప్రభుత్వం సుమారు మూడు కోట్ల రూపాయల నిధులతో మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. గతంలో శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభమైనప్పటికీ, మధ్యలోనే ఆగిపోవడంతో మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయినిరుపయోగంగా మారింది. ఈప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది.

- కామిడి సతీష్ రెడ్డి, జమ్మికుంట

## పిఎం కిసాన్ కార్యక్రమాలను పటిష్టం చేయాలి

పీఎం కిసాన్ లాంటి కార్యక్రమాలను మరింత పటిష్టంగా అమలు చేయడం అవసరం. మరింత సహాయత రైతన్నలకు అవసరం. ఇంకా చెప్పాలి అంటే పీఎం కిసాన్ లాంటి కార్యక్రమను మరింత విస్తృతం చేయాలి. అందులోని సాంకేతిక సమస్యలను తొలగించి మరింత మందికి సహాయం చేయాలి. ఇక దానితో పాటు పీఎం గోకుల్‌మిషన్‌ను మరింత ప్రోత్సాహకాలు అందించి మరింత పాడిని పెంచాలి. ఇవి చేయడంతో ప్రాథమిక రంగం అందులో వ్యవసాయ రంగం ఎక్కువ వృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ప్రాథమిక రంగ అభివృద్దే దేశ ప్రగతికి సోపానంగా నిలువనుంది.

-భారత అవినాష్, జనగామ

## చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టాలి

సమాజంలో చిన్నారులు భవిష్యత్తు పౌరులు మాత్రమే కాదు, నేటి బాధ్యతగా కూడా భావించాలి. కానీ ఇటీవల చిన్నారులపై లైంగిక దాడుల సంఖ్య ప్రమాదకరంగా పెరుగుతోంది. యునిసెఫ్ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 53శాతం బాలికలు లైంగిక వేధింపులకు గురవుతుండగా, వాటిలో 90శాతం దాడులు కుటుంబసభ్యులు లేదా పరిచయస్తులచే జరుగుతుండటం మన మానవత్వాన్ని కలవరపెడుతోంది. ఇలాంటి దాడులు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తున్నాయి. బాధితులు భయంతో మౌనంగాఉంటూ జీవితాంతం ఆ గాయాలతోనే బతకాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. అంతేకాదు, మత్తు పదార్థాలు, అసభ్య వీడియోలు, సోషల్ మీడియా వల్లనూ బాలబాలికలు ప్రమాదంలో పడుతున్నారు. పోక్సో చట్టం వంటి చట్టాలున్నా, అమలు లోపం వల్ల నేరగాళ్లకు శిక్షలు పడటం అరుదుగా మారింది. న్యాయ వ్యవస్థ వేగంగా స్పందించాలి. సమస్య పరిష్కారానికి కొన్ని కీలక చర్యలు అవసరం.

-సి. హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## తెలంగాణకు నీళ్ల శాతం పెంచాలి

గోదావరి బనకచర్ల వివాదం ముదిరి పాకాన పడుతోంది. ఈ బేసిన్‌ల గురించి రైతులు కూడా తెలుసుకుంటున్నారు. చైతన్యవంతులు అవుతున్నారు. అది తెలంగాణ ఉద్యమం ద్వారా వారికి వచ్చిన చైతన్యం ఎందుకంటే ఉద్యమ నినాదమే నీళ్లు, నిధులు, నియామకాలు కావున ఈ నీళ్ల తెలంగాణకే ప్రాణావసరం. తెలంగాణలో గోదావరి 79 శాతం కృష్ణ 68 శాతం పారుతుంది. పారకం ఆధారంగా నీళ్లు ఇచ్చిన తెలంగాణలో గోదావరిలో నీటి వాటా ఎక్కువగా దక్కాలి.

-కె.రామకృష్ణ, హైదరాబాద్

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'చితి'కిపోతున్న చేనేతలకు దిక్కెవరు?

*తెలంగాణలో చేనేత ఉత్పత్తి వెయ్యి కోట్లు ఉంటుంది. ఐదు శాతం జీఎస్టీ భరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై కేవలం 50కోట్ల వరకు భారం పడుతుంది. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని ఈ ప్రభుత్వం నిలబెట్టుకోదా? చేనేత పద్మశాలి వివిధ కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తామన్న ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎందుకు చేయడంలేదు. రాష్ట్ర శాసనసభలో 2024-25లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో 187కోట్లు మాత్రమే ఇందులో ఉద్యోగుల జీతభత్యాలు, కార్యాలయాల ఖర్చులు పోను మిగిలేది అంతంత మాత్రమే! ఇలా అయితే చేనేతరంగం ఎలా అభివృద్ధి చెందుతుంది? లిక్కర్ పాలసీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం చేనేత రంగానికి ప్రత్యేకపాలసీ, చేనేత సంక్షేమ నిధి, చేనేతకు సం॥36 వేల పెట్టుబడి సహాయం అందించాలి.*



డా॥ చిక్కా దేవదాసు

పడుగు, పేకల బతుకులు విచ్ఛిన్నమై విలవిల్లాడుతున్నాయి. పట్టించుకునేవారి కోసం ఎదురుచూస్తున్నాయి. విదేశీ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ వస్త్రధారణను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ప్రభుత్వాలు జాతీయచేనేత దినోత్సవాలను జరుపుతున్న వేళ చేనేతల ఆక్రందనలను గుర్తించి చేనేతల బతుకులను బాగు చేయాల్సిన అవశ్యకత ఉంది. వ్యవసాయ రంగం తర్వాత లక్షలాది ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా చేనేత రంగం దేశంలో 30 లక్షల చేనేత మగ్గాలపై దాదాపు కోటిమంది చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఉంది. ఎలాంటి విద్యుత్ వినియోగం లేకుండా మానవ శ్రమ సృజనాత్మక ఆలోచనతో మనిషి తన చేతుల ద్వారానే పనిచేస్తూ వస్త్రాని తయారు చేస్తారు. పత్తి ద్వారా నూలు వడికి సహజ రంగుల అద్దకంతో పూర్తిస్థాయి ప్రకృతి సహజ సిద్ధమైన సృజనాత్మకత పెట్టుబడిగా చేనేత కార్మికులు తమ సున్నితమైన చేతులతో వేలాది దారాలను క్రమపద్ధతిలో పేర్చి వస్త్రాన్ని తయారు చేస్తారు. చేనేతరంగం కేవలం వస్త్రాల తయారీకి కాకుండా పర్యావరణాన్ని రక్షించ దానికి చేనేత కార్మికుడు ఎంతగానో దోహదపడతాడు. చేనేత కార్మికులను పర్యావరణవేత్తలుగా గౌరవించాల్సిన సమయం ఆసన్నమైంది. చేనేత వస్త్రాల తయారీలో సహజ నూలు ఉపయోగించటం వలన సింథటిక్ బట్టల తయారీలో ఉపయోగించే హానికరమైన రసాయనాలు చేనేత వస్త్రాలకు అవసరం ఉండదు. తద్వారా పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది. చేనేత వస్త్రాలు నేలలో సులభంగా కలిసిపోతాయి. దేశ వస్త్ర ఉత్పత్తులలో తెలంగాణ చేనేత వస్త్రోత్పత్తులకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. రంగుల అద్దకం, ప్రింటింగ్, డిజైన్లు మొదలైన నైపుణ్యతతో ఆధునిక మార్కెట్లో సైతం పోటీ పడుతున్నా రు. తెలంగాణ చేనేత కార్మికులు తరతరాల వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని ప్రజల అవసరాలు, అభిరుచులకు అనుగుణంగా వస్త్రోత్పత్తులు చేస్తూ తమ నైపుణ్యాన్ని ద్విగుణీకృతం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాకతీయుల పరిపాలనతోపాటు అనేక సంస్థానాల మూలంగా చేనేత వస్త్రోత్పత్తులకు చేనేత కళకు మంచి ప్రోత్సాహం లభించింది. ఆ తరువాత నిజాం పరిపాలన చేనేత వస్త్రాల ఉత్పత్తులలో అనేక మార్పులు తెచ్చి అరబ్ దేశాలకు ఎగుమతి చేయడానికి తేలియా రుమాళ్లను ప్రోత్సహించింది. నూలు సరఫరా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయబడ్డాయి. అగ్గిపెట్టెలో ఇమిడే ఆరు గజాల చీర అతి సున్నితంగా వస్త్రం తయారు చేయగల నైపుణ్యం, ఎటువంటి చిత్రాన్నైనా చూసి దానిని వస్త్రంపై నేయటం తెలంగాణ చేనేత నేతగాళ్ల సొం తం. తెలంగాణ రాష్ట్రంలో చేనేతన్నల జీవితాలు అత్యంత దుర్భరంగా, దయనీయంగా మారిపోయాయి. నేడు చేనేత రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. చేనేత మగ్గాన్ని నమ్ముకొని బతుకులీడుస్తున్న నేతన్నలు పని లేక పస్తులుంటూ, ఆకలిచావులు ఆత్మహ త్యలకు గురిఅవుతూ తరతరాల నుంచినమ్ముకున్న చేనేతమగ్గం నేతన్నల పాలిట ఉరిగా మారింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాక చేనేత రంగం చేనేతన్నల కుటుంబాల జీవితాలలో వెలుగులు నిండుతాయని, ప్రభుత్వం ద్వారా అభివృద్ధి చెందుతామని కోటి ఆశలతో చేనేత కార్మికులు ఎదురుచూశారు. కానీ ఆ విధంగా జరగకపోగా వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. పాలకుల అలసత్వం, అవినీతి, వివక్షతో పూర్తిగా చేనేత రంగాన్ని సమస్యల సుడిగుండంలో నెట్టివేయబడినది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తమ ఇమేజ్ గొప్పతనం పెంచుకోవడానికే ఉపయోగించుకున్నది తప్పితే చేనేతరంగా నికి చేసింది ఏమీలేదు. తెలంగాణ రాష్ట్రంలో చేనేతరంగం ప్రస్తుతం కొనఊపిరిలో ఉంది.



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే చేనేత రంగం చేనేత కార్మికుల బతుకులలో వెలుగులు నిండుతాయి అనుకుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి చేనేత కార్మికులపై చిత్తశుద్ధి ఉంటే చేనేతను జౌళిశాఖ నుండి విడదీసి చేనేతకువెంటనే ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి రెండువేల కోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టి విడుదలచేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20నెలలు గడుస్తున్నా నేతన్నల ఉపాధి కల్పన కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలోనే ఆర్థిక ఇబ్బందులతో పాటు ఉపాధి లేకపోవడం వలన దాదాపు 36 మంది చేనేత కార్మికులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఇప్పటివరకు బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందజేయలేదు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు తక్షణమే పది లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 36 నెలలు ఉన్న 'చేనేతకు చేయూత పొదుపు' పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెల లుగా నిలిపివేసి నేడు 24 నెలలకు కుదించి కొత్తగా 'థ్రిఫ్ట్ పథకం' ప్రవేశపెట్టినట్లు ప్రకటించడం, గత ప్రభుత్వహయాంలో ఉన్న 'నేతన్న బీమా' పథకాన్ని 'నేతన్న భద్రత' పథకంలో వయో పరిమితి పొడిగించిందే తప్ప చేసింది ఏమీలేదు. పథకం పేరు మారిందంతే. గత బిఆర్ఎస్ ప్రభుత్వం యారన్ (నూలు) సబ్సిడీ పథకంలో ఉన్నలోపాల కారణంగా నగదు బదిలీ ద్వారా నేతకార్మికులకు 2000 రూపాయలు, అనుబంధ కార్మికుడికి 500రూపాయల చొప్పున గత ప్రభుత్వం 2024 అక్టోబర్, నవంబర్ నెలలు ఇచ్చింది. కానిఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2024 డిసెంబర్ నుండి 2025 డిసెంబర్ వరకు సంవత్సర కాలం నుండి నూలు నగదు పథకాన్ని నిలిపివేసింది. ఇప్పుడు కొత్తగా చేనేత కార్మికుడికి 18 వేల రూపాయలు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హాస్యాస్పదంగా ఉంది. గతంలో సంవత్సరా నికి రూ.24 వేలు వచ్చే పథకాన్ని రూ.18 వేలకు తగ్గించి కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికులను మరోమారు మోసం చేసింది. అయినా ఈపథకం ఇప్పటివరకు అమలు కాలేదు. ప్రభుత్వం ప్రకటించిన 'చేనేత అభయ హస్తం' పథకాలు కొత్తవి కావు. గతంలో ఉన్న పథకాల పేరు మార్చి కోతలు విధించి పాత సీసాలో కొత్త సారా అన్న చందాన గొప్పలు చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను, అధికారంలోనికి వచ్చిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ చేనేత రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న నేతన్నలకు ఉపాధి కల్పన కోసం మహిళా స్వయంసహాయక గ్రూపులో ఉన్న మహిళలకు సంవత్సరానికి రెండు చీరలు చొప్పున ఇస్తామని వాటిని తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్పత్తి చేయించి కార్మికులకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇంతకాలం గడిచినా ఎందుకు ఆ పథకాన్ని అమలుచేయలేదు. చేనేత కార్మికులపై ఉన్న రూ.33 కోట్లు రుణాలను మాఫీచేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి సంవత్సర కాలం గడిచినా రుణాలు మాఫీ చేయలేదు? చేనేత కార్మికులకు లక్షరూపాయల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలి. 12సంవత్సరాలు గడిచిపోతున్నా ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు టెస్కోకు ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను ఏర్పాటు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు ఎన్నికలు నిర్వ హించి పాలకమండళ్ళను ఏర్పాటు చేయడం లేదు? భారత్ జోడోయాత్రలో భాగంగా రాహుల్ గాంధీ జడ్చర్ల బహిరంగ సభలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రాగానే చేనేత కార్మికులపై, ఉత్పత్తులపై పడే జీఎస్టీని ప్రభుత్వమే భరిస్తుందనిచెప్పిన ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి ఎందుకు విస్మరించారో. తెలంగాణలో చేనేతఉత్పత్తి వెయ్యి కోట్లు ఉంటుంది. ఐదుశాతం జీఎస్టీ భరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై కేవలం 50కోట్ల వరకు భారం పడుతుంది. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని ఈ ప్రభుత్వం నిలబెట్టుకోదా? చేనేత పద్మశాలి వివిధ కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తామన్న ముఖ్యమంత్రి ఇప్పటివరకు ఎందుకు చేయడంలేదు. రాష్ట్ర శాసనసభలో 2024-25లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో 187 కోట్లు మాత్రమే ఇందులో ఉద్యోగుల జీతభత్యాలు, కార్యాలయాల ఖర్చులు పోను మిగిలేది అంతంత మాత్రమే! ఇలా అయితే చేనేతరంగం ఎలా అభివృద్ధి చెందుతుంది? లిక్కర్కు పాలసీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం చేనేత రంగానికి ప్రత్యేకపాలసీ ఏర్పాటుచేయాలి. ప్రభుత్వం మనదేశంలో మాత్రం చేనేతను ప్రోత్సహించడంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది. దేశవిదేశాల్లో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపే అవకాశాన్ని ఇచ్చేందుకు ప్రభుత్వామే ముందుకు రావాలి. చేనేతల అభివృద్ధికి నడుం కట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ●

# మానసిక వికలాంగులకు రాయితీలు కల్పించాలి


ఆళవందార్ వేణు మాధవ్

భారత పార్లమెంట్ ద్వారా ప్రజల హక్కులను కాపాడటానికి చట్టాలు రూపొందించబడినవి. వీటిలో కార్మికులు స్త్రీలు, బాలలు, వృద్ధులకు ప్రత్యేక హక్కులు కల్పించబడినవి. వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం సమాన హక్కులు, సమాన అవకాశాలు, గౌరవం, వివక్షత నిరోధించడానికి "వికలాంగుల హక్కుల చట్టం2016ను పార్లమెంట్ ఆమోదించింది. ఈచట్టం ప్రకారం అంధత్వం, దృష్టి లోపం, కుష్ఠు, వినికిడి లోపం, చలనం లేని వైకల్యం, మానసిక వైకల్యం, మానసిక అనారోగ్యం లాంటి లోపాలు గుర్తించబడినవి. ఈ లాంటి లోపాలున్న వ్యక్తులకు ప్రభుత్వాలు, ప్రభుత్వ సంస్థలు వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు కల్పించే బాధ్యత కలదు. 2014 సంవత్సర ఒక నివేదిక ప్రకారం తెలంగాణ మొత్తం రాష్ట్ర జనాభాలో 12.2శాతం వికలాంగుల సంఖ్య ఉందని ఒక అంచనా. వికలాంగులు మానసికంగా కృంగి పోకుండా వారి మనో వికాసం కొరకు, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పునరావాసం కొరకు పింఛన్, ఇతరులపై ఆధారపడకుండా ఉన్నత విద్యలో రిజర్వేషన్లు, రైలు, బస్సులలో ప్రత్యేక రాయితీలు, బ్యాంక్, పోస్ట్ ఆఫీసులలో ప్రత్యేక క్యూలైన్ వసతి కల్పించింది. వికలాంగులు అనగానే ప్రజల మనస్సులో తళుక్కున మెరిసేవారు అంధులు, బధిరులు మాత్రమే. పుట్టుకతో కొంతమంది మానసికంగా శారీరక ఎదుగుదల లేని చాలామంది సమాజం, కుటుంబంలో ఆదరణ లేక ఇతరులకు చెప్పుకోలేని స్థితిలో జీవిస్తున్నారు. ఇలాంటివారిని ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థలు గుర్తించి వారికి అవకాశాలు కల్పిస్తున్నాయి. మానసిక వికలాంగులలో మానసిక వైఫల్యం, మానసిక అనారోగ్యం అనే రెండు రకాలు. వీటిలో మానసిక వైఫల్యం పుట్టుకతోవచ్చేది. రెండవది వారు జీవించే స్థితిలో ఉంది. నేడు ఎక్కువగా మానసిక అనారోగ్యంతో బాధ పడుతున్నారు. చదువుల కొరకు తల్లితండ్రులు, విద్యాసంస్థల ఒత్తిడి, ప్రేమ వైఫల్యం, నిరుద్యోగం, పేదరికం, ఐ.టి రంగాల్లో పనిభారం, మాదక ద్రవ్యాల సేవనం, రోడ్డు, రైలు ప్రమాదాల వలన కూడా మానసిక అనారోగ్యం పాలై ఎటువంటి గుర్తింపు, ఆదరణ లేక జీవచ్ఛవాలుగా జీవిస్తున్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎటువంటి సౌకర్యాలు లభించుట లేదు. రైల్వేలలో అన్ని రకాల వికలాంగులతో పాటు వారి అనుచరులకు కూడా రాయితీలు కల్పిస్తున్నారు. తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, విద్యార్థులకు వికలాంగులకు, విలేఖరులకు, బస్‌పాసులు ఇస్తూ రాయితీలు ఇస్తుంది. నగరాల్లో ఉన్న నిపుణుల వద్దకు మానసిక రోగులు చికిత్స కొరకు రావడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పార్లమెంట్ ఆమోదించిన వికలాంగుల చట్టం2016 ప్రకారం మానసిక అనారోగ్యంతో బాధ పడే వారికి రాయితీలు ఇవ్వాలి. దేశంలో అత్యున్నత పార్లమెంట్‌లో ఆమోదించిన చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖచ్చితంగా అమలు పరచాలి. కావున తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నడిపే బస్సులలో మానసిక వైకల్యం గల వారితో పాటు మానసిక అనారోగ్యంతో బాధ పడే వారికి కూడా ప్రత్యేక పాసులు, రాయితీల్చి ఆదుకోవాలి. ●

# అట్టడుగు వర్గాలకూ రిజర్వేషన్ ఫలాలు

యం.అర్జున్

చారిత్రకంగా భారతీయ సమాజం కుల వ్యవస్థ ఆధారంగా శతాబ్దాలుగా నిర్మితమై ఉంది. ఇది సామాజిక, ఆర్థిక, రాజకీయ గతిశీలతలను ప్రభావితం చేస్తున్నది. ఈ వ్యవస్థను ప్రస్తుతం ఓపెన్ కేటగిరీ (ఒసి), వెనుకబడిన కులాలు (బిసి లేదా ఒబిసి), షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) అనే వర్గాలుగా విభజించారు. బ్రిటిష్ పాలనా కాలంలో 1881 నుండి 1931 వరకు నిర్వహించిన జనగణనలు కుల ఆధారిత జనాభా వివరాల్ని సేకరించాయి. కానీ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి 2011 వరకు జరిగిన జనాభా లెక్కల్లో కులాల వివరాల్ని నమోదుచేయలేదు. కాబట్టి ఆయా సామాజిక వర్గాల వారీగా ఖచ్చితమైన జనాభా శాతాలపై స్పష్టత లేదు. స్వాతంత్ర్య అనంతరం భారత ప్రభుత్వం కుల గణనను నిలిపివేసి, పదేళ్ళకోసారి చేసే జనగణనలో ఎస్సీ, ఎస్టీ గణనపై దృష్టి సారించింది. దీని వల్ల ఒసి, ఒబిసి జనాభా డేటా లభ్యత పరిమితమైందని చెప్పవచ్చు. ఒసి, బిసిల గుర్తింపు సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ఆధారపడి ఉంటుంది. ఒసి కేటగిరి సాధారణంగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులతో పాటు రిజర్వేషన్ ప్రయోజనాలు పొందని ఇతర కులాల్ని కూడా సూచిస్తుంది. బిసి లేదా ఒబిసిలు సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులుగా రాజ్యాంగం ఆర్టికల్ 15(4) కింద నిర్వచించబడ్డాయి. కానీ, కుల వర్గీకరణలో కొంత సంక్లిష్టత నెలకొని ఉంది. కేంద్ర జాబితాలో ఒబిసిలుగా గుర్తించబడిన కొన్ని కులాలు వివిధ రాష్ట్రాలలో ఒసి, ఎస్సీ, లేదా ఎస్టీలుగా వర్గీకరించడ్డాయి. ఉదాహరణకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1970వ దశకంవరకు బిసి జాబితాలో లంబాడా సామాజిక వర్గాన్ని ఎస్టీజాబితాలో చేర్చడం జరిగింది. ఒబిసిలను ఏ, బీ, సీ, డీ, ఈ గ్రూపులుగా విభజించారు. తెలంగాణలో మున్నూరు కాపులు బిసి జాబితాలోఉంటే ఆంధ్రప్రదేశ్‌లో కాపులు ఒసి జాబితాలో ఉన్నారు. కర్ణాటకలో రెడ్లు బిసి జాబితాలో ఉంటే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఒసిలుగా ఉన్నారు. ఇలా వివిధ కులాలు కేంద్ర, రాష్ట్రాల జాబితాలు వేర్వేరుగా ఉండటం వల్ల ఒక రాష్ట్రంలో ఒసిలుగా ఉన్నవారు, మరొక రాష్ట్రంలో బిసిలు జాబితాలో ఉన్నారు. ఇక్కడే అసలు దేశంలో ఒసిలెవరు? బిసిలెవరు అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. జన్మ ద్వారా వచ్చిన కులాన్ని మార్చడం సాధ్యం కాదు కానీ, వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనకబాటు ఆధారంగా వారికి రిజర్వేషన్ కల్పించి వారి పురోభివృద్ధికి చర్యలు తీసుకోవడం అనివార్యం. అందుకే ప్రభుత్వం కుల, మత, వర్గాలకు అతీతంగా బిసి, ఎస్సీ ఎస్టీ వర్గాలతో పాటు వారి రిజర్వేషన్ ప్రయోజనాలకి భంగం కలగకుండా ఒసిల్లో ఉన్న పేదలకు కూడా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పించింది. రిజర్వేషన్ మినహాయించిన తర్వాత మిగిలిన ఓపెన్ కేటగిరీలో అన్ని సామాజిక వర్గాల వారు సమానంగా పోటీ పడే అవకాశం ఉంటుంది. ఈ అంశంపై సుప్రీం కోర్టులో వాదనలు జరిగినప్పుడు ఈ చట్టానికి అనుకూలంగా తీర్పు రావడం గమనార్హం. 1953




లో ఏర్పాటైన కాకా కలేల్కర్ కమిషన్‌దాదాపు రెండు వేలకు పైగా వెనుకబడిన కులాలను గుర్తించింది. కానీ దాని సిఫార్సులు అమలు కాలేదు. 1979లో ఏర్పాటైన మండల్ కమిషన్ దాదాపు మూడు వేల కులాలను ఒబిసిలుగా వర్గీకరించి, 27శాతం రిజర్వేషన్‌ను కేంద్రప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థలలో సిఫారసు చేసింది. 1990లో వి.పి.సింగ్ ప్రభుత్వం ఈ సిఫారసును అమలు చేసింది. ఇది దేశవ్యాప్తంగా రాజకీయ చర్చలకు కేంద్ర బిందువుగా మారింది. 1992లో ఇందిరా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు 27శాతం రిజర్వేషన్‌ను సమర్థించి, క్రీమీ లేయర్‌ను మినహాయించాలని ఆదేశించింది. తదనంతరం, ఈ రిజర్వేషన్ ప్రభుత్వ విద్య, ఉద్యోగ అవకాశాలకు విస్తరించబడింది. రిజర్వేషన్ విధానం ఒబిసిలకు విద్య, ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించింది. అయితే, రాజకీయ రిజర్వేషన్ల విషయంలో ఎస్సీ, ఎస్టీలకు ఉన్నట్లు ఒబిసిలకు చట్ట సభల్లో ప్రత్యేక కోటా లేదు. భారతీయ సమాజంలో ఎస్సీ, ఎస్టీలతో పోల్చితే కొంతవరకు సామాజికంగా, ఆర్థికంగా బిసిలు పురోభివృద్ధి సాధించినందున ఎస్సీ, ఎస్టీ వర్గాలకు దాదాపు జనాభా శాతానికి సమానంగా రిజర్వేషన్ కల్పించినప్పటికి, బిసి జనాభా దామాషా ప్రకారం వారికి రిజర్వేషన్ కల్పించి ఉండక పోవచ్చు. సమకాలీన సందర్భంలో, కుల గణన అనేది ఒక కీలక అంశంగా మారింది. ఈ సారి జరగనున్న జనగణనలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈగణన ఆయా సామాజిక వర్గాల జనాభా, ఆర్థిక స్థితిగతులపై స్పష్టతనిచ్చే అవకాశం ఉంటుంది. ఆయా సామాజిక వర్గాలకి పూర్తిస్థాయిలో రిజర్వేషన్ ఫలాలు అందాలంటే క్రీమీ లేయర్ని పకడ్బందీగా అమలు చేయాల్సి ఉంటుంది. ఆర్థికంగా స్థిరపడిన సామాజిక వర్గాలు తరతరాలుగా రిజర్వేషన్ ప్రయోజనాలను పొందడం వల్ల, నిజంగా వెనుకబడిన సమూహాలకు అవకాశాలు తగ్గుతున్నాయనే విమర్శలు కూడా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం క్రీమీ లేయర్ ఆదాయ పరిమితిని సమీక్షించడంద్వారా రిజర్వేషన్ ఫలాల్ని అట్టడుగు వర్గాలకు అందించే ప్రయత్నం చేయవచ్చు. రాష్ట్రాలకు ఒబిసి జాబితాలను నిర్వహించే అధికారం 2021లో 105వ రాజ్యాంగ సవరణ ద్వారా పునరుద్ధరించబడింది, కానీ రాజ్యాంగం ప్రకారం జనగణన చేసే అధికారం కేంద్ర ప్రభుత్వం వద్దనే ఉంది. ఒసి, బిసిల గుర్తింపు భారతీయ సమాజంలో సామాజిక న్యాయం, అవకాశాల కల్పనలో కీలకమైన అంశం. వివిధ రాష్ట్రాలలో కుల వర్గీకరణల సంక్లిష్టత, ఓటు బ్యాంకు రాజకీయాలు, క్రీమీ లేయర్ వంటి సవాళ్లు సామాజిక న్యాయ సాధనలో అడ్డంకులుగా ఉన్నాయి. వచ్చే జనగణన ఫలితాలు ఈ సవాళ్లను అధిగమించి, సమానత్వం, సామాజిక న్యాయ సాధనకు దోహదపడాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారుతున్నాయి. ఈ రోజుల్లో కూడా దేశవ్యాప్తంగా ఒసి వర్గంలో కొన్ని కులాలు, బిసిహోదాను, బిసి వర్గంలో ఉన్నకులాలు ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గంలో చేర్చమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీద ఒత్తిడి చేస్తున్న సంఘటనలు నిత్యకృత్యమయ్యాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 78 ఏండ్లు అయినా అట్టడుగు ప్రజలకు ఇంకా పూర్తిస్థాయిలో రిజర్వేషన్ ఫలాలు అందట్లేదు అంటే చట్టాలను పున సమీక్షించుకోవడం కన్నా ముందు క్షేత్రస్థాయిలో వాటి అమలు తీరుపైన ప్రభుత్వాలు, పౌర సమాజం దృష్టి సారించాలి. ●

# పిల్లల్ని కనండి..రూ.44వేలు పట్టుకోండి!



## చైనాలో యువ దంపతులకు జిన్‌పింగ్ సర్కార్ ఆఫర్

**బీజింగ్, ఆగస్టు 6:** ఒకప్పుడు ఒక బిడ్డకంటే ఎక్కువ ఉంటే 12 లక్షల రూపాయలు జరిమానాలు చెల్లించే చైనా పౌరులు ఇపుడు పిల్లల్ని కనాలని సంతానం పెంచుకోవాలంటూ ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తోంది. గతంలో చైనా ప్రభుత్వం ఇంటికి ఒకే బిడ్డ ఉండాలంటూ హుకం జారీచేయడంతో ఎవ్వరూ ముందుకు రాలేదు. దీనివల్ల చైనాలో వృద్ధ జనాభా పెరుగుతోంది. వారి సంక్షేమభారం కూడా ప్రభుత్వం పైనే ఉంది. ఇందుకోసం శ్రామికశక్తిని అనివార్యంగా పెంచేందుకు చైనా ఇపుడు యువ జనాభాను ఎక్కువ కోరుతోంది. ఇప్పుడు చైనా ప్రభుత్వం యువకులు ఎక్కువ మంది పిల్లలను కనాలని కోరుకుంటోంది. దీనిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం మూడు సంవత్సరాల లోపు వయసున్న ప్రతి బిడ్డకు 3,600యువాన్లు (రూ. 44,000) ఇవ్వనుంది. ఈ పథకం జనవరి 1 నుంచే వర్తిస్తుంది. ఈ ఏడాది 20 మిలియన్ల కుటుంబాలకు సహాయం చేయడానికి బీజింగ్ 90 బిలియన్ యువాన్లు (లక్ష కోట్ల కంటే ఎక్కువ) ఖర్చు చేయాలని యోచిస్తోంది. గతంలో ఇలాంటి సహాయాన్ని కేవలం స్థానిక ప్రభుత్వాలు మాత్రమే అందించేవి. అయితే, దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి సబ్సిడీ ఇవ్వడం ఇదే మొదటిసారి. ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తున్నప్పటికీ ఇవి జనన రేటును పెద్దగా పెంచకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. జపాన్, దక్షిణ కొరియాలో ఇలాంటి పథకాలు విఫలమయ్యాయి. చైనాలో చాలామంది యువత ఎక్కువ పనిగంటలు, ఖరీదైన ఇల్లు, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి సమస్యల కారణంగా ఒత్తిడికి గురవుతున్నారు. ఈ చిన్న ఆర్థిక సహాయం వారి పెద్ద సమస్యలను పరిష్కరించదు. కొంతమంది తల్లిదండ్రులు ఈ డబ్బును స్వాగతించినా, మరి కొందరు పిల్లలను కనడం గురించి ఇంకా సందేహంలోనే ఉన్నారు. ఒక బిడ్డను పెంచే ఖర్చు చాలాఎక్కువ, సంవత్సరానికి3,600 యువాన్లు కేవలం ఒక చిన్న సహాయం మాత్రమేనని జేన్ లీ చెప్పారు. జేన్‌కు 9 సంవత్సరాలు ఉన్నప్పుడు, అతడి తల్లిదండ్రులు రెండోబిడ్డను కన్నందుకు భారీ జరిమానా చెల్లించారు. ఇప్పుడు 25 సంవత్సరాల వయసున్న జేన్ పిల్లలను కనాలని ఆలోచించడం లేదని చెప్పారు. పిల్లలను కనడం నాకు మరిన్ని కష్టాలను తెస్తుంది. నేను ఒక పెట్టుబడిదారుడిని కాదు, నా బిడ్డకు మంచి జీవితం ఉండకపోవచ్చుఅని జేన్ అన్నారు. చైనా సోషల్ మీడియాలో యువకులు ఒక బిడ్డ పాలసీ సమయంలో వారి తల్లిదండ్రులు కట్టిన జరిమానాల పాత రసీదులను షేర్ చేస్తున్నారు. కష్టపడి చదువుకుంటే జీవితం మెరుగుపడుతుందని చాలా మంది అనుకున్నారు. కానీ ఇప్పుడు వారిలో ఆశలు సన్నగిల్లుతున్నాయని సీఎన్ఎన్ తెలిపింది. ఆస్తుల ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయి. మంచి ఉద్యోగాలు బలమైన కుటుంబ పరిచయాలు ఉన్నవారికి మాత్రమే లభిస్తున్నాయి. చైనా ఒక బిడ్డ పాలసీని రద్దు చేసి ఇప్పుడు ముగ్గురు పిల్లల వరకు కనడానికి అనుమతించినప్పటికీ, జనన రేటు పడిపోతూనే ఉంది. గత మూడు సంవత్సరాలుగా చైనా జనాభా తగ్గుతూ వస్తోంది. పీటర్సన్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్ ప్రకారం 2023లో చైనాలో 9 మిలియన్ల జననాలు, 11.1 మిలియన్ల మరణాలు నమోదయ్యాయి.

జనాభా తగ్గుదల తిరిగి మార్చలేని స్థాయికి చేరుకుంటోందని ఇనిస్టిట్యూట్ పేర్కొంది. చైనాలో ఒక బిడ్డను పెంచడానికి సగటున 5,38,000 యువాన్లు (రూ. 65 లక్షలు) ఖర్చవుతుంది. ఇది దేశ సగటు ఆదాయానికి ఆరు రెట్లు ఎక్కువ. షాంఘై, బీజింగ్ వంటి నగరాల్లో ఈ ఖర్చు కోటిని దాటిపోతుంది. ఇలాంటి అధిక ఖర్చుల కారణంగా చాలా మంది జంటలు పిల్లలను కనడానికి ఆసక్తి చూపడం లేదు.



## తొలగించిన 65 లక్షల ఓట్ల వివరాలు వెల్లడించాలి

### ఎన్నికల సంఘానికి సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ తర్వాత సుమారు 65 లక్షల మంది ఓటర్లను లిస్టు నుంచి తొలగించిన విషయం తెలిసిందే. అయితే తొలగించిన ఆ 65 లక్షల ఓటర్ల వివరాలను వెల్లడించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఇవాళ సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆగస్టు 12 లేదా 13వ తేదీల్లో బీహార్ 'సర్' ప్రక్రియపై సుప్రీంకోర్టులో మళ్లీ విచారణ జరగనున్నది. ఈ నేపథ్యంలో తొలగించిన ఓటర్ల వివరాలను బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు చెప్పింది. జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఉజ్వల్ భూయాన్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. డిలీట్ చేసిన ఓటర్ల వివరాలను ఇప్పటికే రాజకీయ పార్టీలకు సమర్పించారని, అయితే ఆ వివరాలను బహిరంగంగా వెల్లడించాలని, ఈ కేసులో పిటీషన్ వేసిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్‌కు కూడా ఒకాపీని ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. శనివారంలోగా రిప్లై నమోదు చేయాలని, ఎడిఆర్‌కు చెందిన ప్రశాంత్ భూషణ్ దాన్ని పరిశీలిస్తారని, అప్పుడు ఏవిషయాన్ని వెల్లడించాలి, వెల్లడించకూడదో తెలుస్తుందని బెంచ్ తెలిపింది. తొలగించిన 65 లక్షల ఓటర్లు మరణించారా లేక శాశ్వతంగా ఇళ్లు మారారాఅన్న కారణాలు వెల్లడిస్తూ జాబితాను రిలీజ్ చేయాలని ఎడిఆర్ తన అప్లికేషన్‌లో కోరింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజా ఆదేశాలుఇచ్చింది. డిలీట్‌చేసిన లిస్టులో ఉన్న కనీసం 15 మంది బ్రతికి ఉన్నట్లు నిరూపిస్తే, ఈకేసును తీవ్రంగా పరిగణిస్తామని కోర్టు చెప్పింది.



### రష్యా అధినేత పుతిన్‌తో ట్రంప్ ప్రత్యేక రాయబారి

## స్టీవ్ విట్కాఫ్ సమావేశం

### వెల్లడించిన క్రెమ్లిన్

**మాస్కో, ఆగస్టు 6:** ఉక్రెయిన్‌తో యుద్ధం ముగింపుపై ఓ ఒప్పందానికి రావాలంటూ రష్యాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీనిపై నిర్ణయం తీసుకోకపోతే పెద్ద ఎత్తున సుంకాలతో శిక్షిస్తానని హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామాల మధ్య ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ నేడు మాస్కో వేదికగా రష్యా అధినేత పుతిన్‌తో సమావేశమయ్యారు. ఈ విషయాన్ని క్రెమ్లిన్ వెల్లడించింది. ఒప్పందం విషయంలో పుతిన్‌కు ట్రంప్ విధించిన గడువు ముగియనున్న నేపథ్యంలో ఈ భేటీ కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించిన విషయం తెలిసిందే. ఉక్రెయిన్ సైతం ఎదురు దాడులు కొనసాగిస్తుండటంతో ఇటీవల కాలంలో యుద్ధం తీవ్రత మరింత ముదిరింది. యుద్ధం ముగింపు విషయంలో ఇస్తాంబుల్ వేదికగా ఇరుదేశాల మధ్య జరిగిన మూడు రౌండ్ల చర్చలు విఫలమయ్యాయి. తాను అధికారంలోకివస్తే యుద్ధానికి తెరదించుతానని పేర్కొన్న డొనాల్డ్ ట్రంప్ ఈ మేరకు ప్రయత్నాలు చేస్తున్నారు. యుద్ధంముగింపుపై తొలుత 50 రోజుల్లోపు ఓ ఒప్పందానికి రావాలని రష్యాను హెచ్చరించిన ఆయన ఇటీవల ఆ గడువును మరింత తగ్గించారు. మరోవైపు అమెరికా కాలమానం ప్రకారం బుధవారం సాయంత్రం 4:30 గంటలకు ట్రంప్ ఓవల్ ఆఫీసులో కీలక ప్రకటన చేయనున్నట్లు సమాచారం. ఒకవేళ రష్యా కాల్పుల విరమణకు అంగీకరించకపోతే ఆ దేశంపై ఆంక్షలువిధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత్‌పైనా సుంకాలు పెంచుతానంటూ ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే.



## పరువునష్టం కేసులో రాహుల్‌కు బెయిల్!

**రాంచి,ఆగస్టు 6:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో దాఖలైన పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి బుధవారం ఝార్ఖండ్‌లోని చాయ్‌బాసా ఎంపీఎమ్మెల్యే కోర్టుకు ఆయన హాజరయ్యారు. రాహుల్ గాంధీ హాజరు అనంతరం న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. 2018లో చాయ్‌బాసాలో జరిగిన ఓ బహిరంగ సభలో అప్పటి బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ప్రతిష్ఠకు భంగం కలిగించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి ఈ కేసు దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రత్యేక న్యాయస్థానం, రాహుల్ గాంధీ వ్యక్తిగతంగా హాజరు కావాలని గతంలో ఆదేశాలు జారీ చేసింది. వాస్తవానికి జూన్ 26న హాజరు కావాల్సి ఉండగా, ఇతర కార్యక్రమాల కారణంగా తేదీని మార్చాలని రాహుల్ తరఫు న్యాయవాది ఝార్ఖండ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దాంతో ఆగస్టు 6న హాజరుకావాలని హైకోర్టు స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ ఈరోజు విచారణకు హాజరయ్యారు.

## కర్తవ్యభవన్ ప్రారంభించిన ప్రధానిమోడీ




**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** సెంట్రల్ విస్టాలో భాగంగా కొత్తపార్లమెంటు భవనంలోని కేంద్ర ఉమ్మడి సచివాలయ ప్రాజెక్టులోని భాగం అయిన కర్తవ్యభవన్‌ను ప్రధానిమోడీ బుధవారం ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుకింద మొత్తం 10 కార్యాలయ భవనాలు నిర్మించనున్నట్లు కేంద్ర గృహనిర్మాణ పట్టణ ప్రజాపనులశాఖ తెలిపింది. సిసిఎస్-3గా పరిగణిస్తున్న కర్తవ్యభవన్‌లోకి కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాలు,పెట్రోలియంశాఖ, ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వయిజర్ కార్యాలయాలు తరలించనున్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సిసిఎస్-2, సిసిఎస్-3 భవనాలు వచ్చేనెలకి పూర్తికానున్నాయి. సిసిఎస్-10వ భవనం వచ్చే ఏడాది ఏప్రిల్ చివరినాటికి, ఆరు, ఏడుభవనాలు వచ్చే ఏడాది అక్టోబరునాటికి పూర్తవుతాయని సంబంధిత మంత్రిత్వ శాఖ ప్రకటించింది. 2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టాప్రాజెక్టులో సిద్ధమైన మొట్టమొదటిభవనం కర్తవ్యభవన్. 1950-1970మధ్య నిర్మించిన శాస్త్రిభవన్; కృషిభవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్‌భవన్‌లలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలన్నీ సిసిఎస్ ప్రాజెక్టుకింద నిర్మిస్తున్న కొత్తభవనాల్లోకి వచ్చేస్తాయి. నిర్మాణం పూర్తయ్యేవరకూ నాలుగుభవనాలనుంచి పనిచేస్తున్న కార్యాలయాలు రెండేళ్లపాటు కస్తూర్బాగాంధీ మార్గ్, మింట్‌రోడ్, నేతాజీ ప్యాలెస్‌లోని నాలుగు కొత్తభవనాల్లోకి వెళతాయని మంత్రి మనోహర్‌లాల్‌ఖట్టర్ తెలిపారు. కొత్తభవనాల్లో నేషనల్ మ్యూజియం, నేషనల్ ఆర్కైవ్స్, జవహర్ నెహ్రూభవన్, డాక్టర్ అంబేద్కర్ ఆడిటోరియంలున్నాయి. సెంట్రల్ విస్టా పునర్నిర్మాణప్రణాళిక కింద కేంద్రం ఇప్పటికే కొత్తపార్లమెంటుభవనం, ఉపరాష్ట్రపతి ఎన్‌క్లేవ్‌నునిర్మించింది. విజయ్‌చౌక్‌నుంచి ఇండియా గేట్‌వరకూ విస్తరించి ఉన్న కర్తవ్య మార్గాన్ని తిరిగి అభివృద్ధిచేసింది. కామన్ సెంట్రల్ సెంక్రటేరియట్‌తోపాటు ప్రభుత్వం ఒక ఎగ్జిక్యూటివ్ ఎంక్లేవ్‌ను కూడా నిర్మిస్తోంది. దీనితో ప్రధానమంత్రి కొత్తకార్యాలయం, కేబినెట్ సెక్రటేరియట్, ఇండియా హౌస్, జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్‌లున్నాయి. ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్ రెండోదశలో ప్రధాన మంత్రి కొత్తనివాసాన్ని సైతం నిర్మించనున్నారు.

## తండ్రీకొడుకుల ఘర్షణ ఆపేందుకువెళ్లిన ఎస్‌ఐ దారుణ హత్య

**తిరుప్పూరు, ఆగస్టు 6:** తమిళనాడులోని తిరుప్పూర్ జిల్లాలో దారుణం జరిగింది. తండ్రీ కుమారుల మధ్య గొడవను ఆపేందుకు వెళ్లిన సబ్ ఇన్‌స్పెక్టర్‌ను దారుణంగా నరికి చంపారు. ఉడుమల్‌పేట సమీపంలోని కుడిమంగళం గ్రామంలో సోమవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రి గస్తీలోఉన్న ప్రత్యేక సబ్ ఇన్‌స్పెక్టర్ షణ్ముగవేల్‌కు అత్యవసర కాల్ ఒకటి వచ్చింది. దీంతో వెంటనే ఆయన ఘటనా స్థలానికి వెళ్లారు. స్థానిక అన్నాడిఎంకే ఎమ్మెల్యేకు చెందిన ఒక ప్రైవేట్ ఎస్టేట్‌లో పనిచేసే మూర్తి, ఆయన ఇద్దరు కుమారులు తంగపాండియన్, మణికందన్ మధ్య తీవ్ర వాగ్వివాదం జరుగుతోంది. కొడుకులిద్దరూ కలిసి తండ్రిపై దాడి చేయడంతో షణ్ముగవేల్ జోక్యం చేసుకుని, గాయపడిన మూర్తిని ఆసుపత్రికి తరలించడానికి అంబులెన్స్‌ను పిలిపించారు. ఈ క్రమంలో పెద్ద కొడుకు తంగపాండియన్‌తో షణ్ముగవేల్ మాట్లాడుతుండగా, చిన్న కొడుకు మణికందన్ కొడవలితో ఆయనపై దాడి చేశాడు. ఆ తర్వాత తండ్రి, పెద్ద కొడుకు కూడా ఆ దాడిలో పాల్గొన్నారు. పోలీస్ అధికారిని వెంబడించి నరికి చంపారు. షణ్ముగవేల్ డ్రైవర్ తప్పించుకుని అధికారులకు సమాచారం అందించాడు. ఈ ఘటనలో నిందితులైన ముగ్గురూ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వారికోసం ఐదు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు.


## భారత్‌లాంటి బలమైన మిత్రుడి బంధం తెంచుకోవద్దు

### ట్రంప్‌కు రిపబ్లికన్‌నేత నిక్కీ హేలీ హితవు



**వాషింగ్టన్, ఆగస్టు 6:** భారత్‌లాంటి బలమైన మిత్రుడితో బంధాన్ని తెంచుకోవద్దంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నిక్కీ హేలీ హితవు పలికారు. భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ సౌత్ కరోలినారాష్ట్రానికి గవర్నర్‌గా సేవలందించారు. రిపబ్లికన్ నేత అయిన హేలీ గతేడాది జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో పోటీ కోసం ప్రయత్నించారు. అయితే, చివరకు బరిలో నుంచి తప్పుకొని ట్రంప్‌కు మద్దతిచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ యుద్ధానికి పరోక్షంగా సాయపడుతోందంటూ భారత్‌పై ట్రంప్ అక్కసు వెళ్లగక్కుతున్నారు. చమురు కొనుగోళ్లు ఆపకుంటే భారీ మొత్తంలో టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో నిక్కి హేలీ స్పందిస్తూ.. భారత్‌లాంటి బలమైన మిత్రుడితో విభేదాలు వద్దని ట్రంప్‌కు హితవు పలికారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలలో భారత్‌కంటే చైనానే ముందు ఉంటుందని గుర్తుచేశారు. అలాంటి చైనాపై విధించిన టారిఫ్‌లకు 90 రోజుల విరామం ప్రకటించిన ట్రంప్ భారత్‌పై మాత్రం టారిఫ్‌ల మీద టారిఫ్‌లు విధిస్తాననడం సరికాదని హేలీ అభిప్రాయపడ్డారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయకూడదు కానీ, చైనా చేయొచ్చా అంటూ హేలీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

## ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యాకోసం పాక్, చైనా కిరాయి సైనికులు: జెలెన్‌స్కీ



**కీవ్, ఆగస్టు 6:** ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరఫున చైనా, పాకిస్థాన్‌తో పాటు మరికొన్ని దేశాలకు చెందిన కిరాయి సైనికులు పోరాడుతున్నారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ సంచలన ఆరోపణలు చేశారు. రష్యా పక్షాన పోరాడుతున్న ఈ విదేశీ కిరాయి మూకలకు తగిన విధంగా బదులిస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

జెలెన్‌స్కీ కీలకమైన వోవ్‌చాన్స్క్ యుద్ధ క్షేత్రంలో పర్యటించి, అక్కడి సైనికులతో సమావేశమయ్యారు. ఈ పర్యటన అనంతరం జెలెన్‌స్కీ సోషల్ మీడియా వేదికగా ఈ వివరాలు వెల్లడించారు. వోవ్‌చాన్స్క్ ప్రాంతంలో దేశాన్ని రక్షిస్తున్న మన సైనికులను కలిశాను. యుద్ధ క్షేత్రంలోని పరిస్థితులు, రక్షణ వ్యూహాలపై కమాండర్లతో చర్చించాను. ఈ సందర్భంగా, రష్యా పక్షాన చైనా, పాకిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్‌తో పాటు కొన్ని ఆఫ్రికా దేశాలకు చెందిన కిరాయి సైనికులు యుద్ధంలో పాల్గొంటున్నట్లు మా సైనికులు నివేదించారు. దీనిపై మేము తప్పకుండా స్పందిస్తామని ఆయన పేర్కొన్నారు. దేశం కోసం పోరాడుతున్న సైనికులకు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలిపి, వారికి ప్రభుత్వ అవార్డులను ప్రదానం చేశారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ యుద్ధ భూమిలో పోరు తీవ్రంగా కొనసాగుతోంది. ఆగస్టు 5న ఒక్కరోజే రష్యా, ఉక్రెయిన్ దళాల మధ్య 143 సార్లు భీకర ఘర్షణలు జరిగినట్లు ఉక్రెయిన్ సాయుధదళాల జనరల్ తెలిపారు. ముఖ్యంగా పోక్రోవ్స్క్ సెక్టార్‌లో అత్యంత తీవ్రమైన దాడులు జరిగినట్లు ఆగస్టు 6న ఉదయం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. గత 24 గంటల్లో రష్యాదళాలు రెండు క్షిపణిదాడులు,107 వైమానిక దాడులు చేశాయని, ఉక్రెయిన్ సైనిక స్థావరాలు, జనావాసాలపై 147 గైడెడ్ బాంబులను ప్రయోగించాయని ఆ నివేదిక వివరించింది. రష్యా దాడులకు ప్రతిగా, తమ వైమానిక, క్షిపణి దళాలు రష్యాకు చెందిన 14 లక్ష్యాలను ధ్వంసం చేశాయని ఉక్రెయిన్ సైన్యం తెలిపింది. వీటిలో శత్రువుల కమాండ్ పోస్టులు, సైనిక స్థావరాలు, ఆయుధాగారాలు ఉన్నట్లు స్పష్టం చేసింది.

## మొహాలి ఆక్సిజన్ సిలిండర్ ప్లాంట్‌లో భారీ పేలుడు

### ఇద్దరు కార్మికులు మృతి, మరో ముగ్గురికి తీవ్రగాయాలు

**మొహాలి, ఆగస్టు 6:** మొహాలి పారిశ్రామిక ప్రాంతంలో బుధవారం ఉదయం ఆక్సిజన్ సిలిండర్ ఫిల్లింగ్‌కేంద్రాలో భారీ పేలుడు సంభవించింది ఇద్దరు కార్మికులు చనిపోగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఉద్యోగులు సిలిండర్ ఫిల్లింగ్, లోడింగ్‌లో మునిగి ఉండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ సిలిండర్లు వైద్య రంగంలో ఆక్సిజన్ సిలిండర్లుగా వినియోగిస్తారు. ఒక సిలిండర్ హటాత్తుగా పేలిపోవడంతోనే ఈదుర్ఘటన జరిగింది. దీనితో భారీ ఎత్తున మంటలు చెలరేగి ఇతర సిలిండర్లను తాకడంతో ఫ్యాక్టరీలో భారీపేలుడు సంభవించింది. సమీపంలోని కట్టడాలకు కూడా భారీ నష్టం వాటిల్లింది. అత్యవసర స్పందన దళాలు అగ్నిమాపక యూనిట్లు పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది హుటాహుటిన స్పాట్‌కువెళ్లారు. గాయాలపాలయిన వారిని వెంటనే ఫేజ్6లోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. సిటీఎస్పీ సిరివెన్నెల మాట్లాడుతూ ప్రాథమిక దర్యాప్తులో పేలుడుకు గల కారణాలు నిర్ధారిస్తామన్నారు. బహుశా గ్యాస్ లీకేజి కారణంగా ఈప్రమాదం జరిగిఉంటుందని చెప్పారు. ఆప్రాంతంలోని కంబాలి గ్రామ సరిహద్దులవరకూ కూడా సిలిండర్ శకలాలు గాలిలోకి ఎగిరి పడినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. బాధితుల శరీరాలుకూడా ముక్కలుగా తెగిపడ్డాయి.

మృతదేహం విడి భాగాలు పేలుడుస్థలంలో చెల్లాచెదురుగా పడిఉన్నాయి. సమీపం లోని పారిశ్రామిక యూనిట్లలోకూడా ఈ పేలుడుధాటికి స్వల్ప నష్టం జరిగిందని చెపుతున్నారు. ప్రమాదంతో ఈప్రాంతం మొత్తం ఎలాంటి కార్యకలాపాలు లేకుండా నిలిపివేసారు. ఫోరెన్సిక్ బృందాలు, ఫైర్‌సేఫ్టీ అధికారులు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిపుణులు సంఘటన ప్రాంతంలో క్లూలకోసం కృషిచేస్తున్నారు. ఈప్రాంతంలో పేలుడు సంభవించే ప్రమాదకర సామగ్రి ఏదీ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశాలు జారీచేసారు.


## డోజ్ మాజీ ఉద్యోగిపై ఇద్దరు యువకుల దాడి!

**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికా రాజధాని వాషింగ్టన్ డిసిలో జరిగిన ఒక ఘటన ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపుతోంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) మాజీ ఉద్యోగి ఎడ్వర్డ్ కోరిస్టీన్‌పై జరిగిన దాడి కలకల రేపింది. ఈ ఘటనకు సంబంధించి 15 ఏళ్ల వయసున్న ఇద్దరు బాలురను పోలీసులు అరెస్ట్ చేశారు. కోరిస్టీన్ అలియాస్ బిగ్ బాల్స్ డోజ్‌లో గుర్తింపు పొందారు. నగరంలోని లోగాన్ సర్కిల్ పరిసరాల్లో కోరిస్టీన్, ఆయన సహచరిపై దాడిజరిగింది. కొందరు టీనేజర్లు వారి కారును దొంగిలించడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో కోరిస్టీన్ తన సహచరిని కారులోకి నెట్టి వారిని ఎదుర్కొన్నారు. దీంతో వారు ఆయనపై దాడికి పాల్పడ్డారు. సమీపంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు జోక్యం చేసుకోవడంతో దుండగులు పారిపోయారు. మెట్రోపాలిటన్ పోలీస్ డిపార్ట్‌మెంట్ మేరీల్యాండ్‌కు చెందిన ఇద్దరు 15 యేళ్ల టీనేజర్లను కార్‌జాకింగ్ ఆరోపణలపై అరెస్టు చేసింది. దీనిపై ట్రంప్ మాట్లాడుతూ డిసి దీనిని త్వరగా సరిదిద్దుకోకపోతే నగరాలను ఫెడరల్ నియంత్రణలోకి తీసుకోవాల్సి వస్తుందని పోస్ట్ చేశారు.

వాషింగ్టన్‌లో నేరాలు నియంత్రణలో లేవని ట్రంప్ ఆవేదన వ్యక్తంచేశారు. వాషింగ్టన్ డిసికి రాష్ట్ర హోదా లేకపోవడంతో ఫెడరల్ పర్యవేక్షణ కొరవడుతోంది. ఫలితంగా నేరాలు పెచ్చుమీరుతున్నాయని చెబుతున్నారు. గతేడాది కూడా 14 ఏళ్ల కుర్రాడు కార్‌జాకింగ్‌లో ఒక లిఫ్ట్ డ్రైవర్‌ను చంపినట్టు ఆరోపణలు ఎదుర్కొన్నాడు. ఈ దాడిపై దర్యాప్తు కొనసాగుతోందని, మరికొంతమంది నిందితుల కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## సంక్షిప్తంగా..

### కాలిఫోర్నియాలో వేగంగా వ్యాపిస్తున్న భారీ కార్చిచ్చు!



**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికాలోని సెంట్రల్ కాలిఫోర్నియాలో ఈ నెల 1న అంటుకున్న భారీ కార్చిచ్చు వేగంగా వ్యాపిస్తోంది. 'గిఫోర్డ్'గా పేర్కొన్న ఈ కార్చిచ్చు ప్రస్తుతం 65 వేల ఎకరాలకు పైగా విస్తరించింది. భారీగా మంటలు ఎగసిపడుతుండటంతో చుట్టుపక్కల దట్టమైన పొగ వ్యాపించింది. లాస్‌ఏంజెలెస్, వెంచురా, కార్న్ వంటి దక్షిణ కాలిఫోర్నియా కౌంటీల్లోని నివాసితులతో పాటు పొరుగున ఉన్న లాస్‌వేగాస్‌లోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో పలు సూచనలు చేశారు. ప్రభావం ఎక్కువగా ఉండే శాంటామారియా వంటి ప్రాంతాల్లోని వారిని తరలిస్తున్నారు. మరోవైపు మంటలను అదుపు చేసేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. సోమవారం నాటికి 3 శాతం మాత్రమే అదుపులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

### తమిళనాడు మత్స్యకారులను విడిపించండి: స్టాలిన్



**చెన్నై, ఆగస్టు 6:** శ్రీలంక నౌకాదళం అరెస్టుచేసిన తమిళనాడు మత్స్యకారులను విడిపించేందుకు దౌత్యపరంగా కృషిచేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కేంద్ర విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్‌కు లేఖరాసారు. శ్రీలంక నావికాదళం 13 మంది తమిళనాడు మత్స్యకారులను తమ జలాల్లోకి ప్రవేశించారని అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం శ్రీలంక అధికారులు మొత్తం 173 ఫిషింగ్ పడవలతోపాటు 80 మంది మత్స్యకారులను అరెస్టుచేసారు. ఈ అరెస్టులవల్ల వారి కుటుంబాల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిన్నదని చెపుతున్నారు. అంతేకాకుండా కుటుంబాల్లో ఆందోళన కూడాప ఎరిగిందని తక్షణమే దౌత్యపరమైన చర్చలు, సంప్రదింపులతో వారి పడవలు, మత్స్యకారులందరినీ విడుదలచేయించాలని కోరారు. అంతకుముందు గతనెలలో కూడా స్టాలిన్ జైశంకర్‌కు ఇదే సమస్యపై మూడు లేఖలు రాసారు.

### సింహంతో చెలగాటమాడితే అంతే!

**భావ్‌నగర్, ఆగస్టు 6:** ఆహారం తింటున్న సింహానికి అత్యంత సమీపంగా వెళ్లి వీడియో తీసుకునేందుకు ప్రయత్నించి ప్రాణాల మీదకు తెచ్చుకున్న యువకుడి సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ వివరాల్లోకి వెళితే గుజరాత్‌లోని భావనగర్ జిల్లాలో ఈ సంఘటన చోటుచేసుకుంది. అడవిలో ఒక సింహం తాను వేటాడిన జంతువును తింటోంది. ఆ సమయంలో ఓ యువకుడు తన ఫోన్ చేతిలో పట్టుకుని నెమ్మదిగా దాని దగ్గరికి వెళ్లాడు. ఆ మృగరాజుతో ఓ క్లోజప్ వీడియో తీయాలన్నది అతని ఉద్దేశం. మొదట తన ఆహారంలో నిమగ్నమైన సింహం, కాసేపటికి తన దగ్గరికి వస్తున్న వ్యక్తిని గమనించింది. వెంటనే తీవ్ర ఆగ్రహానికిలోనైన సింహం, పెద్దగా గర్జిస్తూ ఆ యువకుడి వైపు దూసుకొచ్చింది. దీంతో భయపడిపోయిన ఆ యువకుడు, నెమ్మదిగా వెనక్కి అడుగులు వేస్తూ అక్కడి నుంచి తప్పుకున్నాడు. అదృష్టవశాత్తూ సింహం తన ఆహారం వద్దకు తిరిగి వెళ్లిపోవడంతో అతను సురక్షితంగా బయటపడ్డాడు. ఆ సమయంలో చుట్టుపక్కల ఉన్నవారు భయంతో కేకలు వేయడం వీడియోలో వినిపించింది.

### పక్షి ఢీకొట్టడంతో విమానం క్యాబిన్ మొత్తం పొగలు

**ప్యారిస్, ఆగస్టు 6:** పారిస్ వెళ్తున్న ఒక విమానం ముక్కు భాగాన్ని పక్షిఢీకొనడంతో క్యాబిన్ మొత్తం పొగతో నిండిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. అనంతరం విమానం బయలుదేరిన 20 నిమిషాలకే వెనక్కి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఆర్‌టిడాట్‌కామ్ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. అందులో ఒక ప్రయాణికుడు ఆక్సిజన్ మాస్క్ పట్టుకుని భయపడుతుండటం కనిపిస్తుంది. ఐబేరియా విమానం ఐబి579 మాడ్రిడ్‌లోని అడోల్ఫో సువారెజ్ మాడ్రిడ్‌బారాజాస్ విమానాశ్రయం నుంచి బయలుదేరింది. గాల్లోకి ఎగిరిన 20 నిమిషాలకే ఒక పెద్ద పక్షి విమానం ముక్కు భాగాన్ని బలంగా ఢీకొంది. దీంతో విమానాన్ని వెనక్కి మళ్లించి అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. విమానంలో ఉన్న ప్రయాణికుడు జియాన్‌కార్లో సాండోవల్ ఈ భయానక దృశ్యాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మొదట అది సాధారణ గాలి దుమారం అనుకున్నాం, కానీ తర్వాత భయానక శబ్దాలు వినిపించడం మొదలైంది. ఏదో జరిగిందని మాకు అర్థమైందని ఆయన పేర్కొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# వర్జీనియా పొగాకు, పామాయిల్ రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి


## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఏలూరు ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన వర్జీనియా పొగాకు రైతుల సమస్యలను కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ దృష్టికి తీసుకువెళ్ళారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. న్యూఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో కలిసిన ఎంపీ పుట్టా మహేష్. 2024- 25 ఏడాదిలో ఏపీ రైతులు 80 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి చేయగా, కేంద్రం 60 మిలియన్ కేజీల పొగాకు విక్రయాలకే అనుమతి ఇచ్చిందని, ఇప్పటి వరకూ 35 మిలియన్ కేజీలు మాత్రమే సేకరించారని, ఈ సీలింగ్ తొలగించి,హోరైతుల వద్ద ఉన్న అదనపు పొగాకును కూడా విక్రయించడానికి అనుమతి ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరారు. పామాయిల్ రైతుల సమస్యలను కూడా కేంద్రమంత్రి దృష్టికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తీసుకువెళ్ళారు. ఇటీవల పామాయిల్ దిగుమతులపై సుంకం తగ్గించడం వల్ల రైతులు నష్టపోతున్న పరిస్థితులను కూడా ఎంపీ కేంద్ర వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ దృష్టికి తీసుకు వచ్చారు. ముడి పామ్ ఆయిల్ CPO ధరను టన్నుకు రూ.1,25,000/- ఉండేట్లు చూడాలని కేంద్ర మంత్రిని కోరినట్లు ఎంపీ తెలిపారు.




## ఎర్ర నీటికి ఎదురెక్కని పులస - వలకు చిక్కిందా పండగే పండగ
## అన్నా చెలియల కట్ట నుంచి పులస కోసం గాలింపు..



**నరసాపురం ప్రభాతవార్త :** గోదారి ఎర్రనిటితో నిండుపున్నమి చంద్రుడిలా ఉంది. గోదావరి జిల్లాలో ఆగస్టు అనేసరికి రెండే రెండు గుర్తువస్తాయి. ఒకటి వరద మరొకటి పులస. ఈ ఏడాది వరదలు అంతంత మాత్రమే. పులస కానరావడం లేదు. గత కొన్నేళ్లుగా పులస ఆచూకీ బాగా తగ్గింది. కరోనాకు ముందు మూడు నుండి ఐదు వేలు పలికిన పులస ఆ తర్వాత ఎర్ర నీటికి ఎదురెక్క టం తగ్గడంతో గిరాకీ బాగా పెరిగింది. కాస్త తిండి మీద చేపల పులుసు మీద బాగా మక్కువ ఉన్నవాళ్లు పులస తినే చావాలి అంటారు. వన్డేలా వండితే పులస పులుసు టేస్ట్ వేరు. అందుకే దాని ఖరీదు కిలో 15000కు ఎగబాకింది. చూడు బాబు పొలాసంటూ పడితే అది నాదే అని 5000,10000 అడ్వాన్స్ ఇచ్చి మరీ పెడుతున, కానీ పులసే కలిసి రావడం లేదు. హిందూ మహాసముద్రం నుండి బంగాళాఖాతంలోకి అక్కడనుండి ఉప్పునీటిలోంచి చప్పనీటికి ఎగబాగుతుంది. జూలై రెండవ పక్షం నుండి ఆగస్టు సెప్టెంబర్ నెలలో చివరి వరకు కూడా పులస కోసం నిపుణులు వెతుకులాట మానరు. ఈ రోజుల్లో ఖచ్చితంగా పులస పడుతుందనే ధైర్యంతో అప్పులు చేసే వాళ్ళు లేకపోలేదు. అలాగే ఒక్క ముక్కైనా పులస పులుసు తినాలని రాష్ట్రాలు దాటి వచ్చేవారు లేకపోలేదు. కానీ ఈసారి పరిస్థితి వేరుగా ఉంది. వరద వర్షం రెండు కూడా ముఖం చాటేసాయి. బంగాళాఖాతంలో నుంచి వశిష్ట తదితర నదుల్లోకి ఎదురెక్కి వాతావరణం కానరావడం లేదు. ఎండ విపరీతంగా కాస్తోంది.



పులస ముఖం చాటేయడానికి ఇదో కారణం. పోటా పోటీగా పులుసు కొనేవారు కూడా తగ్గారు. అయితే పులసల సంఖ్య తగ్గిపోవడంతో రేటు మాత్రం తగ్గడం లేదు.

# జిల్లాలో రీసర్వే పనులు వేగవంతం చేయాలి

## - రెవిన్యూ సేవలపై తహశీల్దార్లతో కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష

ఏలూరు, ఆగష్టు, 6 : ప్రభాతవార్త : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన దరఖాస్తులను పరిష్కరించిన తరవాత దరఖాస్తుదారులతో పరిష్కార విధానంపై మాట్లాడి వారి సంతృప్తి స్థాయిని తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తహసీల్దార్లను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం రీ సర్వే, భూసేకరణ, పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం, తదితర రెవిన్యూ అంశాలపై జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి తో కలిసి డివిజన్, మండల స్థాయి రెవిన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజలకు నేరుగా సేవ చేసే అరుదైన అవకాశం రెవిన్యూ సిబ్బందికి మాత్రమే వస్తుందని, సమస్యల కోసం రెవిన్యూ అధికారుల వద్దకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించడమే కాక, వారి సమస్యను సావధానంగా విని నిబంధనల మేరకు సానుకూల విధానంలో పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సమస్య పరిష్కారం అయిన తరవాత పరిష్కార విధానం, దరఖాస్తుదారుల సంతృప్తి చెందారా.. లేదా అన్న విషయాన్నీ తహసీల్దార్లు స్వయంగా ఫోన్ చేసి తెలుసుకోవాలని, అప్పుడే ప్రభుత్వ సేవలపై ప్రజలకు





అనుకూల అభిప్రాయం ఏర్పడుతుందన్నారు. జిల్లాలో రీ సర్వే పనులను వేగవంతం చేయాలనీ, నిర్దేశించిన సమయంలోగా సర్వే పనులు పూర్తి చేయాలన్నారు. రీ సర్వే అనంతరం అందిన అభ్యంతరాలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ, మండల, రాష్ట్ర సరిహద్దుల సర్వే పనులను ప్రత్యేక శ్రద్ధతో పూర్తిచేయాలన్నారు. 22 ఏ కింద అందిన దరఖాస్తులను నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని, నిబంధనల మేరకు లేని దరఖాస్తులను అందుకుగల కారణాలను ధరఖాస్తుదారునికి తెలియజేస్తూ తిప్పి పంపాలన్నారు. డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బి. స్మరణ్ రాజ్, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, ఎస్డిసి భాస్కర్, సర్వే శాఖ ఏడి అన్సారీ, కలెక్టరేట్ పరిపాలనాధికారి నాంచారయ్య,కలెక్టరేట్ సూపెరింటెండెంట్లు చల్లన్న దొర , విజయ్ కుమార్ రాజు, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్లు, ప్రభృతులు పాల్గొన్నారు.

## నూజివీడు రింగ్ రోడ్డు సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన ఏలూరు ఎంపీ

### కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి వినతి

ఏలూరు, ఆగస్టు 06: ప్రభాతవార్త :కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ను కలిసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. నూజివీడు పట్టణ ప్రజల కోరికమేరకు రింగ్ రోడ్డును త్వరగా శాంక్షన్ చేయవలసిందిగా కేంద్ర మంత్రిని కోరినట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే కేంద్ర కేబినెట్ అనుమతి తీసుకుని నూజివీడుకు రింగ్ రోడ్డును ప్రకటించే అవకాశం ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.



# విద్యా రంగానికి వన్నెతెచ్చిన చినిమిల్లి



**నరసాపురం ప్రభాతవార్త :** డా. చినమిల్లి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ జాతీయ సేవా పథకం, ఎన్. సి. సి., నర్సాపురం పట్టణ లయన్స్ క్లబ్, నరసాపురం రాయల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో వై ఎన్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు 85వ జన్మదినాన్ని పురస్కరించుకొని కళాశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ అందేరామ సతీష్ ప్రారంభించి మాట్లాడుతూ, ' కళాశాలను ఎంతో అభివృద్ధి పథంలో నడిపించిన డాక్టర్ చిన్నమిల్లి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని, ఈ శిబిరాన్ని అందరూ కలిసి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థినీ విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానాన్ని చేయడం వారి సేవా దృక్పధకు అభినందనలని ' అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు మాట్లాడుతూ,' డాక్టర్ గారికి 85 సంవత్సరాలు నిండిన శుభ సందర్భంగా 85 మంది విద్యార్థిని విద్యార్థులతో రక్తదానం





ఇవ్వడం జరిగిందని, అందుకు వారిని అభినందిస్తున్నానని' అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె ఎస్ వి రంగారావు, డీన్ ప్రొఫెసర్ గంధం శ్రీ రామకృష్ణ, హెచ్ ఆర్ డి డైరెక్టర్ డాక్టర్ చినిమిల్లి శ్రీనివాస్, బి. ఈ. డి. ప్రిన్సిపాల్ డా. శాంతి, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ చింతా సోమేశ్వరి, ఎన్. సి. సి. లెఫ్టినెంట్ సునీత, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డి.చిట్టిబాబు, సెక్రటరీ ఆర్ భరణి, కోశాధికారి ఎస్ రమేష్, సీనియర్ లయన్ మెంబర్ రాజేంద్రప్రసాద్, రంగినీడి సుబ్బారావు, బాబురావు, ఆర్. కే. ఆర్. రాజు, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఎంసీలను ప్రక్షాళన చేసే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు

### తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

### తణుకు ఏఎంసి చైర్మన్ గా కొండేటి శివ ప్రమాణ స్వీకారం


తణుకు, ఆగస్టు 6 ( ప్రభాత వార్త) :గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మార్కెట్ కమిటీల నిధులను నిర్వీర్యం చేశారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆరోపించారు కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా మార్కెట్ కమిటీలను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. బుధవారం తణుకు మార్కెట్ కమిటీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ తణుకు మార్కెట్ కమిటీ లో దాదాపు రూ. 30 కోట్లు నిధులు ఉన్నాయని అయితే గత ప్రభుత్వం ఆ నిధులన్నిటిని పక్క దారి పట్టించారని ఆరోపించారు. దాదాపు 50 సంవత్సరాల క్రితం ఏర్పడిన తణుకు మార్కెట్ కమిటీ ఎంతో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతోందని చెప్పారు. వివిధ పన్నుల రూపేణా ఏడాదికి రూ. 7 కోట్ల మేర ఆదాయం సమకూరితోందని అన్నారు. నూతనంగా నియమితులైన చైర్మన్ కొండేటి శివ ఆధ్వర్యంలో తణుకు మార్కెట్ కమిటీ పరిధిలోని



ఇరగవరం, తణుకు మండలాల పరిధిలో గ్రామాలు అభివృద్ధి చెందాల ఆయా పరిధిలోని రైతులకు ఇబ్బందులు ఎదురు కాకుండా చూడాలని కోరారు. తణుకు మార్కెట్ కమిటీ పరిధిలోని కొంత రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రాధాకృష్ణ హామీ ఇచ్చారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ఏఎంసీ చైర్మన్ కొండేటి శివ, వైస్ చైర్మన్ వల్లూరి మోహన్ తో పాటు డైరెక్టర్లను ఎమ్మెల్యే రాధాకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ కు స్వస్తి పలికిన గ్రామపంచాయతీలు

## - మచ్చుకైనా కానరాని పారిశుధ్యం





**ప్రభాతవార్త చాట్రాయి :**చాట్రాయి మండలంలో ఏ గ్రామం వెళ్లిన పారిశుధ్యం మాత్రం మచ్చుకైనా కానరావడం లేదు అనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రభుత్వం ఇచ్చిన స్వచ్ఛభారత్ కు గ్రామపంచాయతీలు స్వస్తి పైకి నట్టు తెలుస్తోంది. చాట్రాయి మండలంలో ప్రతి గ్రామంలో పారిశుధ్యం ఆమడ దూరంలో ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాట్రాయి మండలంలో పోలవరం, ఆరుగొలను పేట, మర్లపాలెం, తుమ్మగూడెం, కొత్తగూడెం, కోటపాడు చిన్నంపేట, బూరుగు గూడెం, నరసింహారావు పాలెం, చిత్తపూరు,తుమ్మగూడెం తదితర గ్రామాలలో అపరిశుభ్రం కొట్టొచ్చినట్టు కనపడుతుంది. ప్రభుత్వ కార్యాలయాలు వద్ద కూడా ఇదే పరిస్థితి కనపడుతోంది.ఇక పాఠశాలల విషయానికొస్తే పిల్లలతోనే ఉడిపించి ఉపాధ్యాయులు చేతులు దులుపుకుంటున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని లక్ష్యంతో ప్రధానమంత్రి స్వచ్ఛభారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆయన ఆశయానికి ఆలోచనకు అధికారులు అంత శ్రద్ధ చూపకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. దీనికి తోడు రోడ్డు పక్కన పేడ కుప్పలు పారిశుద్యానికి ఆటంకంగా మారగా ఏనాడు అధికారులు ఈ కార్యక్రమం పై చిత్తశుద్ధి చెప్పకపోవడంతో రోడ్డు వెంట ప్రయాణిస్తున్న వారికి దుర్వాసన తప్పటం లేదు. గతంలో కొందరు కొన్ని గ్రామాలను దత్తత తీసుకున్నామని ప్రకటనలు చేసినప్పటికీ ఆ గ్రామాల్లో కూడా పారిశుధ్యం కనపడకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలని మంత్రి పార్థసారథి ఆదేశాలు జారీ చేయుగా కొన్ని గ్రామాల్లో చేపట్టారు. రక్షిత మంచినీటి పథకానికి సంబంధించిన పైపులైన్లు లీకైనప్పటికీ పంచాయతీలు పట్టించుకోకపోవడంతో కలుషిత నీరు వస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు డ్రైనేజీ సౌకర్యం కూడా లేకపోవడంతో అపరశుభ్రత కొట్టొచ్చినట్లు కనబడుతోంది. దీనిపై కూడా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అందరికీ మరుగుదొడ్లు మంజూరు చేయాలని మండల గ్రామస్థాయిలలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా చాలామంది మరుగుదొడ్లు నిర్మాణం చేసుకోలేకపోతున్నారని పలువురు అంటున్నారు. మరుగుదొడ్ల కోసం ఎంతో మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదని కావటం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రభుత్వమే టెండర్ రూపంలో కాంట్రాక్టర్ల ద్వారా కట్టించాలని అప్పుడే మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిస్థాయిలో జరుగుతుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కుటుంబాలలో ప్రభుత్వం ఇచ్చే 15 వేల రూపాయలు మరుగుదొడ్డి నిర్మాణానికి నరిపోకపోవడంతో కట్టుకోవటానికి కూడా వెనకాడుతున్నారని అందువల్ల ప్రభుత్వం నిరుపేదలందరికీ మరుగుదొడ్ల నిర్మాణం చేయించాలని పలువురు కోరుతున్నారు.

# త్వరలోనే రేషన్ కార్డుల పంపిణీ

## - తోట సీతారామలక్ష్మి.

భీమవరం ఆగష్టు 6 ప్రభాతవార్త :భీమవరం పట్టణం తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మద్దుల రాము ఆధ్వర్యంలో భీమవరం టౌన్ 28,26 వార్డులలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ పోలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 25వ తేదీ నుండి స్మార్ట్ రేషన్ కార్డులు కూటమి ప్రభుత్వం పంపిణీ చేయనున్నదని తెలిపారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏపీ మహిళా సాధికార సహకార చైర్మన్ పీతల సుజాత మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలను దివాలా తీయించి అవినీతికి పాల్పడి అక్రమంగా సంపదను దోచుకున్నారని నిధులు కొరతఉన్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంవత్సర పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తున్నామన్నారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ స్థానికుల సమస్యలను తెలుసుకునేందుకే ఈకార్యక్రమం నిర్వహిస్తున్నామని స్థానిక వార్డుల్లోని డ్రైనేజీ శానిటేషన్ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీ నుండి ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ



వైస్ చైర్మన్ గనిరెడ్డి త్రినాథ్ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి మైలబత్తుల ఐజాక్ బాబు రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్ పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు మద్దుల రాము చెల్లబోయిన గోవింద్ టిడిపి నాయకులు ఎద్దు యేసుపాదం ఎండి నౌషాద్ గంటా త్రిమూర్తులు కోళ్ల నాగబాబు కోంద్రు శ్రీనివాస్ మాంతి గణపతి గోలగాని రమేష్ యలమంచిలి శ్రీనివాస్ మరపట్ల శ్యాంబాబు మల్లువలస రాము పడమట నరసింహమూర్తి కొత్తపల్లి అప్పలరాజు వేగేశ్న సుబ్బరాజు నేదునూరి గంగాధర్ తిలక్ మండవల్లి ఈశ్వర్ నల్లం గంగాధర్ ములుగుర్తి శ్రీనివాస్ ఎండి షాబు ఎండి ఫిరోజ్ బండి రాజేష్ సయ్యద్ నసీమా బేగం ఎండి షబీనా గంధం రాధ గుల్లంకి శ్రీదేవి క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు వార్డ్ కమిటీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## తొలి అడుగులోనే కూటమి సూపర్ సక్సెస్




నరసాపురం ప్రభాతవార్త : సుపరిపాలనా తొలి అడుగు నరసాపురం నియోజవర్గం పట్టణంలో ఐదవ వార్డుకార్యక్రమంలో సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కూటమిపాలన విజయకేతనాన్ని వివరిస్తూ ప్రజల వద్దకు తిరుగుతూ కార్యక్రమాలు వార్డుల్లో నిర్వహించారు. రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు కొప్పాడ సత్యనారాయణ సంసాని మూర్తి దివి వెంకటేశ్వరరావు భారత్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల హామీ నిలబెట్టుకున్న మంత్రి

చాట్రాయి, ఆగస్టు 6, ప్రభాతవార్త : పెండింగ్ లో ఉన్న గృహ నిర్మాణ బిల్లులు అధికారంలోకి రాగానే అందజేస్తామన్న హామీని మంత్రి కొలుసు పార్థసారథి నిలబెట్టుకున్నారని తెలుగుదేశం పార్టీ చాట్రాయి మండల అధ్యక్షులు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు వర్షం వ్యక్తం చేశారు. ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం నూజివీడు నియోజకవర్గంలో 2014-2019 ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ లో గృహాలు నిర్మించుకొని బిల్లులు పెండింగ్ ఉన్న లబ్ధిదారులు 2024ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఉన్న కొలుసు పార్థసారథి కి విన్నవించగా ఎన్నికల అనంతరం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడగా మంత్రి మాట నిలబెట్టుకున్నారని ఇది నిరుపేద లబ్ధిదారులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాలమంత్రి గా కొలుసు పార్థసారథి ఇచ్చిన మాట ప్రకారం బిల్లులు చెల్లించడం జరుగుతున్నదని మంత్రి లబ్ధిదారులు తరపున చాట్రాయి మండలం నుండి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అయన తెలియజేశారు.





వానాకాలంలో ఈ ఎండాకాలం రోజురోజుకు ఎండలు తీవ్రత. దీంతో ఉదయం 11 గంటల నుంచి నాలుగు గంటల వరకు వీధులన్నీ ఖాళీగానే ఉంటున్నాయి. మే నెలలోనూ రోహిణి కార్తిలో కూడా ఇలా లేదని జనం గగ్గోలు పె డుతున్నారు. నరసాపురంలో బుధవారం నాటి పరిస్థితి ఇది.
ప్రభాతవార్త నరసాపురం

# ప్రతి ఇంటా ఎగరాలి మన జాతీయ జెండా

## జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్

ఏలూరు, ఆగస్టు, 6 : ప్రభాత వార్త : 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 5 నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ శ్రీమతి ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ గారు ర్యాలీని ప్రారంభించి, ప్రసంగించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా అనేది కేవలం జెండా ఎగరవేసే కార్యక్రమం కాదు, దేశభక్తిని వ్యక్తీకరించే మహోత్సవం," అని పేర్కొన్నారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం ద్వారా మనం దేశాన్ని ప్రేమిస్తున్నామన్న సందేశం ప్రపంచానికి తెలియజేయడమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఆమె వివరించారు. ప్రభుత్వ శాఖలపై త్రివర్ణ పతాకాల ఆవిష్కరణ, పాఠశాలలు, గ్రామ సచివాలయాలు,



అంగన్వాడీ కేంద్రాలపై పతాకాల ఎగురవేత, ప్రజల్లో చైతన్యం కోసం ర్యాలీలు, పాటల పోటీలు, నినాద కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని త్రివర్ణ పతాకాన్ని గౌరవంగా ఎగురవేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధికారులు ర్యాలీలో పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ బ్యాలెట్ క్లియర్

## - రెండోసారి ఎన్నికైన పూరిల్ల, నారిన నాలుగు పదవులు ఏకగ్రీవం



నరసాపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త :ఈనెల 13వ తేదీన జరగబోయే నరసాపురం బార్ అసోసియేషన్ ఎన్నికల్లో 4పదవులకు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి మరియు సీనియర్ న్యాయవాది నల్లిమిల్లి జోసెఫ్ తెలిపారు.. ఎన్నికల్లో పోటీ చేసేందుకు దాఖలు అయిన నామినేషన్ పత్రాలను బుధవారం ఆయన పరిశీలించారు.. నామినేషన్ పత్రాలు అన్నీ సక్రమంగా ఉన్నాయని ఆయన వెల్లడించారు... బార్ అసోసియేషన్ కోశాధికారి గా పూరిళ్ళ శ్రీనివాస్, లైబ్రరీ కార్యదర్శి గా నారిన శ్రీనివాసరావు, మహిళా ప్రతినిధి గా గోపిరెడ్డి మణి, మహిళా కార్యవర్గ సభ్యురాలిగా ఓసూరి జ్యోతి మాంగల్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని జోసెఫ్ తెలిపారు.. నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకోవడానికి ఈ నెల 7 తేదీ సాయంత్రం 4 గంటల వరకు గడువు ఉందని ఆయన వివరించారు. అధ్యక్ష పదవికి గన్నాబత్తుల మత్స్య వల్లభరావు,బూసి విశ్వేశ్వర రావు, ముఖాముఖి తలపడుతున్నారు. ఉపాధ్యక్ష పదవికి యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, ప్రధాన కార్యదర్శి పదవికి విన్నా సూర్యప్రకాష రావు, గోడి సత్యనారాయణ, రొక్కాల గ్లాడ్ స్టన్ కుమార్, జాయింట్ సెక్రటరీ పదవికి సోడదాసి శ్రీధర్, నక్కా ఆనంద్ బాబు, సాంస్కృతిక, క్రీడల కార్యదర్శి పదవికి సోడదాసి శ్రీధర్, రాయసం రాధారాణి, సీనియర్ కార్యవర్గ సభ్యులు పదవికి తంగెళ్ళ వెంకటేశ్వరరావు, దేవ రంజిత్ కుమార్,బోడపాటి నారాయణ స్వామి, కొల్లా బత్తుల చంద్రశేఖర్, రెండు సంవత్సరాల స్టాండింగ్ కార్యవర్గ సభ్యుల పదవికి కొప్పర్తి వెంకట కృష్ణమూర్తి, పులపర్తి హర్షవర్ధన్, గోరింకల వినోద్ కుమార్, కొల్లాటి ఆదినారాయణ,కంభాల స్వర్ణ పోటీ పడుతున్నారని జోసెఫ్ వెల్లడించారు..

# కళాశాలబస్సు డ్రైవర్లకు కౌన్సిలింగ్

ఆగిరిపల్లి ఆగస్టు 6 ప్రభాతవార్త. ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ,నూజివీడు డిఎస్పికె వి వి ఎన్ వి ప్రసాద్ యొక్క ఆదేశాలపై నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ కె రామకృష్ణ ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ వారి యొక్క సిబ్బంది తో కలిసి ఆగిరిపల్లి NRI ఇంజిరింగ్ కాలేజీ బస్ డ్రైవర్స్ కు రహదారి ప్రమాదాల నివారణ కొరకు కాలేజీ మరియు స్కూల్ బస్ డ్రైవర్లు కు కౌన్సిలింగ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా బస్సు డ్రైవర్లతో నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ కాలేజీ బస్సులను నడిపే డ్రైవర్లు ఎల్లవేళలా కండిషన్లో ఉండేలాగా చూసుకోవాలని కాలేజీ విద్యార్థిని విద్యార్థులను తరలించే సమయాలలో వేగంగా కాకుండా రహదారిని బట్టి ప్రయాణాలను కొనసాగించాలని,కాలేజీలో చదివే విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు వారి యొక్క పిల్లల యొక్క భవిష్యత్తును మీ చేతుల్లో ఉంచారు అన్న సంగతిని మరిచిపోవద్దని,కాలేజీ కి సంబంధించిన బస్సులు రోడ్డుపై అడ్డదిడ్డంగా పెట్టకుండా ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా విద్యార్థిని విద్యార్థులను బస్సులో ఎక్కించుకొని వారి యొక్క గమ్య స్థానాలకు సురక్షితంగా చేర్చాలని, బస్సు డ్రైవర్లు డ్రైవింగ్ చేసే సమయాలలో మద్యం సేవించరాదని అలా సేవించిన ఎడల డ్రైవర్ల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎప్పటి కప్పుడు బస్సు యొక్క స్థితిగతులను గురించి యాజమాన్యాలతో మాట్లాడుతూ అవసరమైనటు వంటి రిపేర్ లను మరియు టైర్లు సురక్షితంగా ఉన్నవి లేనిదే అని ప్రతిరోజు గమనించు కోవలని డ్రైవర్లకు తగిన సూచనలు



మరియు సలహాలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ పోలీస్ సిబ్బంది, ఎన్నారైఇంజీరింగ్ కాలేజీ బస్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# చాట్రాయి సహకార సంఘ అధ్యక్షుడుగా రామ్మోహన్ రావు

చాట్రాయి,ఆగష్టు6,ప్రభాతవార్త : మండల కేంద్రమైన చాట్రైస్ సహకార సంఘ అధ్యక్షుడుగా తుమ్మల రామ్మోహన్ రావు( రాంబాబు) ను జనసేన పార్టీ తరపున ఎంపిక చేశారు. ఈ మేరకు జనసేన నూజివీడు నియోజకవర్గ ఇన్చార్జ్ బర్మా ఫణి బాబు మంత్రి కొలుసు పార్థసారథి ద్వారా నియమించినట్లు తెలిసింది. జనసేన పార్టీ నుండి సహకార సంఘ అధ్యక్షుడుగా తనను నియమించినందుకు మంత్రి పార్థసారథి కి, జనసేన ఇంచార్జ్ బర్మా ఫణి బాబుకు, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రాంబాబు తెలిపారు.



# వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా నోడల్ అధికారి రవికుమార్

మొగల్తూరు ఆగస్టు 6 (ప్రభాతవార్త ) మొగల్తూరు పంచాయతీ పరిధిలో మూడవ సచివాలయంలో నందు జరుగుతున్న ఫ్యామిలీ ఫిజియేషన్ వైద్య శిబిరాన్ని పశ్చిమగోదావరి జిల్లా ఫ్యామిలీ ఫిజియేషన్ ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ డాక్టర్ గులాం రవికుమార్ బుధవారం వైద్య శిబిరాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరం ద్వారా రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి డాక్టర్ కందుల పార్టీ లక్ష్మీపార్వతిని అడిగి తెలుసుకుని, ప్రతి ఒక్క వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని ఆయన తెలియజేశారు , ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం



ఎం ఎల్ హెచ్ పి. హెచ్ పి, ఆశ, వర్కర్లు మరియు సిబ్బంది ఉన్నారు.

# ఈనెల 13 న ఎంపీడీవో కార్యాలయం నందు సర్వసభ్య సమావేశం

మొగల్తూరు ఆగస్టు 6 ( ప్రభాతవార్త) మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందుసర్వసభ్య సమావేశం ఎంపీపీ అందే సూర్యవతి, భుజంగరావు అధ్యక్షతన, 13వ తేదీ బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏర్పాటు చేసినట్లు మొగల్తూరు ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి బుధవారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలియజేశారు. ఈ సమావేశమునకు మొగల్తూరు మండలంలో ప్రజా ప్రతినిధులు సంబంధిత ప్రభుత్వ శాఖ అధికారులు విధిగా హాజరు కావలసినదిగా ఆయన కోరారు.

# పోడూరు దేవస్థాన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

పోడూరు,ఆగస్టు 06,ప్రభాత వార్త: మండలంలోని పోడూరు గ్రామం నందు ప్రముఖ పవిత్ర క్షేత్రమైన శ్రీ ముల్లేశ్వర, శ్రీ రాజేశ్వర, శ్రీ కేశవస్వామివార్ల దేవస్థాన ధర్మకర్తల మండలి నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం మంగళవారంనాడు గ్రామస్థుల, నాయకుల, భక్తజన సమూహం మధ్య అత్యంత వైభవంగా, విశిష్టంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో కోనూరి వెంకట రామ సత్య సూర్యనారాయణరాజు ధర్మకర్తల మండలి చైర్మన్ గా ప్రమాణ స్వీకరించగా, ట్రస్టీలుగా ముప్పన గౌరీ శ్రీదేవి, దండు సూర్యనారాయణరాజు, కేత సత్యవతి, గుడిమెట్ల ఆటగంగ, మీసాల సత్యవతి, నల్లా శ్రీనివాసరావు, వాడపల్లి పద్మకళ, తుమ్మలపల్లి సత్యనారాయణ ప్రమాణం చేశారు. ఎక్స్అఫీషియో సభ్యుడిగా వాడపల్లి శ్రీమన్నారాయణ ఆచార్యులు ఉన్నారు. ఈ



ప్రమాణ స్వీకారాన్ని దేవదారు తనిఖీదారు ఇన్స్పెక్టర్ వర్ధినీడి వెంకటేశ్వరరావు అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ ఈవో గుబ్బల రామ పెద్దింట్ల రావు పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా సాగింది. ఈ సందర్భంగా స్వామివార్లకు విశేష పూజలు, హోమాలు, మంత్రోచ్చారణల నడుమ శుద్ధి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అనంతరం చైర్మన్ మరియు కమిటీ సభ్యులను గ్రామ పెద్దలు, నాయకులు, అభిమానులు శాలువాలతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రరాజు రవిరాజు,టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ రుద్రరాజు రమేష్ రాజు,సర్పంచి శెట్టిబత్తుల సువర్ణ రాజు,ఎంపీటీసీ సభ్యుడు పోడూరి నాగరాజు,ఉప సర్పంచ్ శీలబోయిన జయ రామకృష్ణ,సొసైటీ చైర్మన్ దొమ్మేటి పురుషోత్తం ,డైరెక్టర్లు తోలేటి వేణు, శ్రీనివాసరాజుమాజీ సర్పంచులు కుసుమే మోసేను, రుద్రరాజు సుజాత,దేవస్థానం మాజీ చైర్మన్ దంపతులు పోడూరు సాయిబాబా, సీతాదేవి ,నీటి సంఘం మాజీ అధ్యక్షుడు రుద్రరాజు వరహాలరాజు జనసేన, బీజేపీ నాయకులు, టిడిపి గ్రామ అధ్యక్షుడు బొంతు కాశీ విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి కుసుమే శ్రీకాంత్, పలువురు గ్రామస్తులు, భక్తజనం పాల్గొన్నారు.

### మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పై హర్షం

### భూపతి రాజు రాధా దేవి,



పెనుమంట్ర–ప్రభాతవార్త :రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఈ నెల–15 నుంచి ప్రారంభించాలని బుధవారం క్యాబినెట్ సమావేశంలో ఆమోదించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకి మహిళలు తరఫున పెనుమంట్ర మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు భూపతి రాజు రాధా దేవి హర్షం వ్యక్తం చేశారు.

# ముప్పార్తిపాడు పాఠశాలల కు దాతలు సహకారం

ఆత్తిలి – ఆగష్టు 6( ప్రభాత వార్త )( గణపవరం ):ముప్పర్తిపాడు గ్రామంలోని ఎంపియూ పి, ఎంపీపీస్ నెంబర్ 2 పాఠశాలల విద్యార్థులందరికీ .30,500 రూపాయలు వెచ్చించి వైట్ అండ్ వైట్ యూనిఫామ్ క్లాత్ఈదర శ్రీహరి జ్ఞాపకార్థం ఈదర ఆనందరావు , ప్రేమావతి దంపతులు అందించారు. ఈ కార్యక్రమంలో గణపవరం మండల విద్యాశాఖ అధికారి గొర్రెల బాలయ్య , ముపర్తిపాడు గ్రామ సర్పంచ్ కర్రీ రాధా లక్ష్మి శ్రీనివాసరెడ్డి, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ జానకి నాగ వెంకటరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ కొప్పాక విశ్వేశ్వర రావు, గ్రామ విద్యాదాత అల్లూరి బదరి నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా లక్ష్మీ నరసింహ మూల మంత్ర హోమం

## స్వామివార్లకు పవిత్రములు సమర్పణ

ఆగిరిపల్లి ఆగస్టు 6 ప్రభాతవార్త : శ్రీ శోభనా చల వ్యాగ్ర లక్ష్మీనరసింహస్వామి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా మూడో రోజు ద్వాదశి బుధవారం ఉదయం స్వామివారికి విశేష అర్చన చతుర్దశ కలశారాధన విశేషఅలంకరణ శ్రీ లక్ష్మీనరసింహ సుదర్శన మూలమంత్ర హోమం శ్రీ స్వయం వక్త శోభనాచల వ్యాగ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి కు, దిగువ సన్నిధి శ్రీ స్వామివార్లకు ఉపాలయమూర్తులకు పవిత్రములు సమర్పణ సాయంత్రం నవ కుంభారాధన పరమాత్మ పూర్వక మహా శాంతి హోమము నిర్వహించారు. గురువారం ఉదయం మహా పూర్ణాహుతి శాంతి కల్యాణములు నిర్వహించ బడునని కార్య నిర్వహణ అధికారి సిహెచ్ సాయి తెలిపారు. ఈ కార్యక్రమంలు కార్య నిర్వహణ అధికారి సిహెచ్ సాయి పర్యవేక్షణలో వేదాంతం గోపాలకృష్ణమాచార్యులు రాజగోపాల చక్రవర్తి వారల యజ్ఞక నిర్వహణలో ఆల య ప్రధాన అర్చకులు వేదాంతం శేషుబాబు , గుడిపూడి అనంతకృష్ణ, లీల మనోహర్ ప్రసాద్ నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి - ఎస్ఐ క్రాంతి కుమార్

జీలుగుమిల్లి, ఆగస్టు–06, ప్రభాతవార్త,: విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని జీలుగుమిల్లి ఎస్ఐ వాసం క్రాంతి కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రం జీలుగుమిల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల హాస్టల్లో విద్యార్థులకు ఫోక్సో చట్టాలు, మాదకద్రవ్యాలు నిరోధం, సైబర్ నేరాల మీద విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి



మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులతో ఫోన్లో మాట్లాడకూడదు అన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగంపై పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల సమస్యలపై మంత్రిని కలిసిన సిపిఎం నాయకులు

వేలేరుపాడు, ఆగస్టు 6,ప్రభాత వార్త : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వెలేరుపాడు కుక్కునూరు మండలాల సిపిఎం పార్టీ నాయకులు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడుని సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో బుధవారం కలిశారు. మంత్రి కి పోలవరం నిర్వాసితుల సమస్యలను వివరించి, నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని వినత పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు.



# రైతులు నానో ఎరువులు వాడండి

ఆత్తిలి– ఆగష్టు 6 ( ప్రభాత వార్త): అత్తిలి మండలం ఆరవల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకు లు ఎంవి రమేష్ మాట్లాడుతూ రైతులందరూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకోవాలని, పురుగుమందులు పిచికారి చేయడంలో సాంప్రదాయ ఎరువులకు భిన్నంగా నానో యూరియా, నానో డిఏపి వాడాలని రైతులకు తెలియజేశారు. రైతులందరూ క్రాప్ ఇన్సూరెన్స్ పంటల బీమా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి టి కె. రాజేష్, కూటమి నాయకులు, గ్రామ వ్యవసాయ



సహాయకులు గాయత్రి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

### నరసాపురం – భీమవరం – రాజమండ్రి

### రైలు పునర్దురించాలని వినతి



భీమవరం ఆగష్టు 6 ప్రభాతవార్త : ఎంతోమందికి ఉపయోగకరంగా ఉండే నరసాపురం – భీమవరం – రాజమండ్రి రైలును పునర్దరించాలని శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మను మంగళవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. ఏడాది కాలంలో కేంద్ర సహాయ మంత్రి రోడ్ల నిర్మాణాలకు, ఫ్లైఓవర్ నిర్మాణాలకు ఎంతో నిధులను మంజూరు చేసి వాటి నిర్మాణాన్ని కూడా చేస్తున్నారని, ఇటీవలే అరుణాచలంకు ప్రతి బుధవారం ఒక ప్రత్యేక రైలు కు ఏర్పాటు చేశారని అన్నారు. నిత్యం రాజమండ్రి ప్రయాణించే స్థానిక ప్రజలు ఈ రైలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారణాసి కి కూడా ఒక రైలు సదుపాయాన్ని కల్పించాలని కోరుతున్నామని అన్నారు.

# నకిలీ మద్యం మాఫియా ముగిసిన ముద్దాయిల విచారణ

పాలకొల్లు,ఆగస్టు 06,ప్రభాత వార్త: పాలకొల్లులో వెలుగులోకి వచ్చిన నకిలీ మద్యం తయారీ, సరఫరా కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితులైన జి. మల్లికార్జున రావు కృష్ణా ఫార్మా, హైదరాబాద్ ,చరణ్ జిత్ సింగ్ సేథీ ఎమ్ డి నవ్య ఇన్రా, ఎనర్జీ సొల్యూషన్స్, మరియు రుత్తల శ్రీనివాస్ ఎమ్ డి, రాజా ఇన్ ఫ్రా ఎనర్జీ సొల్యూషన్స్ లను పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్, మంగళగిరి మరియు పశ్చిమ గోదావరి జిల్లా డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ల ఆదేశాల మేరకు నిందితులపై పోలీసు కస్టడీ విచారణ నిర్వహించబడింది. ఈ విచారణలో నకిలీ మద్యం తయారీకి సంబంధించి పలు కీలక సమాచారం, ఆర్థిక లావాదేవీలు, మరియు ఇతర మద్దతుదారుల వివరాలు సేకరించగలిగినట్టు తెలుస్తోంది. కస్టడీ విచారణలో అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ కె.వి.ఎన్. ప్రభు కుమార్, ఇంచార్జ్ అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం. శ్రీనివాస్ రావు విచారణ అనంతరం ముగ్గురు నిందితులను జ్యుడీషియల్ కస్టడీకి అప్పగించారు. ఈ సందర్భంగా పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ మాట్లాడుతూ



విచారణ వేగంగా కొనసాగుతోంది. త్వరలోనే పూర్తి నివేదిక సిద్ధం చేసి చార్జిషీట్ దాఖలు చేస్తాం. ఈ కేసులో మరికొంతమంది పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.

# పి ఆర్ టి యు ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమం

అత్తిలి– ఆగస్టు6 ( ప్రభాతవార్త): అత్తిలి మండలంలోని ఉన్నత పాఠశాలలో పిఆర్టియు సభ్యత్వ కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆ సంఘం జిల్లా అధ్య సిహెచ్ చలం, ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసరావు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం మెమో 57ను అమలు చేయాలని, కోర్టు ఉత్తర్వులు ప్రకారం 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ అమలు చేయాలని, 11వ పిఆర్సి బకాయిలు చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయులకు బోధ నేతర పనుల నుండి మినహాయించాలని, తరగతి బోధనకే పరిమితం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ టి. గణపతి, జిల్లా కార్యదర్శి జి రాజేష్ కుమార్, మండల అధ్యక్షుడు బి



ప్రసన్నకుమార్, కార్యదర్శి టీ చిరంజీవి మిత్ర,జిల్లా కార్యదర్శి పి చంద్రశేఖర్, రావి శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ పక్షోత్సవాల బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం ఆగష్టు 6 ప్రభాతవార్త : మన భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర ప్రపంచంలోనే గుర్తింపు పొందిందని, సమర యోధుల చరిత్ర అజరామమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. క్విట్ ఇండియా స్థూప పునః నిర్మాణ కమిటీ, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న స్వాతంత్ర్య దినోత్సవ పక్షోత్సవాల బ్రోచర్ ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగవరం ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించి మాట్లాడారు. అటువంటి అమర వీరుల చరిత్రను భావితరాలకు తెలియజేయడానికి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను



పక్షోత్సవాలుగా నిర్వహించడం అభినందనీయమన్నారు. పక్షోత్సవ కమిటీ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 7 నుంచి 17వ తేదీ క్విట్ ఇండియా దినోత్సవం వరకు ఆయా కళాశాల, పాఠశాలలో గ్రామాల్లో పట్టణాల్లో నిర్వహిస్తామని, విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. 17వ తేదీన ముగింపు వేడుకలను నిర్వహిస్తామని, గెలుపొందిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలను అందిస్తామని తెలిపారు. 7న క్విట్ ఇండియా స్థూపం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు, శివకవి సాంబ శివమూర్తి, బ్యాంక్ బాబీ, ఆకుల కృష్ణ, సుంకర మణికంఠ, కఠారి ప్రభాకర్, రెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో ఉన్నత స్థితికి చేరాలి

అత్తిలి –ఆగస్టు 6 (ప్రభాతవార్త)( గణపవరం): దాతలు అందజేసే సహకారంతో విద్యార్థులు మరింత ఉన్నత స్థితికి చేరాలని గణపవరం మండల విద్యాధికారి జి బాలయ్య అన్నారు. మండలంలోని ముప్పర్తిపాడు యూపీ పాఠశాలలో విద్యార్థులకు దాతలు సహకారంతో అందజేసిన నూతన వస్త్రాలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమమున పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు కార్యక్రమం అనంతరం మండల విద్యాధికారి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.



# ఎనలేని సంతృప్తి ఇచ్చే రక్తదానం : చిరంజీవి




రక్తదానం ఎనలేని సంతృప్తిని ఇస్తుంది. రక్తదానం అనగానే నా పేరు గుర్తుకు రావడం ఎన్నో జన్మల పుణ్యఫలం: మెగాస్టార్ చిరంజీవి 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని ఫీనిక్స్ ఫౌండేషన్, చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా మెగా బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సూపర్ హీరో తేజా సజ్జా, హీరోయిన్సంయుక్త అతిథులుగా హాజరయ్యారు. ఈరోజు నిర్వహిస్తున్న రక్తదాన కార్యక్రమంలో 800 మంది రక్తదానం చేస్తున్నారు. సేకరించిన రక్తాన్ని ఇండియన్ ఆర్మీకి డొనేట్ చేయనున్నారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, ఈ అద్భుతమైన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక నమస్కారాలు. నాకు అత్యంత ఆప్తుడైన సురేష్ చుక్కపల్లి వారు చేస్తున్న అనేక సామాజిక కార్యక్రమాలతో పాటు గత రెండేళ్లుగా ఈ బ్లడ్ డొనేషన్ కూడా మొదలుపెట్టి నా హృదయానికి మరింత దగ్గర అయ్యారు. ఇంత చక్కటి కార్యక్రమం చేస్తున్న నా మిత్రుడు సురేష్‌కి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమానికి విచ్చేయడమే కాకుండా బ్లడ్ డొనేట్ చేసిన బిడ్డ లాంటి తేజకి హృదయపూర్వక ధన్యవాదాలు. ఇప్పుడే కాదు తన ఎన్నోసార్లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సంయుక్తకి, చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవికి మిగతా అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. రక్తదానం చేస్తున్న దాతలు అందరికీ నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. రక్తదానం చేయడం అనేది ఎనలేని సంతృప్తిని ఇస్తుంది. దాని వలన ఒక ప్రాణం నిలబడుతుంది. నేను ఇది ఎన్నో ఏళ్లుగా అనుభవిస్తున్న గొప్ప ఫీలింగ్. రక్తదానం గురించి నేను ఎన్నోసార్లు చెప్పాను. కానీ కొత్త జనరేషన్ కొత్త యువత వస్తుంది కాబట్టి ఈ విషయాన్ని మళ్లీ మళ్లీ చెప్పాల్సిన ఆవశ్యకత ఉంది. ఒక జర్నలిస్ట్ రాసిన ఆర్టికల్ చదివిన తర్వాతే నాకు బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే ఆలోచన వచ్చింది.

ఆయనను ఇప్పటివరకూ చూడలేదు కానీ, ఎప్పుడూ గుర్తుచేసుకుంటూనే ఉంటాను. దాదాపు 27 ఏళ్ల క్రితం రక్తం దొరకక అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిసిన తర్వాత ఎందుకు రక్తం దొరకడం లేదు అనే ఒక ఆలోచన నన్ను ఎప్పుడు తొలుస్తూ ఉండేది. మన అభిమానుల్ని బ్లడ్ డొనేషన్ వైపు మళ్లించగలిగితే గనుక ఒక అత్యంత శక్తివంతమైన సామాజిక సేవ వైపు నడిపినట్లుగా ఉంటుందని, దాని ద్వారా వారికి కూడా ఒక మంచి సంతృప్తి వస్తుంది కదా, ఒక మంచి పనికి నాంది పలికిన వాడిని అవుతానని ఆరోజు ఇచ్చిన పిలుపు.. ఈరోజు లక్షల మంది రక్తదానం వైపు కదిలించింది. ఇది నాకు చాలా గర్వకారణంగా ఉంది. రక్తదానం అనగానే నా పేరు స్ఫురించడం అనేది దేవుడు నాకు ఇచ్చిన గొప్ప అవకాశం గా భావిస్తున్నాను. ఎన్నో జన్మలుగా చేసిన పుణ్యఫలంగా భావిస్తున్నాను.హీరో తేజ సజ్జామాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవికి, ఈ కార్యక్రమానికివిచ్చేసిన అందరికీ నమస్కారం. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టిన సురేష్ చుక్కపల్లికి హృదయపూర్వక ధన్యవాదాలు. రక్తదాతలందరికీ ధన్యవాదాలు అన్నారు. హీరోయిన్ సంయుక్త మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులకు ధన్యవాదాలు. నేను చిరంజీవి కి పెద్ద అభిమానిని. ఆయనతో ఈ వేదిక పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈరోజు ఇంతమందిరక్తదానం చేయడానికి మూల కారణమైన చిరంజీవి కి ధన్యవాదాలు. ఫీనిక్స్ గ్రూప్‌ఛైర్మన్‌సురేష్ చుక్కపల్లి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మాఅన్నచిరంజీవి, తేజ, సంయుక్త అందరికీ ధన్యవాదాలు.



## ప్రభాస్ హారర్ సినిమాకి షాకింగ్ రన్ టైంతో ఫుటేజ్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో తన కెరీర్ లో ఫస్ట్ ఎవర్ హారర్ సినిమాగా చేస్తున్న చిత్రం 'ది రాజా సాబ్" కూడా ఒకటి. దర్శకుడు మారుతీతో చేస్తున్న ఈ సినిమా పట్ల కూడా ఇపుడు మంచి హైప్ నెలకొనగా చిత్ర యూనిట్ సినిమా ఆఖరి దశకి తీసుకొస్తున్నారు. అయితే ఇది వరకు తెరకెక్కించిన ఫుటేజ్ మొత్తంపై నిర్మాత రివీల్ చేసిన అంశం ఒకింత షాకింగ్ అని చెప్పాలి.మరి అంత ఫుటేజ్ నుంచి ఎలాంటి సన్నివేశాలు తీసి విడుదల చేస్తారో చూడాలి. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో టీజీ విశ్వప్రసాద్ నిర్మాణం వహిస్తున్నారు .

# 'బ్యాడ్‌గర్ల్జ్ టైటిల్ లాంచ్




30 రోజుల్లో ప్రేమించడంఎలా నినవాతో వంచి జయాన్ని అందుకున్న డైరెక్టర్‌మున్నా ధులిపూడి నుంచి వస్తున్నమరో చిత్రం 'బ్యాడ్ గార్ల్జ్. కానీ లా మంచోళ్లు అనేది ట్యాగ్ లైన్. అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ చిత్రంలో రోహన్ సూర్య, ఎాంఖంఎ్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. నీలి నీలి ఆకాశం క్రియేషన్స్, ప్రశ్విత ఎంటర్ టైన్‌మెంట్, ఎన్‌వీఎల్ క్రియే షన్స్ బ్యానర్స్‌పై శశిధర్ నల్లా, ఎమ్మాడి సోమ నర్స య్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్‌ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ విన్నర్ లిరిసిస్ట్ చంద్రబోస్ సాహిత్యం అందిస్తున్నఈచిత్రానికి అనూప్‌రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంటైటిల్ మోషన్ పోస్టం ్ను ప్రసాద్ ల్యాబ్‌లో నిర్వహించిన'గ్రాండ్ ప్రెస్‌మీట్‌లో దర్శకులు చందూ మొండేటి, శివ నిర్వాణ, కృష్ణ చైతన్య ముఖ్య అతిథులుగా పాల్గొని రివీల్ చేశారు. డైరెక్టర్ కృష్ణచైతన్య మాట్లాడుతూ ,మున్నా చాలా సరదాగా ఉంటాడు. చాలా కొద్ది మంది దర్శకులే కొత్తవాళ్లని పెట్టుకుని సినిమా చేస్తారు. నా మిత్రుడు మున్నా కష్టానికి తగిన ఫలితం రావాలి. అనూప్ రూబెన్స్ మ్యూజిక్ అద్భు తంగా ఉంటుంది. చంద్ర బోస్ పేరు ఉంటే చాలు. మెయిన్ 15 ఏళ్ల క్రితమే హీరో అవుతా అని చెప్పాడు. డైరెక్టర్ పవన్‌కి అప్పగించి నటుడిని చేశా. అక్కడి నుంచి మంచి క్యారెక్టర్స్ చేస్తూ ఇక్కడి వరకు వచ్చాడు. టీమ్ మొత్తానికి ఆల్ ది బెస్ట్‌శివ నిర్వాణ మాట్లాడుతూ, బ్యాడ్ గాల్స్ మూవీ మంచి సక్సెస్ సాధించాలి. టీమ్ మొత్తానికి ఆల్‌ది బెస్ట్. నలుగురు కొత్త అమ్మాయిలను పెట్టి చేయడం నిజంగా సాహసమే. ఇంత యంగ్ టాలెంట్‌తో కాన్సెప్ట్ ఫిల్మ్‌ను తీస్తున్న మున్నా ముక్కుసూటి మనిషి. ఈ సినిమా అతడికి మంచి విజయాన్ని అందిస్తుంది. నిర్మాతలందరికీ మంచి డబ్బులు రావాలి. ఈ సినిమాకు రెండు మెయిన్ పిల్లర్స్ అనూప్, చంద్రబోస్. నీలి నీలి ఆకాశం ఎంతగానో వైరల్ అయింది. ఒక పాటతోనే మున్నా అందరికీ తెలిశాడు. అలాంటి పాట ఈ సినిమాలో కూడా ఒకటి ఉంది. ఈసినిమా మంచి విజయం సాధించాలి.కమెడియన్ భద్రం మాట్లాడుతూ, . ఈ సినిమా అందరికీ మంచి గుర్తింపు తీసుకురావాలని కోరుకుంటున్నా అని అన్నారు. డైరెక్టర్ చందూ మొండేటి మాట్లాడుతూ, ఈ సినిమాలో ఈ సినిమా పెద్దహిట్ అవ్వాలి.అందరికీ ఆల్‌ది బెస్ట్ అని అన్నారు.మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ 30రోజుల్లో ప్రేమించడం ఎలా తర్వాత నేను మున్నాగారితో కలిసి వర్క్ చేస్తున్నా. ఈ సినిమా కూడా అద్భుతమైన చిత్రం అవుతుంది. నీలినీలి ఆకాశం బ్యానర్‌లో మున్నాతో కలిసి పని చేయడం సంతోషంగా ఉంది. ఆల్ ది బెస్ట్ టు అవర్ టీమ్ అని అన్నారు. . ఈ కథను ఐదారుగురు పెద్ద నిర్మాతలకు చెప్పాను. కొత్త అమ్మాయిలతో మార్కెట్ అవుతుందా అని అడిగారు. అందుకే నేను, నా క్లాస్‌మేట్స్ డబ్బులు పెట్టి ఈ సినిమా తీశాం. బాగా చదువుకున్నవాళ్ల కథ ఇది.అమ్మాయిలను పేరెంట్స్ భయంతో పెంచుతాం. అమ్మాయిలను భయంతో కాదు ధైర్యంతో పెంచాలి అని చెప్పే కథ ఇది. అమ్మాయిలను అమ్మోరులా పెంచాలి. స్కూల్లో అమ్మాయిలను తమను తాము కాపాడుకునే సెల్ఫ్ డిఫెన్స్ ఒక సబ్జెక్ట్‌లా పెట్టాలి. మా మూవీ టీమ్ నుంచి అన్ని రాష్ట్రాల సీఎంలకు, కేంద్రప్రభుత్వానికి రిక్వెస్ట్ చేస్తున్నా. ఈ బ్యానర్ పెట్టడానికి కారణం డైరెక్టర్ మారుతి వాళ్ల స్ఫూర్తితోనే బ్యానర్ పెట్టాం. ట్రైలర్, సాంగ్స్ నచ్చితేనే మా సినిమా చూడండి. నీలినీలి ఆకాశంలాంటి సాంగ్ ఉంది. డైరెక్టర్ బుచ్చిబాబుకు ఈ కథ చెబితే ఇది చిన్నసినిమా కాదు చాలా మంచి సినిమా అవుతుందని ప్రోత్సహించాడు. సుకుమార్ గారికి టైటిల్ చెబితే అదిరిపోయిందన్నారు. ఈ నలుగురు అమ్మాయిలను లైఫ్‌లో మర్చిపోలేను. రేణూ దేశాయ్ గారు ఇందులో ఒక మంచి క్యారెక్టర్ చేశారు. నెక్స్ట్ ఈవెంట్స్‌లో ఆమె పాల్గొంటారు.

# అందరి హృదయాలు దోచే 'బకాసుర రెస్టారెంట్ '

వైవిధ్యమైన పాత్రలతో..
విభిన్న చిత్రాలతో కమెడియన్‌గా, నటుడిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రవీణ్. ఆయన తొలిసారిగా హీరోగా నటిస్తున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్జ్. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం హారర్ థ్రిల్లర్, కామెడీ, ఎమోషన్ అన్నీ రకాల అంశాల మేళవింపుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఎస్‌జే శివ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ నెల 8న చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా నటుడు ప్రవీణ్‌తో జరిపిన ఇంటర్వ్యూ ఇది..

**'బకాసుర రెస్టారెంట్జ్ ఎలాంటి క?**

ఈ సినిమా ఐదు పాత్రలతో నడుస్తుంది. ఇందులో కథను నడిపించే పరమేష్ అనే పాత్రలో నేను కనిపిస్తాను. నా పాత్రలో ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఎమోషన్ కూడా ఉంటుంది. నా పాత్రకు ఉండే ఓ యాంబిషన్ ఎలా ఫుల్‌ఫిల్ అయ్యింది అనేది ఆసక్తికరంగా ఉంటుంది. మీ పాత్ర చుట్టే కథ నడవడం, మీరు హీరోగా నటించడం వల్ల ఎమైనా ప్రెజర్‌గా ఫీలవుతున్నారా? నిజం చెప్పాలంటే ఇది కొంచెం బరువే. పర్‌ఫార్మెన్స్ వైజ్ నాది రెగ్యులర్ పాత్ర కాదు. కథలో హారర్, థ్రిల్లర్, మైథాలజీ ఇలా అన్నీ మిక్స్ అయ్యాయి. ఐదు పాత్రలున్న కథను నడిపించే పాత్ర కావడంతో కాస్త టెన్షన్‌గానే ఉంది. అయితే సినిమాను దర్శకుడుఎంతో క్లారిటీగా తెరకెక్కించాడు.అయితే సినిమానుమంచి ప్రమోషన్‌తో బయటికి తీసుకరావాల్సిన బాధ్యత నాపై ఉంది. ఈ విషయంలోనాకుసినీపరిశ్రమలోని అందరూ సహకరిస్తున్నారు.


ప్రవీణ్

**ఈ సినిమాలో మీ పాత్రలోఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుందా?**

ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటుఎమోషన్‌కూడా ఉంటుంది. నా పాత్రలో ఎమోషన్‌ను పండించడమే నాకు చాలెంజింగ్‌గా అనిపించింది. ఓ పెయిన్‌ఫుల్ ఎమోషన్‌తోనే ఈ కథ ఎండ్ అవుతుంది.

**తిండిబోతు దెయ్యం మిమ్ములను ఇబ్బంది పెడుతుందా?** ఇదొక కాన్సెప్ట్ కథ. ఆ తిండిబోతు దెయ్యం పెట్టే ఇబ్బంది చాలా ఎంటర్‌టైనింగ్‌గా.. ఎమోషన్‌ల్‌గా ఉంటుంది.

**కమెడియన్‌గా హీరోగామారితే కమెడియన్‌గా అవకాశాలురావని అంటుంటారు?**

-అలాంటిదేమీ లేదు. అసలు నేను హీరోగా ఫీలయితే అలాంటి ఫీలింగ్ అందరిలో వస్తుంది. **దిల్ రాజు ఈ సినిమాను పంపిణీ చేస్తున్నారని తెలిసింది?**

-శిరీష్ సినిమా చూసి మంచి కథను ఎంచుకున్నారు అన్నారు. సినిమా ఆయనకు బాగా నచ్చింది. అందుకే ఎస్వీసీ ద్వారా విడుదల చేస్తున్నాం.

**సినిమాలో ఉండే స్పెషాలిటీ ఏమిటి?**

-ముఖ్యంగా పతాక సన్నివేశాలు చాలా ఎమోషనల్‌గా ఉంటాయి. ఈ కైండ్ ఆఫ్ ఎమోషన్ ఈ సినిమాలో కూడా ఉంటుంది. ఇది అందరి హృదయాలకు హత్తుకుంటుంది.

# 'జీ5 '2025లో మరో సూపర్ హిట్



'సట్టముం నీతియుం' సిరీస్‌కు ఇంత పెద్ద విజయాన్ని అందించిన చేసిన తెలుగు ప్రేక్షకులకుథాంక్స్.. సక్సెస్ మీట్‌లో నిర్మాత శశికళ ప్రభాకరన్‌భారతదేశంలోని అతిపెద్దస్వదేశీ ఓటిటి ప్లాట్‌ఫారమ్ అయిన జీ52025లోమరోసూపర్‌హిట్ ప్రీమియర్ తో ఆడియెన్స్ ముందుకు రాబో తోంది. సంక్రాంతికి వస్తున్నం, రాబిన్‌హుడ్, భైరవం వంటి వరుస తెలుగు సూపర్ హిట్‌లను అందించిన తర్వాత జీ5 తెలుగు ఇప్పుడు మరో అద్భుతమైన సిరీస్‌ను అందించింది. శరవణన్ ప్రధాన పాత్రలో నటించిన 'సట్టముం నీతియుమ్జ సిరీస్‌ను జీ5 తెలుగు ప్రేక్షకులకు అందించింది. 18 క్రియేటర్స్ బ్యానర్ మీద ఈ సిరీస్‌ను శశికళ ప్రభాకరన్ నిర్మించారు. షో రన్నర్‌గా సూర్య ప్రతాప్. ఎస్ వ్యవహరించారు. బాలాజీ సెల్వరాజ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సిరీస్ తెలుగులో రీసెంట్‌గా స్ట్రీమింగ్ అయి మిలియన్ల స్ట్రీమింగ్ మినిట్స్‌తో దూసుకుపోతోంది. ఈ క్రమంలో 'సట్టముమ్ నీతియుమ్జ సక్సెస్ మీట్‌ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. శశికళ మాట్లాడుతూ, నిర్మాతగా ఇలా స్టేజ్ మీద మాట్లాడుతుండటం కొత్తగా ఉంది. యాంకర్‌గా ఎన్నో సార్లు మైక్ పట్టుకున్నా కూడా ఈ రోజు ఇలా కొత్తగా అనిపిస్తోంది. ఇదంతా కూడా నా భర్త ప్రభాకరణ్ వల్లే సాధ్యమైంది. ఈ సిరీస్ అందరినీ ఆకట్టుకుంటోంది.

ఈ సిరీస్‌ను ఇంత గ్రాండ్ సక్సెస్ చేసిన అందరికీ థాంక్స్. తెలుగులోనూ ఈ సిరీస్ అద్భుతంగా దూసుకుపోతోంది. ఈ సిరీస్‌కు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. బాలాజీ ఈ సిరీస్‌ను కేవలం 13 రోజుల్లోనే పూర్తి చేశారు. ఆయన వల్లే ఈ సిరీస్ ఇంత అద్భుతంగా వచ్చింది. ఆర్ట్ డైరెక్టర్ భావన మాకు ఎంతో సపోర్ట్ ఇచ్చారు. శరవణన్ సర్ ఈ సిరీస్‌కు బ్యాక్ బోన్‌లా నిల్చున్నారు. నమ్రత ప్రస్తుతం చాలా బిజీగా మారిపోయారు. ఈ సిరీస్‌లో అందరూ అద్భుతంగా నటించారు. నా భర్త ప్రభాకరణ్‌కు సిరీస్‌లు, సినిమాల పట్ల ఎంతో ప్యాషన్ ఉంటుంది. ఆయనకు ఈ ప్రాజెక్ట్ చాలా ప్రత్యేకం. ఈ సిరీస్ కోసం ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారు. ఇంత పెద్ద సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్ అని అన్నారు. బాలాజీ సెల్వరాజ్ మాట్లాడుతూ, నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన నా నిర్మాతలు, జీ5 టీంకు థాంక్స్.

నా ఫస్ట్ హీరో శరవణన్ సర్. ఈ సిరీస్‌లో పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. అందరూ ఈ సిరీస్‌ను చూసి ఎంజాయ్ చేస్తున్నారు. అన్నిభాషల్లో మంచి రెస్పాన్స్ వస్తుండటం ఆనందంగా ఉంది అని అన్నారు. లాయిడ్ జేవియర్ మాట్లాడుతూ, మమ్మల్ని మీడియా ఎప్పుడూ సపోర్ట్ చేస్తూనే ఉంటుంది. సట్టముం నీతియుం బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. పది రోజుల్లోనే వంద మిలియన్ల స్ట్రీమింగ్ మినిట్స్‌ను దాటేసింది. 13 రోజుల్లోనే ఇంత మంచి సిరీస్‌ను తెరకెక్కించడం మామూలు విషయం కాదు. పబ్లిక్ డిమాండ్ వల్లే ఈ సిరీస్‌ను ఇతర భాషల్లోకి డబ్ చేశాం. ప్రస్తుతం తెలుగులోనూ ఈ సిరీస్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ సిరీస్‌ను సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కి థాంక్స్జ అని అన్నారు. నటుడు శరవణన్ మాట్లాడుతూ, తమిళంలో ఈ సట్టముం నీతియుం సిరీస్ బ్లాక్ బస్టర్ అయింది. తెలుగులోనూ అంతే రెస్పాన్స్ వస్తోంది. ఈ సిరీస్‌ను సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్ అని అన్నారు. ప్రభాకరన్ మాట్లాడుతూ, 'సట్టముం నీతియుమ్జసిరీస్‌ను ఆడియెన్స్ బ్లాక్ బస్టర్ చేశారు. మమ్మల్ని నమ్మిన జీ5 టీంకు థాంక్స్. బాలాజీ సెల్వరాజ్ ఈ సిరీస్‌ను అతి తక్కువ రోజుల్లో పూర్తి చేశారు. ఏజీఆర్ సర్‌కి ఫస్ట్ ప్రివ్యూ వేసి చూపించాం. అందరూ సిరీస్‌ను ఆదరిస్తున్నారు. తెలుగులో మా సిరీస్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సిరీస్‌ను సక్సెస్ చేసిన అందరికీ థాంక్స్ అని అన్నారు.

# హిస్టారికల్ డ్రామా 'డేవిడ్‌రెడ్డి'



మంచు మనోజ్, హనుమ రెడ్డి యక్కంటి, వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ పవర్ ఫుల్‌హిస్టారికల్ యాక్షన్ డ్రామా 'డేవిడ్ రెడ్డి జ డైనమిక్ పోస్టర్‌తో అనౌన్స్‌మెంట్ రాకింగ్ స్టార్ మనోజ్‌మంచు తన పాత్రలను, స్క్రిప్ట్ లను సెలెక్టివ్‌గా జాగ్రత్త గా ఎంచు కుంటున్నారు. తన తాజాప్రాజెక్ట్‌హిస్టారికల్ యాక్షన్ డ్రామా. హనుమ రెడ్డి యక్క ంటి దర్శకత్వం వహించగా, వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై మోతుకూరి భరత్, నల్లగంగుళ వెంకట్ రెడ్డి నిర్మిస్తు న్నారు. హిస్టరీ, రెబెలియన్‌తో కూడిన ఈ చిత్రం తెలుగు సినిమాకి ఓ మైల్ స్టోన్ కానుంది. డేవిడ్ రెడ్డి అనే టైటిల్‌తో వస్తున్న ఈ సినిమా కథ 1897 నుంచి 1922 వరకూ నడుస్తుంది. ఈ స్టోరీలో మనోజ్ ఎన్నడూ చూడని పవర్ఫుల్ రోల్‌లో కనిపించనున్నారు. కుల వ్యవస్థ ఒత్తిడుల నుంచి తిరగబడి, బ్రిటిష్ సామ్రాజ్యంపై తిరుగుబాటు చేసిన ఓ రెబల్ కథ ఇది. కథ రా, గ్రౌండెడ్, ఎమోషనల్ మాస్ టచ్ తో జనం గుండెల్లో నిలిచిపోయేలా వుంటుంది. 21 సంవత్సరాల క్రితం, ఇదే రోజున మంచు మనోజ్ దొంగ దొంగదితో అరంగేట్రం చేశారు.ఇప్పుడు, సరిగ్గా రెండు దశాబ్దాల తర్వాత, తన న్యూ బ్లాస్టింగ్ వెంచర్ డేవిడ్ రెడ్డిని ప్రకటించడం విశేషం. సినిమా ప్రేమికులకి ఇది మరిచిపోలేని మెమొరబుల్ మూమెంట్. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్‌లో ఉన్న ఈ సినిమా టైటిల్ పోస్టర్ ఒక బోల్డ్ స్టేట్‌మెంట్ ఇస్తుంది. తెరపై చూపించే విప్లవానికి టోన్‌ను సెట్ చేస్తుంది. టైటిల్ డిజైన్‌ని మనోజ్ ఫేస్‌లోకి మార్చడం చాలా క్రియేటివ్‌గా వుంది. "మద్రాస్ ప్రెసిడెన్సీలో పుట్టాడు, ఢిల్లీలో పెరిగాడు, ఇప్పుడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వణికిస్తున్నాడుజ! అనే ట్యాగ్‌లైన్ కట్టిపడేసింది. విజువల్‌గా అద్భుతమైన పోస్టర్ సినిమా ఎంత పవర్ ఫుల్ గా వుంటుందో తెలియజేస్తోందన్నారు

# 'పరదా' బ్యూటిఫుల్ జర్నీ సాంగ్ రిలీజ్



అనుపమపరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్, సంగీత, ప్రవీణ్ కాండ్రేగుల, విజయ్ డొంకడ, ఆనంద మీడియా 'పరదా' నుంచి బ్యూటీఫుల్ జర్నీ సాంగ్ ఎగరేయ్ నీ రెక్కలే రిలీజ్‌సినిమా బండి ఫేమ్ దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల 'పరదా' అనే మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ తో వస్తున్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్జ సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతుఇస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఇప్పటికే రిలీజైన గ్లింప్స్, టీజర్, సాంగ్స్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు మేకర్స్ థర్డ్ సింగిల్ ఎగరేయ్ నీ రెక్కలే పాటని రిలీజ్ చేశారు.ఎగరేయ్ నీ రెక్కలే బ్యూటీఫుల్ జర్నీ సాంగ్.

స్టార్ కంపోజర్ గోపీ సుందర్ మనసు హత్తుకునేలా అద్భుతంగా కంపోజ్ చేశారు. వనమాలి రాసిన లిరిక్స్ మీనింగ్ ఫుల్‌గా వున్నాయి.

రితేష్ జీరావు తన వోకల్స్‌తోమెస్మరైజ్ చేశారు. అనుపమ పరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్, సంగీత జర్నీ ఎమోషనల్ అండ్ హార్ట్ టచ్చింగ్‌గా వుంది. అద్భుతమైన లోకేషన్స్‌తో చిత్రీకరించిన ఈ సాంగ్ విజువల్‌గా చాలా గ్రాండ్ గా వుంది. ఈ సాంగ్ ఇన్స్టంట్‌గా హిట్ అయ్యింది. ఈ చిత్రంలో రాగ్ మయూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు.ఈ సినిమాకి మృదుల్ సుజిత్ సేన్ సినిమాటోగ్రాఫర్‌గా, ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.'పరదా' ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు రానుంది.

తారాగణం: అనుపమ పరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్, సంగీత, రాగ్ మయూర్‌సాంకేతిక సిబ్బంది:బ్యానర్: ఆనంద మీడియాదర్శకత్వం: ప్రవీణ్ కాండ్రేగుల,నిర్మాతలు: విజయ్ డొంకాడ, శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రోహిత్ కొప్పు,సంగీతం: గోపీ సుందర్,సాహిత్యం: వనమాలి,రచయితలు: పూజిత శ్రీకాంతి, ప్రహాస్ బొప్పూడి,స్క్రిప్ట్: డాక్టర్ కృష్ణ, ప్రత్యూష,డీవోపీ: మృదుల్ సుజిత్ సేన్,ఎడిటర్: ధర్మేంద్ర కాకరాల,సౌండ్ డిజైన్: వరుణ్ వేణుగోపాల్, ఆర్ట్ డైరెక్టర్: శ్రీనివాస్ కళింగ, కాస్ట్యూమ్ డిజైనర్: పూజిత తాడికొండపీఆర్వో: వంశీశేఖర్, పబ్లిసిటీ డిజైన్స్: అనిల్ భాను.

# 'ధూమ్3' మ్యూజిక్ స్ట్రాటజీ వాడుతున్న ఆదిత్య చోప్రా





ప్రీ రిలీజ్ గ్లింప్స్‌తో వెండి తెరపై హృతిక్, ఎన్టీఆర్ డాన్సింగ్ మ్యాజిక్ హైప్‌ను మరింతగా పెంచే ఆలోచనలో మేకర్స్. ఆదిత్య చోప్రా గత ముప్పై ఏళ్లుగా ఇండియన్ ఇండస్ట్రీలో వైవిధ్యమైన, విప్లవాత్మకమైన ఆలోచనలతో కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తూ ఎన్నో భారీ చిత్రాలను అందించారు. తాజాగా 'వార్ 2జ కోసం ఆయన తన కజ్రా రే, ధూమ్ 3 రేంజ్‌లో మ్యూజికల్ స్ట్రాటజీని ఫాలో అవ్వాలని ఫిక్స్ అయ్యారు. యశ్‌రాజ్ ఫిల్ నిర్మించిన 'వార్ 2జలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ యాక్షన్, డ్యాన్ చూసేందుకు ఆడియెన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఆగస్టు 14 ఎప్పుడెప్పుడు వస్తుందా? అని అభిమానులు, సినీ లవర్స్ అంతా ఆసక్తితో వెయిట్ చేస్తున్నారు. ఈ క్రమంలో యశ్ రాజ్ ఫిల్మ్స్ వార్ 2 నుంచి హృతిక్, ఎన్టీఆర్ డాన్సింగ్ సాంగ్‌కు సంబంధించిన గ్లింప్స్‌ను ఈ వారంలో విడుదల చేస్తున్నారు. ఇలా గ్లింప్స్‌ను విడుదల చేయటానికి గల కారణం. ఇద్దరు మేటి డాన్సర్ చేసే డాన్సింగ్ మ్యాజిక్‌ను సిల్వర్ స్క్రీన్‌పై చూసి ఓ అనిర్వచనీయమైన అనుభూతిని పొందాలనేదే ఆలోచన.ఈ ఏడాదిలోనే అత్యంత భారీ హైప్ వచ్చిన, క్రేజ్ దక్కిన చిత్రంగా 'వార్ 2జ నిలిచింది.'వార్ 2జ నుంచి వచ్చిన ప్రతీ అప్డేట్ అందరినీ అలరిస్తూనే ఉంది. ప్రస్తుతం అందరి దృష్టి ఎన్టీఆర్, హృతిక్ డ్యాన్స్ నంబర్ పైనే ఉంది. ఈ విషయం నిర్మాత ఆదిత్య చోప్రాకు తెలుసు. విడుదల వరకు ఈ పాటకోసం హైప్‌ను పెంచేలా మేకర్లు ప్లానింగ్ చేస్తున్నారు. 'వార్ 2జని బిగ్ స్క్రీన్‌లో చూసినప్పుడు, ఒకేసారి ఎన్టీఆర్, హృతిక్ కలిసి డ్యాన్స్ చేసే ఘట్టాన్ని చూసి ఎక్స్ పీరియెన్స్ చేయాలని దర్శక, నిర్మాతలు భావిస్తున్నారు అని ట్రేడ్ వర్గాలు చెబ ుతున్నాయి."ఇది క్లాసిక్ ఆదిత్య చోప్రా గొప్ప స్ట్రాటజీ. ఇప్పటి వరకు 'బంటీ ఔర్ బబ్లీ, కజ్రా రే వంటి పాటలను నేరుగా తెరపైనే చూపించారు. పైగా 'ధూమ్జ పాటలన్నీ నేరుగా సిల్వర్ స్క్రీన్‌పైనే చూపించారు. =. ఇప్పుడు ఆడియెన్స్‌ను ఎన్టీఆర్‌హృతిక్ డ్యాన్స్ సాంగ్‌ను కూడా యూట్యూబ్‌లో రిలీజ్ చేయకుండా నేరుగా థియేటర్లో చూసి ఆడియెన్స్ ఎక్స్‌పీరియెన్స్మ చేయాలనేది ఆదిత్య చోప్రా ప్లాన్.

# అమ్మ తొలి నేస్తం



ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో 10-19 ఏళ్ల మధ్య వయసువాళ్లున్న దేశం మనది. నీళ్ల సంఖ్య దాదాపు 5 కోట్లు ఆ దశలో శారీరక, మానసిక, సామాజిక మార్పులెన్నో చోటు చేసుకుంటాయి. అమ్మాయిలకు ఇది మరీ చిన్నదైన దశ ఈ సమయంలో తల్లిదండ్రులు ఆశ్రమంగా ఉండటం ఎంతైనా అవసరం. వాళ్లకు మీ, మార్గనిర్దేశం ఈ దశమ సాఫీగా చాటడమే కాదు, భవిష్యత్తునూ తీర్చిదిద్దుకోగలరు.

ఈ వయసు వాళ్ల ఎత్తు, బరువుల్లో మార్పులుంటాయి. అమ్మాయిల్లో రుతుక్రమం మొదలవుతుంది. భావోద్వేగాల్లో తీవ్ర మార్పులు ఉంటాయి. హార్మోన్ల ప్రభావంతో కొత్త అనుభూతులకు లోనవుతారు. కొత్త స్నేహాలు ఏర్పడతాయి. అదే సమయంలో పోల్చుకోవటం పెరిగి ఒత్తిడి ఉంటుంది. ఇష్టాలను ఏర్పరచుకోవడం, స్వతంత్రతను కోరుకోవడం మొదలవుతుంది. వాళ్ల ఆసక్తుల్ని ప్రోత్సహిస్తూనే, దారి తప్పకుండా చూడాలి.

**స్నేహం-ప్రేమ:** స్నేహాలు కీలకం. మంచినా, చెడు అయినా స్నేహితుల నుంచి వేగంగా నేర్చుకుంటారు. మంచి లక్షణాలు ఉన్నవారితో స్నేహం చేయడం గురించి చెబుతుండాలి. ఆకర్షణలకు లోనయ్యేది ఇప్పుడే ప్రేమకు, ఆకర్షణకు మధ్య తేడాలను గుర్తించడం చెప్పాలి. మానసిక ఆరోగ్యం.. ఏదైనా సమస్య ఉంటే, నిర్భయంగా చెప్పమనండి. ఒత్తిడి కారణంగా ఆత్మహత్య ఆలోచనలు తనకు గానీ, స్నేహితులకు గానీ వస్తుంటే గనుక మీతో పంచుకోమనండి. సమస్య తీవ్రంగా ఉంటే మానసిక నిపుణుల సాయం తీసుకోండి.

**నిద్ర ప్రాధాన్యం:** ఎనిమిది గంటల రాత్రి నిద్ర తప్పనిసరి. కచ్చితమైన నిద్రవేళల్ని పాటించేలా అలవాటు చేయాలి. పడకగది వాతావరణం ఆహ్లాదంగా, ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఉండాలి. నిద్రకు ముందు స్క్రీన్ టైమ్ లేకుండా చూడాలి.

**సోషల్ మీడియా ..**

ఇప్పుడు స్కూల్ పిల్లలకీ సోషల్ మీడియా ఖాతాలు ఉంటున్నాయి. ఏదైనా పోస్ట్ చేసేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోమనండి. వాస్తవాలు తెలుసుకోమనండి. వీళ్ల పెట్టే పోస్టులు ఎవరినీ కించపడిచేలా లేకుండా చూడమనాలి. చట్టపరంగా ఏవైనా చిర్కులు తెస్తాయేమో గమనించుకోమనాలి.

**వ్యాయామం- పరిశుభ్రత ..** వీళ్లలో ఊబకాయలూ ఎక్కువే నడక సైక్లింగ్ స్విమింగ్, డ్యాన్సింగ్.. ఇలా ఒకరకమైన వ్యాయమం అవసరం. వీలైతే మీరూ వాళ్లతో వెళ్లండి చేతులు కడుక్కోవడం, స్నానం, బ్రష్ చేయడం లాంటివీ గుర్తుచేస్తూ వారికి అలవాటు చేయాలి. వ్యక్తిగత పరిశుభ్రత, ముఖ్యంగా రుతుక్రమ సమయంలో పాటించాల్సిన అంశాల్ని చెప్పాలి. శానిటరీ ప్యాడ్ల వినియోగం, వాటిని డిస్పోజల్ చేయడం గురించి చెప్పాలి. వీటిలో ఏదీ ఒక్కరోజులో అలవాటు కాకపోవచ్చు. అలాగని నిర్లక్ష్యంగా ఉన్నారా, సమస్య జటిలం అవుతుంది.

# సేంద్రియ సాగుతో ఆరోగ్యాన్ని పండిస్తోంది!



కన్నబిడ్డల్నే కాదు, పంటల్నీ పండించే భూమినీ కంటికి రెప్పలా కాపాడుకోగలిగేది మహిళే హైబ్రిడ్ విత్తనాలు, వాతావరణ మార్పులు. రసాయనాల వాడకంతో సంప్రదాయ పంటలెన్నో అంతరించిపోతున్నాయి.. ఆరోగ్యానికి చేటు చేస్తున్నాయి. అందుకే ఆ విత్తనాల్నీ వ్యవసాయ జీవ వైవిధ్యాన్నీ పరిరక్షిస్తూ సేంద్రియ సాగుకి శ్రీకారం చుట్టుంది. మహిళాలోకం భూమిని సంరక్షిస్తూ భవిష్యత్తుని చిగురింపచేస్తోంది. ఇలాంటి రైతుల ప్రయాణం మరెందరికో స్ఫూర్తిదాయకం ! రెక్కాడితే కానీ డొక్కాడని బతుకు పరమాత్ముల కోటేశ్వరమ్మది. ప్రమాదంలో కాలు పోగొట్టుకుంది. ఆ బాధ నుంచి కోలుకోకముందే చెయ్యి విరిగింది. అయినా నిరాశను దరిచేరనివ్వలేదు. సేంద్రియ వ్యవసాయం చేస్తూ ఆరోగ్యాన్ని పండిస్తోంది.

మాది ఫల్నారు. జిల్లా, యడ్లపాడు ఉన్నవ గ్రామం. వ్యవసాయమే జీవనాధారం. ఏడేళ్ల కిందట వ్యవసాయ శాఖ నుంచి కొందరు వచ్చి రసాయనాలు తగ్గించి, సేంద్రియ వ్యవసాయం చేయమన్నారు. దానిమీద ఆసక్తి నమ్మకం లేకపోయినా భూమికి కలుగుతున్న హాని గురించి తెలిశాక.. పదిహేను సెంట్లలో రసాయనాలు చల్లకుండా మిర్చి వేశా. మిగిలిన పాటలో తెగుళ్ల రాకుండా రసాయనాలు చల్లాను. అయినా తెగుళ్ల పట్టాయి. పంట పోయింది. కానీ, సేంద్రియ మిర్చి చెక్కు చెదరలేదు. అప్పట్నుంచీ సేంద్రియ వ్యవసాయం మొదలుపెట్టా. మంచి దిగుబడి వచ్చింది. మా జిల్లాలో ఇలా చేసిన మొదటి మహిళని నేనే. ఇంతలోనే కోవిడ్... మిర్చి లోడ్ చేసి ఇంటికి వెళ్తుంది.. వెనక నుంచి ఆటో వచ్చి ఢీకొట్టింది. తీవ్రగాయాలయ్యాయి. కోవిడ్ వల్ల ఏ ఆసుపత్రిలోనూ చేర్చుకోలేదు. రోజంతా చికిత్స అందలేదు. మరుసటి రోజు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చితే... ఇన్ఫెక్షన్ సోకింది, కాలు తీసేయాలి. ఇద్దరం కష్టపడితేనే మూడుపూటలా తినడం కష్టం... ఇప్పుడు అది కూడా సాధ్యం కాదని తెలిసి చాలా ఏడ్చాను.. ఆపరేషన్ కోసం ఉన్న ఏకరం పొలాన్నీ అమ్మేశాం. రూ.6 లక్షలకు పైగానే అప్పు చేశాం. కోలుకుని ఇంటికి వచ్చాక... సేంద్రియ వ్యవసాయం చేసిన మహిళగా నాపై వచ్చిన కథనాలు చూశా. ఆ స్ఫూర్తితోనే... పొలం కౌలుకు తీసుకుని పండించడం మొదలుపెట్టా. సర్జికల్ వాకర్ సాయంతో పొలంలోకి అడుగుపెట్టా. కానీ కొన్ని రోజులకి ఇంట్లో జారిపడితే చేయి విరిగింది. దెబ్బ మీద దెబ్బ... అయినా సాగు మానలేదు. పర్వాలేదు అనుకున్న సమయానికి తుపాను వచ్చింది. పది ఎకరాల్లో వేసిన మిర్చి, కంది, కూరగాయలన్నీ కళ్లముందే తుడిచిపెట్టుకుపోయాయి. రూ.3 లక్షల నష్టం.



అప్పుడే హైదరాబాద్, గుంటూరు నుంచి కొందరు వచ్చి... వ్యవసాయం మానేయొద్దనీ, పండించిన పంటనంతా వాళ్లే కొంటామని ఒప్పందం చేసుకున్నారు. అలా ప్రస్తుతం ఆరెకరాలు కౌలుకు తీసుకుని సేంద్రియ వ్యవసాయం చేస్తున్నా. మిర్చి, పత్తి, కంది, అరటి, క్యాబేజీ, క్యారెట్ ఇలా సుమారు 30 రకాల పంటల్ని పండిస్తున్నా. పదిమందికి ఉపాధీ కల్పిస్తున్నా. గట్టు పైనుంచే అజమాయిషీ చేస్తూ.. కూలీలతో పనిచేయించడం నాకు ఇష్టం ఉండదు. దుక్కిదున్నడం దగ్గర్నుంచీ కలుపు తీయడం, కూరగాయలు కోయడం, పత్తి ఏరడం లాంటి పనులన్నీ నేను చేస్తూ వాళ్లతోనూ చేయిస్తాను. చుట్టుపక్కల కాలనీలకు, కొన్ని ప్రైవేట్ కళాశాలలకు కూరగాయల్ని విక్రయిస్తున్నా. ప్రభుత్వమూ మాలాంటి వారికి సాయం చేస్తే రసాయన రహిత ఆహారం అందరికీ చేరువవుతుంది.

# నల్లపూసల వైభవం











వైవాహిక బంధానికి సూచికగా, సౌభాగ్యానికి ప్రతీకగా భావించే నల్లపూసల్ని మెచ్చని మగువలుంటారా చెప్పండి! అందులోనూ శ్రావణ మాసంలో వీటికి ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. నల్లపూసల గొలుసు చేయించుకోవాలన్న ఆలోచన వచ్చిందంటే చాలు... వరలక్ష్మీ వ్రతం నాటికైనా అది తయారైతే బాగుండును అని కోరుకోని మనసుండదు. నిజానికి నలుపు రంగుని అశుభానికి గుర్తుగా భావించాం. కానీ, నల్లపూసల్ని మాత్రం మంగళకరంగా పరిగణిస్తాం. ఇవి వివాహితల స్టైల్ స్టేట్‌మెంట్‌లో ఓ భాగంగా మారిపోయాయి. అయితే ఒకప్పుడు వట్టి నల్లపూసల్నే గుచ్చుకుని వేసుకునేవారట. తర్వాత ఓ చిన్నపసిడి గొట్టం, తర్వాత గుండ్లూ, సూత్రాలు... ఇలా ఎన్నెన్నో డిజైన్లు వచ్చి చేరుతూనే ఉన్నాయి. ఆ మధ్య కనీకనిపించని బ్లాక్‌బోడ్స్‌ని ఏంచుకుంటే, తర్వాత హారాలు, నెక్లెస్‌లను పోలి ఉండేలా చేయించుకున్నారు. రాళ్లు, ముత్యాలు, పగడాలు, పచ్చలు.. వంటి నవరత్నాలతో మురిసిపోయారు. ఇప్పుడు నెటెడ్ నల్లపూసల గొలుసులే ఫ్యాషన్ అంటున్నారు. పసిడి గొలుసు చుట్టూ వల అల్లినట్లుగా వస్తుందీ డిజైన్. బంగారు తీగల మధ్యన ముత్యాలు, పగడాలు... ఉంచితే మరింత అందంగా కనిపిస్తుంది. మెడలో మరే ఆభరణం పెట్టుకోకపోయినా... నిండుగా కనిపించేలా చేస్తుంది. ఓసారి మీరూ చూడండి.





# ఎముకల ఆరోగ్యానికి..



వర్షాకాలం వచ్చిందంటే చాలు.. మార్కెట్లో ఎక్కడ చూసినా ఆలూబుఖారా పండ్లే కనిపిస్తాయి. ఈ సీజన్‌లో మాత్రమే దొరికేవీటిని తినడం వల్ల ఎన్ని లాభాలున్నాయంటే..

- క్యాలరీలు తక్కువగా, నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి కొలస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవాళ్లూ, అధిక బరువు ఉన్నవాళ్లు తరచూ తీసుకోవచ్చు.
- వీటిల్లో ఉండే పీచు పదార్థాలు జీర్ణక్రియను మెరుగు పరచడానికీ, పేగులను శుభ్రపరచడానికి తోడ్పడతాయి.
- రక్తంలో చక్కెర స్థాయులు పెరగకుండా చేసి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.
- వీటిల్లోని విటమిన్-సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. తరచూ ఇన్ఫెక్షన్ల బారినపడకుండా కాపాడుతుంది. ల. వీటిల్లోని సిట్రిక్‌యాసిడ్ ఆలసటనూ, నొప్పులను తగ్గిస్తుంది.
- . మలబద్ధకం, ఇతర జీర్ణ సంబంధిత సమస్యలనుంచి కాపాడతాయి.
- . ఇవి రక్తహీనతను నియంత్రిస్తాయి.
- చర్మాన్ని మృదువుగా చేస్తాయి. అంతేకాదు వృద్ధాప్యఛాయలను దూరం చేస్తాయి కూడా.

## చెలి చిట్కా

- ఇంట్లో ఈగల రాకుండా వుండాలంటే ఇల్లు కడిగేటప్పుడు గచ్చుమీద కొంచెం పసుపు చల్లి కడిగితే ఈగలు రాకుండా ఉంటాయి.
- కర్పూరం పొడిచేసి చల్లితే చీమలు రావు.
- సోపు నమిలితే నోటి దుర్వాసన వుండదు.

## వ్యథ

# చికిత్స తరువాతే పెళ్లి చేయండి

**ప్రశ్న:** నా వయస్సు 50 ఏళ్ళు. ఐదేళ్ళ క్రితం భర్త చనిపోయారు. చిన్న కొట్టు పెట్టుకుని జీవనం సాగిస్తున్నాను. ఉన్న ఒక కూతురు అర్థం కాని రుగ్మతలతో బాధపడుతున్నది. ఎం.బి.ఎ చదివినప్పటికి లేని పోని భయాలతో ఆందోళన చెందుతున్నది. 30 ఏళ్ళు వస్తున్నప్పటికి పెళ్ళి వద్దంటోంది. చిన్నప్పటి నుంచి శుచి, శుభ్రత కొంత ఎక్కువగా పాటిస్తున్నది. గత ఐదేళ్ళుగా మరింత ఎక్కువ అయ్యింది. దారిలో ఎక్కడైనా గుట్కా కవర్లు కనిపిస్తే భయపడుతుంది. ఇక ఆ దారిలో వెళ్ళదు. మా బంధులలో ఒక అతను ఎక్కువగా గుట్కా వాడేవాడు. ఆయన చిన్న వయస్సులోనే క్యాన్సర్ భారిన పడి చనిపోయాడు. అప్పటి నుంచి ఆమెకు గుట్కా అన్నా వాటిని ప్యాక్ చేసే కవర్లు అన్నా భయపట్టుకుంది. అలాగే ఎవరినీ ముట్టుకోలేదు. గుంపు వున్న చోటుకు వెళ్లదు. ఇంటికి బంధువులు వచ్చినా వారి పక్కన కూర్చోదు. వారికి నీళ్ళు ఇవ్వాలన్నా చేతికి ఇవ్వకుండా పక్కన పెడుతుంది. వాళ్ళు వెళ్ళి పోయిన తరువాత హాలు శుభ్రం చేస్తుంది. సోఫా, కుర్చీలను తడిగుడ్డతో తుడుస్తుంది. తరువాత తాను స్నానం చేస్తుంది. ఈ విషయం తెలియడం వల్ల మా యింటికి రావాలంటే బంధువులు స్నేహితులు భయపడుతున్నారు. వయస్సు మీరుతున్నందున పెళ్ళి చేయాలని ప్రయత్నం చేస్తున్నాను. ఏదో విధంగా మా అమ్మాయి లోపం తెలియడంతో సంబంధాలు రద్దవుతున్నాయి. అయితే నెల క్రితం మా బంధువుల అబ్బాయి పెళ్ళి చేసుకోవడానికి ముందుకు వచ్చాడు. అతనికి తల్లిలేదు. తండ్రి వ్యసనపరుడు అబ్బాయి ఎంబిఎ చదివి ఒక ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. నెలకు రూ.25వేలు జీతం వస్తోంది. మా అమ్మాయి లోపం తెలిసినప్పటికి, పరిస్థితుల వల్ల పెళ్లికి సుముఖత వ్యక్తం చేస్తున్నాడు. పెళ్ళియిన తరువాత మార్చుకుంటానని అంటున్నాడు. మా అమ్మాయిని అతి కష్టం మీద ఒప్పించాను. పెళ్ళి చేసుకోను అంటే ఆత్మహత్య చేసుకుంటానని భయ పెడితే సరే అన్నది. అయితే తెలిసిన వారు ఇలాంటి స్థితిలో పెళ్ళి చేస్తే అబ్బాయి కూడా బాధపడాల్సి వస్తుందని సైకియాట్రిస్టుకు చూపమని సలహా ఇస్తున్నారు. ఈ స్థితిలో మా అమ్మాయిని బాగు చేసి పెళ్లి చేసే మార్గం చెప్పండి. - ఒక సోదరి, మదనపల్లి



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**జవాబు:** మీ సమస్య, మీ అమ్మాయి రుగ్మత అర్థమయ్యింది. మీ అమ్మాయిలో ఫోబియా, అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (ఓసిడి) లక్షణాలు కనిపిస్తున్నాయి. ఒక మోస్తరు దశలో అయితే సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయిస్తే సరిపోయేది. తీవ్ర స్థాయిలో ఉన్నందున సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయిస్తూ కౌన్సెలింగ్ కూడ చేస్తే మంచిది. ఇది తగ్గడానికి నెలల సమయం పట్టవచ్చు. కాబట్టి సైకియాట్రిస్టును కలసి క్రమబద్ధంగా మందులు వాడండి. ఇలాంటి వారుడాక్టరు వద్దకు రావడానికి కూడ భయపడే, అవకాశం ఉంది. అలాగే మందులు కూడా వాడటానికి ఇష్టపడక పోవచ్చు. అయితే మీరు ఓర్పు, సహనం వహించి చికిత్స చేయించండి. రుగ్మత పూర్తిగా తగ్గిన తరువాతనే పెళ్లి చేయండి. ఇలాంటి వారిలో ఫ్రిజెడిటి లక్షణాలు కూడా ఉంటాయి. అంటే శారీరక కలయిక సమయంలో సిగ్గు, బిడియం సంకోచం, భయం వ్యక్తం చేయడం కాబట్టి తొందరపడి, బలవంతంగా పెళ్లి చేస్తే కొత్త సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. పెళ్లయిన తరువాత ఆమెను మార్చుకోవడం అబ్బాయికి వీలుకాదు. వైద్య చికిత్సలు చేస్తేనే వెంటనే తగ్గుతుందన్న గ్యారెంటీ లేదు. మీరు బాధలు చెప్పుకుని, సానుభూతి పొందడం వల్ల ప్రయోజనం ఉండదు. చికిత్స చేసి పరిష్కారం కోసం ప్రయత్నం చేయండి.



# ఐస్‌క్రీమ్ పౌడర్ ఇంట్లోనే..


మధుమేహం, సైనస్ లాంటి ఆరోగ్య సమస్యలు ఉంటే తప్ప ఐస్క్రీమ్ తినని వాళ్లు దాదాపుగా ఉండరు. పిల్లలకీ పెద్దలకీ కూడా అంతష్టం మరి. ఇది సాధారణంగా కొనుక్కుని తింటాం. ఒకవేళ ఇంట్లో చేసినా.. ఐస్క్రీమ్ పౌడర్ తెచ్చుకుంటాం. కానీ ఆ పౌడర్ కూడా ఇంట్లోనే చేయొచ్చు. అందుకు ఐదు పదార్థాలు అవసరమౌతాయి. అవేమంటే. 200 గ్రాములు మిల్క్ పౌడర్ తీసుకుంటే అంతే పరిమాణంలో పంచదార, 10 ఎం.ఎల్ వెనీలా లేదా స్ట్రా పౌడర్ వంటి ఫుడ్ ఎసెన్స్, 10 గ్రాముల బేకింగ్ సోడా, 4 గ్రాముల పొటాషియం మెటాబైసల్ఫేట్.. అంటే నిలవుండేందుకు ఉపయోగించే ప్రిజర్వేటివ్ అన్నమాట. ఇప్పుడిక పంచదారను మెత్తగా పొడి చేసి.. ఒక పాత్రలో వేయాలి. దానికి మిల్క్ పౌడర్, బేకింగ్ సోడా, పొటాషియం మెటాబైసల్ఫేట్, వెనీలా లేదా మరేదైనా ఫుడ్ ఎసెన్స్.. వీటన్నిటినీ జోడించి బాగా కలపాలి. అంతే ఐస్క్రీమ్ పౌడర్ తయారైనట్లే దీన్ని తడి లేని, గాలి చొరబడని సీసాలోకి తీసి, ఫ్రిజ్‌లో భద్రం చేసుకోవాలి. ఇంకేముంది.. టేస్టీ టేస్టీ ఐస్క్రీమ్ ఎప్పుడంటే అప్పుడు చేసుకోవచ్చు. ఎప్పటిలా రెడీమేడ్ పౌడర్ కొనకుండా సొంతంగా చేశామన్న తృప్తి కూడా దక్కుతుంది. ఇందులో సూచించిన నిష్పత్తి ప్రకారం ఇంకా ఎక్కువ లేదా తక్కువ పరిమాణంలో చేయొచ్చు.



# ఒకసారి శరణు వేడిన చాలును!

ఆధ్యాత్మికం

**నల్ల మస్తాన్ గారు గుంటూరుకు** వచ్చిన తొలి దినాలలో ఒక రోజు ఉరుములు, మెరుపులతో కుంభవృష్టిగా వాన కురవసాగింది. విశేషమేమిటంటే ధ్యానం చేస్తున్న మస్తాన్ గారి ఇంటిపై ఒక వర్షపుచుక్క కూడ పడకపోవటం. ఇంతలో పిడుగు పడి ఒక మేక పిల్ల. ఒక మనిషి మరణించారు. వర్షం తగ్గింది. మస్తాన్ గారు సమాధి నుండి లేవగానే మరణించిన మేకపిల్ల కనిపించింది. ఆయన దానివద్ద కూర్చొని, భగవధ్యానం చేసి, దాని చుట్టూ ముమ్మారు తిరిగి 'ఉఠో' అన్నారు. ఆ మేకపిల్ల లేచి మస్తాన్ గారి పాదాల సందునుండి దూరి వెళ్లిపోయింది. ఈ వార్త ఊరంతా వ్యాపించగా పిడుగుపాటుతో మరణించిన వ్యక్తి తల్లి వచ్చి, మస్తాన్ గారి పాదాలను పట్టుకుని వల, వల దుఃఖించింది. కరుణా సముద్రుడు ఆ తల్లి దుఃఖం చూడలేకపోయాడు. శవం వద్దకు పోయి దైవ ధ్యానం చేసి, శరీరాన్ని తాకాడు. వెంటనే విగత జీవికి ప్రాణం వచ్చింది. లేచి కూర్చున్నాడు. సంగతి గ్రహించి మస్తాన్ గారి పాదాలపై పడ్డాడు. మహనీయుల కరుణకు పాత్రమైన ఏ జీవి అయినా అదృష్టవంతులే, జంతువు కావచ్చు, మనిషి కావచ్చు. షిరిడీలోని ద్వారాకామాయిలో కొలువై ఉన్న సాయి ఇందుకు భిన్నుడు కాదు. అది 1917వ సంవత్సరం.



వైశాఖ మాసం (మే నెల). ఎండలు మండిపోతాయని ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. ఒక పిచ్చి కుక్కచే కరవబడిన ఒక చిన్ని కుక్క వెంటబడ్డారు. దిక్కులేని వారికి దేవుడే దిక్కు అనే నానుడి జంతువులకు కూడా వర్తిస్తుంది. అది ద్వారకా మాయిలోనికిపరుగు తీసింది. గ్రామస్తులందరు అది బయటకు వస్తే చంపటానికి బయట నిలబడి 'బాబా! ఆ కుక్క పిచ్చిది. వెలుపలకు తరమండి, దానిని చంపెదము అనగా, సాయిబాబా పిచ్చివారలారా! దూరంగా పొండు. దిక్కులేని ఈ చిన్న జీవిని చంపదలచినారా. అన్నాడు. ఆ జీవి రక్షణ పొందింది. అంతియే కాదు దాని పిచ్చి కూడా మటుమాయమైంది. సాయినాథుని పాదధూళితో పరమ పావనమైన ద్వారకామాయిని శరణు వేడిన వారికి ఆపదలు ఆమడ దూరం పోతాయి. సాయి రక్షణ పొందిన చాలు - భీతికి తావు ఉండదు.

- యం.పి.సాయినాథ్

## జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్‌లో సెమీస్‌కు
# యుపి, పంజాబ్, జార్ఖండ్, ఎంపి



**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా 15వ సబ్ జూనియర్ పురుషుల జాతీయ ఛాంపియన్‌షిప్-2025లో ఉత్తరప్రదేశ్, పంజాబ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లాయి. తొలి మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ హాకీ జట్టు దాద్రా నాగర్ హవేలి డామన్ దయ్యూ హాకీపై 4-1 తేడాతో విజయం సాధించింది. అలీ షారుఖ్ (6, 23) రెండు గోల్స్‌తో తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించగా, రాజ్‌భర్ ప్రహ్లాద్ (42) మరియు మొహమ్మద్ అతీఫ్ రేనీ (58) కూడా గోల్స్ సాధించారు. కెప్టెన్ ధీరజ్ పాల్ (39) దాద్రా దయ్యూ తరపున ఒక గోల్ చేశాడు. అత్యధిక స్కోరుతో కూడిన పోటీలో, హాకీ పంజాబ్ 4-3 తేడాతో ఒడిశా హాకీ అసోసియేషన్‌ను ఓడించి సెమీఫైనల్లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. ఒడిశా కెప్టెన్ మన్దీప్ కెర్కెట్టా (10, 27, 41) తన జట్టును ప్రారంభంలోనే ఆధిక్యంలోకి నెట్టి హ్యాట్రిక్ సాధించాడు. కెప్టెన్ అర్ష్‌దీప్ సింగ్ (14) పంజాబ్ తరపున స్కోరును ముందుగానే సమం చేయడంతో వరీందర్ సింగ్ (39), అనురాగ్ సింగ్ (42), సుఖ్‌దేవ్ సింగ్ (58) విజయాన్ని సాధించారు. జార్ఖండ్ జట్టు చండీగఢ్‌ను 13-0 తేడాతో ఓడించింది. హెమ్రోమ్ టింటస్ (18, 30, 44, 45, 60) ఐదు గోల్స్‌తో ఆధిక్యంలో నిలిచాడు, దీనికి సబియన్ కిరో హ్యాట్రిక్ (1, 22, 37), హస్సా పాత్రస్ బ్రేస్ (5, 9) మద్దతు ఇచ్చాడు. గంగా టోప్నో (49), ఆశిష్ తని పూర్తి (53), మరియు అనిష్ దంగ్‌డుంగ్ (57) కూడా గోల్స్ సాధించారు. దీంతో ఛత్తీస్‌గఢ్, మణిపూర్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, పంజాబ్, హర్యానా హాకీ జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి.




## బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో
# భారత్ మహిళా బాక్సర్లకు 9 పతకాలు

**న్యూఢిల్లీ:** అండర్ 19, ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారత మహిళల బాక్సింగ్ బృందం పది వెయిట్ విభాగాలలో తొమ్మిదింటిలో పతకాలను ఖాయం చేసుకుంది. వీరిలో యక్షి క (51 కిలోలు), నిషా (54 కిలోలు), ముస్కాన్ (57 కిలోలు), విని (60 కిలోలు), నిషా (65 కిలోలు), ఆకాంక్ష ఫలస్వాల్ (70 కిలోలు), ఆర్తి కుమారి (75 కిలోలు) థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లో బుధవారం జరిగిన బౌట్లలో ఘన విజయాలతో సెమీఫైనల్ బెర్తును ఖాయం చేసుకున్నారు. మరోవైపు, కృతికా వాసన్ (80 కిలోలు) మరియు ప్రాచి టోకాస్ (80+ కిలోలు) క్వార్టర్ ఫైనల్ బౌట్‌లలో బై పొందారు. అయితే, సుమన్ కుమారి (48 కిలోలు) ఉజ్బెకిస్తాన్‌కు చెందిన మఫ్తునా ముసుర్మోనోవా చేతిలో 2-3 తేడాతో చాలా దగ్గరగా తన క్వార్టర్ ఫైనల్ పోరులో ఓడిపోయింది. కానీ, యక్షి క తన క్వార్టర్ ఫైనల్ బౌట్‌లో మరో ఉజ్బెక్ ప్రత్యర్థి అలీవా ముక్తాసర్‌పై 3-2 తేడాతో మంచివిజయంతో భారత్ తరపున విజయాల పరంపరను ప్రారంభించింది. తరువాత, నిషా (54 కిలోలు) మరియు విని తమ కిర్గిజ్స్తాన్ ప్రత్యర్థులపై రెండు ఆధిపత్యంసాధించారు. దీంతోముస్కాన్ ఉజ్బెక్ బాక్సర్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్ బౌట్‌లో ఏకగ్రీవవిజయం సాధించి ఉదయం సెషన్‌ను ముగించింది.

## హండ్రెడ్ లీగ్‌లో
# ఇన్విన్సిబుల్ ఘన విజయం
### 6 వికెట్ల తేడాతో లండన్ ఓటమి

### వార్నర్, కేన్ విలియమ్సన్ దారుణ ప్రదర్శన

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వేదికగా ప్రారంభమైన హండ్రెడ్ లీగ్ టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లో ఇన్విన్సిబుల్ ఘన విజయం సాధించింది. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఓవల్ ఇన్విన్సిబుల్స్, లండన్ స్పిరిట్ మధ్య పోటీ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఇన్విన్సిబుల్స్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన లండన్ స్పిరిట్, ఇన్విన్సిబుల్స్ బౌలర్లు రషీద్ ఖాన్ (20-15-11-3), సామ్ కర్రన్ (19-10-18-3), జోర్డన్ క్లార్క్ (10-6-8-2) చెలరేగడంతో 94 బంతుల్లో 80 పరుగులకే కుప్పకూలింది. బెహ్రెన్‌డార్ఫ్, నాథన్ సౌటర్ తలో ఒక వికెట్ తీశారు. ఇక లండన్ ఇన్సింగ్స్‌లో ఆస్టన్ టర్నర్ (21), ర్యాన్ హిగ్గిన్స్ (12), మ్యాడ్సన్ (10) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. అంతర్జాతీయ స్టార్లు డేవిడ్ వార్నర్ (9), కేన్ విలియమ్సన్ (9) దారుణంగా విఫలమయ్యారు.

అనంతరం 81 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇన్విన్సిబుల్స్ ఆడుతూ పాడుతూ విజయతీరాలకు చేరింది. విల్ జాక్స్ 24, సామ్ కర్రన్ 14 పరుగులు చేసి ఇన్విన్సిబుల్స్‌ను గెలిపించారు. ఈ జట్టు కేవలం 69 బంతుల్లోనే 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. సామ్ బిల్లింగ్స్ 6, డొనొవన్ ఫెరియోరా 9 పరుగులతో అజేయంగా నిలిచారు.

లండన్ బౌలర్లలో డాసన్ 2 వికెట్లు, వార్రల్, టర్నల్ తలో వికెట్ తీశారు.



# విండీస్ సిరీస్‌కు స్టార్స్ ఔట్

### బుమ్రా టు నాయర్ డౌట్

## టీమిండియాలో ఛేంజింగ్స్

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ముగిసింది. ఇప్పుడు డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్‌లో టీమ్ఇండియా ఆడే తదుపరి సిరీస్‌పై పడింది. ఈ సైకిల్‌లో భారత్ తదుపరి స్వదేశంలో వెస్టిండీస్‌తో రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈ టెస్టు మ్యాచ్ అక్టోబర్ 2 నుండి 14 వరకు జరగనుంది. వెస్టిండీస్‌తో తలపడే శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో టీమిండియాలో కీలక మార్పులు చేసే దిశగా భారత్ క్రికెట్ బోర్డు సెలక్టర్లు కసరత్తు చేస్తున్నారు. దీంతో ఇంగ్లాండ్‌లో రాణించిన జట్టులో ఉన్న ఆటగాళ్లలో కొందరికి వెస్టిండీస్ టెస్టులో చోటు దక్కకపోవచ్చు. ఎనిమిదేళ్ల తరువాత భారత జట్టులో చోటు దక్కించుకున్న కరుణ్ నాయర్ వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఇంగ్లాండ్ పర్యటనలో నాలుగు మ్యాచ్‌లు ఆడి 21.83 సగటుతో 205 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఓ హాఫ్ సెంచరీ ఉంది. కీలకమైన మూడో స్థానంలో పలు మ్యాచ్‌లో ఆడినప్పటికి కూడా అక్కడ కూడా రాణించలేకపోయాడు. ఇంగ్లాండ్ పర్యటనకు అనూహ్యంగా శార్దూల్ ఠాకూర్ ఎంపిక అయ్యాడు. ఈ స్టార్ ఆల్‌రౌండర్ రెండు మ్యాచ్‌లు ఆడి కేవలం రెండు వికెట్లు మాత్రమే తీశాడు. నాలుగో టెస్టులో 41 పరుగులు చేయడమే ఈ సిరీస్‌లో అతడు బ్యాటింగ్‌లో ఇచ్చిన ఏకైక సహకారం. కండిషన్స్ దృష్ట్యా కూడా విండీస్ టెస్టులో అతడికి చోటు దక్కకపోవచ్చు. ఆకాశ్ దీప్, అర్ష్‌దీప్ సింగ్ గాయాల కారణంగా అనూహ్యంగా సిరీస్ మధ్యలో అన్షుల్ కాంబోజ్‌ను ఎంపిక చేశారు. ఈ పేసర్ నాలుగో టెస్టు మ్యాచ్‌లో అరంగ్రేటం చేసినప్పటికి పెద్దగా ఆకట్టుకోలేదు. ఒక్క వికెట్ మాత్రమే తీశాడు. సిరాజ్, ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ ఉండడంతో విండీస్‌తో సిరీస్‌లో ఇతడికి చోటు దక్కకపోవచ్చు. ఇక వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇంగ్లాండ్ మ్యాచ్‌లో కేవలం 3 బుమ్రా ఆడాడు. దీని తరువాత పలు కీలక సిరీస్‌లు ఉండడంతో బుమ్రాకు స్వదేశంలో జరిగే విండీస్‌తో సిరీస్‌కు విశ్రాంతి ఇవ్వవచ్చు. కాగా రిషబ్ పంత్ గాయపడడంతో అతడి బ్యాకప్‌గా ఇంగ్లాండ్ పర్యటన మధ్యలో జగదీశన్ వచ్చాడు. ఇతడికి విండీస్ సిరీస్‌లో చోటు దక్కడం అనుమానమే. జిమ్ సెషన్‌లో గాయపడడంతో ఇంగ్లాండ్ పర్యటన మధ్యలోనే నితీశ్ కుమార్ వచ్చేశాడు. అతడు కోలుకునేందుకు చాలా సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. నాలుగో టెస్టులో రివర్స్ స్వీప్ షాట్ ఆడుతూ గాయపడిన రిషబ్ పంత్‌కు ఈ సిరీస్‌లో విశ్రాంతి ఇవ్వొచ్చు.




## ఐసిసి ర్యాంకింగ్స్‌లో
# బుమ్రా నంబర్ 1
### టాప్ 5కు జైస్వాల్.. 12 స్థానాలు ఎగబాకిన సిరాజ్



**న్యూఢిల్లీ:** ఐసీసీ ర్యాంకింగ్‌లో టెస్ట్ బౌలర్ల జాబితాలో భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా నెంబర్ వన్ గా కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో ఉన్న రబాడ కంటే బుమ్రా ఖాతాలో 38 రేటింగ్ పాట్లు ఎక్కువగా ఉన్నాయి. పాట్ కమిన్స్ 3, మాట్ హెన్రీ 4, జోష్ హేజిల్‌వుడ్ 5వ స్థానంలో ఉన్నారు. భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్ టాప్ 5లో చోటు దక్కించుకున్నాడు. టీమిండియా పేసర్ మహమ్మద్ సిరాజ్ 12 స్థానాలు ఎకబాకాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ బుధవారం ర్యాంకింగ్‌లను విడుదల చేసింది.ఐదవ టెస్ట్‌లో సెంచరీ సాధించిన ఏకైక భారతీయ బ్యాట్స్‌మన్ యశస్వి జైస్వాల్ టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్‌లో 3 స్థానాలు ఎగబాకాడు. అతను టాప్ 5లో చేరాడు. అతను ఇంతకు ముందు 8వ స్థానంలో ఉన్నాడు. మరియు ఇప్పుడు 792 రేటింగ్‌తో ఐదవ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లాండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ ఒక స్థానం ఎగబాకి రెండో స్థానానికి చేరుకున్నాడు. నంబర్ 1 టెస్ట్ బ్యాట్స్‌మన్ కిరీటం జో రూట్ వద్దే ఉంది, అతను 5వ టెస్ట్‌లో సెంచరీ కూడా సాధించాడు. కాగా ఇంగ్లాండ్‌తో జరిగిన 5వ టెస్ట్‌లో సిరాజ్ మొత్తం 9 వికెట్లు తీశాడు. సిరీస్ లో బెస్ట్ బౌలింగ్ తో 23 వికెట్లు తీసి లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచిన సిరాజ్ 674 రేటింగ్‌తో టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్‌లో 15వ స్థానంలో ఉన్నాడు. ఇంతకు ముందు 27వ స్థానంలో ఉన్నాడు. అలాగే బౌలింగ్ ర్యాంకింగ్‌లో రవీంద్ర జడేజా 3 స్థానాలు కోల్పోయి 14 నుంచి 17వ స్థానానికి పడిపోయాడు.

# రెపోరేట్లు యథాతథం
### ట్రంప్ సుంకాల వార్నింగ్..అంతర్జాతీయ ధోరణులే కీలకం!



**ముంబయి, ఆగస్టు 6:** వడ్డీరేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించిన రిజర్వుబ్యాంకు ఈసారి మాత్రం అప్రమత్తంగా వ్యవహరించింది. ట్రంప్ ట్యారిఫ్ హెచ్చరికలు, అంతర్జాతీయ పరిణామాల రకమంలో వడ్డీరేట్లను యథాతథంగా 5.5శాతం వద్దనే ఉంచింది. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం ద్రవ్యపరపతి విధాన సమీక్ష వివరాలను తెలిపారు. ద్రవ్యోల్బణం అంచనాలకు మించి తగ్గినప్పటికీ అమెరికా ట్యా రిఫ్‌లపై అనిశ్చితులు ఇంకా తొలగ లేదని ఆర్బీఐ గవర్నర్ అన్నారు. అందువల్లనే రెపోరేటును యథా తథంగా 5.5శాతంవద్దనే ఉంచా లని కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించిందన్నారు. ఇక స్థిరమైన విధాన వైఖరిని కమిటీ మరికొంతకాలం కొనసాగిస్తుందని చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీరేట్లను 25 బేసిస్‌పాయింట్లమేర తగ్గించిన ఆర్‌బిఐ జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లుకోత పెట్టింది. దీనితో ఈ ఏడాదిలో ఇప్పటివరకూ రెపోరేటు ఒకశాతంవరకూ దిగివచ్చింది. రుతు పవనాలు సమృద్ధిగా కొనసాగుతున్నందున ఆర్థి కవ్యవస్థలో కొంత ఉత్తేజం ఉందని, సాధారణం కంటే సగటు వర్షపాతం ఎక్కువ నమోదయిం దని, ద్రవ్యోల్బణం మరింత దిగివస్తుందని, ఆర్థికవ్యవస్థకు మరింత ఊతం ఇస్తుందని ఎంపిసి భావించింది.ప్రస్తుత ద్రవ్యోల్బణం స్థిరంగా 4శాతం వద్దనే ఉంది. 2025-26 ఆర్థికసంవత్స రానికిగాను ద్రవ్యోల్బణం 3.1శాతంవరకూ దిగిరావచ్చని అంచనా. కరెంటుఖాతాలోటు స్థిరమైన స్థాయిలోనే ఉండే అవకాశం ఉంది. వ్యవస్థలో ద్రవ్యలభ్యత మిగులుస్థాయిలోనే ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను వృద్ధిరేటు 6.5శాతంగా ఉంటుందని, భౌగోళిక ఆర్థిక రాజకీయ ఉద్రిక్తతలు వృద్ధికి కొంతమేర ఆటంకంగా మారే ప్రమాదం ఉన్నా భారత ఆర్థికవ్యవస్థ స్థిరంగా ముందుకువెళుతున్నదని ధరల స్థిరీకరణ కొనసాగుతోందన్నారు. బ్యాంకు లాకర్లలో ఉంచిన వస్తువులు,ఖాతాలకు సంబంధించి క్లెయిమ్ పరిష్కారాన్ని ఆర్బీఐ ప్రామాణీకరించనున్నట్లు ప్రకటించింది.


## ఇకపై మ్యూల్ ఖాతాల సెటిల్‌మెంట్లు ఈజీ..

**ముంబయి, ఆగస్టు 6:** మరణించిన వ్యక్తులకు చెందిన బ్యాంక్ ఖాతాలు, లాకర్లకు సంబంధించి క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియను ఆర్‌బిఐ ప్రామాణీకరిస్తోంది. మరణించిన వ్యక్తుల ఖాతాలు లాకర్ల పరంగా నామినీల క్లెయిమ్ సెటిల్‌మెంట్‌ప్రక్రియను సులభతరంచేయనుంది. మరణించిన వారి బ్యాం కు ఖాతాల్లోని నగదు, లాకర్లలోని ముఖ్యమైన వస్తువులను తమ వారికి సులువుగాచేరవేయడం లక్ష్యంగా ఈవిధానం మారుస్తున్నట్లుగవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ఆర్‌బిఐఎంపిసి నిర్ణయాలను వెల్లడించిన ఆయన మాట్లాడుటూ బ్యాంకింగ్ క్రమబద్ధీకరణ చట్టం 1949 ప్రకారం మరణించిన వ్యక్తుల ఖాతాల్లోని నగదు, లాకర్లు,సేఫ్కస్టడీలోని వస్తువులు నామినీకి చెందుతాయి. నామినీ లేదా చట్టబద్ధ వారసులుచేసే క్లెయిమ్‌లను పరిష్కరించడమే దీని ఉద్దేశ్యమని ప్రస్తుతం వివిధ బ్యాంకులు వేరువేరు పద్ధతులు అవలంబిస్తున్నాయని, ఒక్కోబ్యాంకు ఒక్కో డాక్యుమెంట్ అడు గుతున్నాయన్నారు. కానినీ లేని ఖాతాల పరంగా ఒక్కోబ్యాంకు ఒక్కోపద్ధతిపాటిస్తున్నాయి. ఇకపై అన్ని బ్యాంకుల్లోను ఒకే డాక్యుమెంటేషన్‌ప్రక్రియ ఉండటంతో పాటు ఇది సులువుగా ఉండేలా ముసాయిదా సర్క్యులర్ త్వరలో జారీచేయనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ తెలిపారు. దీనిపై ప్రజలనుంచి అభిప్రాయాలను సేకరిస్తామన్నారు. అలాగే ప్రభుత్వం జారీచేసే ట్రెజరీ బిల్స్ సిప్ పద్ధతిలో పెట్టుబడులు పెట్టే వెసులుబాటును రిటైల్ డైరెక్ట్ వేదిక ద్వారా రిటైల్ ఇన్వెస్టర్లకు కల్పించనున్నట్లు తెలిపారు.

## ట్రంప్ సుంకాల ప్రభావం తక్కువే



**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** భారత ఉత్పత్తులపై అమెరికా 25 శాతం మేర సుంకాలు (టారిఫ్‌లు) విధిస్తామని, 24 గంటల్లో మరిన్ని సుంకాలు తప్పవని ట్రంప్‌చేసిన హెచ్చరికలు, వాటివల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై పడే ప్రభావం చాలా పరిమితంగానే ఉంటుందని ప్రముఖ పరిశ్రమల సమాఖ్య పీహెచ్‌డీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (పీహెచ్‌డీసీసీఐ) స్పష్టం చేసింది. ఈ సుంకాల వల్ల దేశ జీడీపీపై కేవలం 0.19 శాతం మేరకే ప్రభావం ఉంటుందని బుధవారం విడుదల చేసిన ఒక నివేదికలో అంచనా వేసింది. ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానున్న ఈ సుంకాల వల్ల అమెరికాకు భారత్ నుంచి వెళ్లే సుమారు 8.1 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులపై ప్రభావం పడనుంది. ఇది భారతదేశ మొత్తం అంతర్జాతీయ వాణిజ్య ఎగుమతుల్లో 1.87 శాతానికి సమానమని పీహెచ్‌డీసీసీఐ తెలిపింది. తమ విశ్లేషణ ప్రకారం, స్థూల ఆర్థిక స్థాయిలో ఈ ప్రభావం నిర్వహించదగినదేనని పేర్కొంది. అమెరికా విధించనున్న ఈ టారిఫ్‌ల వల్ల ప్రధానంగా ఇంజనీరింగ్ వస్తువులు (1.8 బిలియన్ డాలర్లు), ఎలక్ట్రానిక్ వస్తువులు (1.4 బిలియన్ డాలర్లు), ఫార్మాస్యూటికల్స్ (986 మిలియన్ డాలర్లు), రత్నాలు, ఆభరణాలు (932 మిలియన్ డాలర్లు), రెడీమేడ్ దుస్తులు (500 మిలియన్ డాలర్లు) వంటి రంగాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని నివేదిక వివరించింది. ఈ సుంకాల ప్రభావాన్ని అధిగమించేందుకు పీహెచ్‌డీసీసీఐ నాలుగు సూత్రాల వ్యూహాన్ని ప్రతిపాదించింది. అమెరికాలోని ప్రముఖ రిటైలర్లతో చర్చించి, మెరుగైన ధరలకు ఒప్పందాలు కుదుర్చుకోవడం, ఐరోపా సమాఖ్య (ఈయూ), కెనడా, లాటిన్ అమెరికా వంటి కొత్త మార్కెట్లపై దృష్టి సారించడం వంటివి ఈ వ్యూహంలో భాగమని తెలిపింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.